RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక


నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 12 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, ఏప్రిల్, 25, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## హైదరాబాద్, ముంబై నగరాల్లో హైఅలర్ట్....

కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో అప్రమత్తమైన పోలీసు శాఖ

హైదరాబాద్‌లో కట్టుదిట్టమైన భద్రత

ముంబై, మహారాష్ట్ర తీర ప్రాంతంలోను భద్రత పెంపు..

హైదరాబాద్,ఏప్రిల్,24,తెలంగాణ పత్రిక: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం సమీపంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో హైదరాబాద్‌తో సహా తెలంగాణ రాష్ట్రంలో హైఅలర్ట్ విధించారు. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల మేరకు రాష్ట్ర పోలీసు శాఖ అప్రమత్తమైంది. ఉగ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. మహారాష్ట్ర రాజధాని ముంబై నగరంతో పాటు దాని తీర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు పటిష్టం చేసినట్లు ఓ పోలీసు అధికారి తెలిపారు.



## 64 ఏళ్ళ ఒప్పందానికి స్వస్తి..

12లో..

- రక్తము...నీరు.. కలిసి ప్రవహించలేవు.. నరేంద్ర మోడీ
- ఏమిటీ ఆ ఒప్పందం..? -
ఎడారిగా మారనున్న పాకిస్తాన్..!!

## భారత్ ఆత్మపై దాడి..

## ఎవరిని వదిలిపెట్టం: మోడీ...




మధుబని (బిహార్),ఏప్రిల్ 24: ఉగ్రవాదాన్ని తుదముట్టించే సమయం ఆసన్నమైందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. గురువారం బీహార్ పర్యటనలో ఉన్న ప్రధాని.. పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. నంతరం ఆయన మాట్లాడుతూ.. "ఉగ్రదాడిలో అమాయకులు చనిపోయా రని.. మృతుల ఆత్మశాంతి కోసం సంతాపం తెలపమన్నా రు. ఇది కేవలం పర్యాటకులపై జరిగిన దాడి కాదు. భారత ఆత్మపైనే దాడికి దుస్సాహసం చేశారు. ఉగ్రవాదులను, వారికి సహకరించిన వారిని వదిలిపెట్టబోం. బీహార్ నేలపై నుంచి ప్రపంచమంతటికి చెబుతున్నా.. ఉగ్రదాడికి పాల్పడినవారిని ఎవరిని వదిలిపెట్టం" అని ప్రధాని అన్నారు. జమ్ముకాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ఉగ్రదాడిని ఖండించారు. పహల్గామ్ ఘటనతో దేశమంతా దుఃఖంలో మునిగిపోయింది. మృతుల కుటుంబాలకు దేశమంతా అండగా ఉంటుంది. ఉగ్రవాదుల వేట కోసం అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం...

## భారత్‌ను వీడుతున్న పాక్ పౌరులు

చండీగఢ్: జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పలు కఠిన నిర్ణయాలు తీసుకున్నది. పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఉన్న అట్టారీ-వాఘా భూమార్గం ద్వారా పాకిస్థాన్ పౌరులు వారి దేశానికి తిరిగి వెళ్లేందుకు 48 గంటలు గడువు ఇచ్చింది. ఈ నేపథ్యంలో అమృత్‌సర్‌లోని ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ వద్దకు పాక్ పౌరులు పెద్ద సంఖ్యలో చేరుతున్నారు. అట్టారీ-వాఘా భూమార్గం ద్వారా వారి దేశానికి వెళ్తున్నారు. దీంతో అక్కడ రద్దీ పెరిగింది. కొందరు పాకిస్థాన్ పౌరులు మీడియాతో మాట్లాడారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో వీసా గడువు ఉన్నప్పటికీ తమ దేశానికి తిరిగి వెళ్తున్నట్లు తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడిపై పాకిస్థాజాతీయుడు స్పందించాడు. 'ఎవరు చేసినా అది పూర్తిగా తప్పు. మేం రెండు దేశాల మధ్య పరస్పర సోదరభావం, స్నేహాన్ని కోరుకుంటు న్నాం' అని అన్నాడు.

## ఒకే ఒక్కమార్కుతో 1.85 లక్షల విద్యార్థులు ఫెయిల్!



తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 24:

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఒక్క మార్కు తేడా అనేకమంది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపింది.బోర్డు వర్గాల ప్రకారం,దాదాపు 1.85 లక్షల మంది విద్యార్థులు ఒక్క మార్కు తేడాతో ఉత్తీర్ణత సాధించలేకపోయారు.ఇది విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆవేదనను కలిగించింది. ఈ ఏడాది మొత్తం ఉత్తీర్ణత శాతం 71.37గా నమోదైంది. ఇందులో బలమైన ప్రదర్శన కనబర్చిన గురుకుల విద్యా సంస్థలు 83.17 శాతం ఉత్తీర్ణతతో ముందున్నాయి. అంతేకాకుండా, కొన్ని కళాశాలల్లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులు మెరిశారు. బైపీసీ లో ఓ విద్యార్థిని 997 మార్కులతో టాప్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది.అలాగే ఎంపీసీలో నలుగురు విద్యార్థులు 996 మార్కులు సాధించారు. దేవరకొండ గిరిజన సంక్షేమ పాఠశాలలో చదివిన విద్యార్థిని కూడా బైపీసీలో 996 మార్కులు సాధించడం విశేషం.

### ఓకే ఒక్కమార్కుతో..

ఇదిలా ఉంటే.. 1.85 లక్షల మంది ఫెయిల్ కావడంపై విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వారు చెప్పినట్లు, గ్రేస్ మార్కులు,రీ-వెల్యూయేషన్ విధానాలపై స్పష్టత అవసరం.అలాగే, విద్యార్థుల మెరుగైన మానసిక స్థితిని పరిగణలోకి తీసుకుని, మరింత హృదయపూర్వక పరీక్షా విధానం అవసరమని సూచిస్తున్నారు. రీవాల్యువేషన్,రీకౌంటింగ్‌లో ఇందులో చాలా మంది పాస్ అయ్యే అవకాశం ఉంది.

### మే 22 నుంచి సప్లిమెంటరీ..

ఇకమే 22 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తా మని అధికారులు ప్రకటించారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ మే మొదటి వారంలో విడుదలయ్యే అవకాశం ఉంది. ఇందులో ఫెయిల్ అయిన విద్యార్థులు పాస్ అయ్యే అవకాశం ఉంది.


## "వాణిజ్యం రద్దు, ఎయిర్ స్పేస్ మూసివేత, సైన్యానికి సెలవులు రద్దు"

న్యూఢిల్లీ,ఏప్రిల్ 24: పాకిస్తాన్, భారత్ చర్యలపై ప్రతీకార చర్యలకు దిగింది. గురువారం పాకిస్తాన్ "సిమ్లా ఒప్పందం" సహా భారత్‌తో ఉన్న అన్ని ద్వైపాక్షిక ఒప్పందాలను నిలుపుదల చేసుకునే హక్కును వినియోగించుకుంటామని తెలిపింది. పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ అధ్యక్షతన ఈ రోజు జాతీయ భద్రత కమిటీ(ఎన్ ఎస్‌సీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆర్మీ అధికారులతోపాటుఆ దేశంలోని కీలక అధికారులు హాజరయ్యారు. పాకి స్తాన్ "సింధు జలాల ఒప్పందాన్ని" భారత్ రద్దు చేయడాన్ని తీవ్రంగా తిరస్కరిస్తున్నట్లు ప్రకటించింది. సింధు జలాల ఒప్పందం ప్రకారం, పాకిస్తాన్‌కి చెందిన నీటి ప్రవాహాన్ని ఆపడానికి లేదా మళ్లించడానికి చేసే ఏ ప్రయత్నాన్నైనా పాకిస్తాన్ తీవ్రంగా తిరస్కరిస్తున్నట్లు చెప్పింది.



## పహల్గామ్ దాడితో తిరుమలలో అలర్ట్...

హైదరాబాద్,ఏప్రిల్,24,తెలంగాణ పత్రిక: జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడితో తిరుమలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. అలిపిరి తనిఖీ కేంద్రంతో పాటు ఘాట్‌రోడ్డులో పలు చోట్ల భద్రతా సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలను, అందులోని లగేజ్‌లను తనిఖీ చేస్తున్నారు. ఉగ్రముప్పు పొంచి ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికలతో సోదాలు ముమ్మరం చేశారు.



పహల్గామ్ దాడి నేపథ్యంలో తిరుమలలో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. ముష్కరులు దాడులకు పాల్పడే అవకాశం ఉందని కేంద్ర ఇంటలిజెన్స్ హెచ్చరిక చేసిన నేపథ్యంలో తిరుమలకు వస్తున్న భక్తులను అందరినీ కూడా భద్రతా సిబ్బంది తనిఖీ చేస్తోంది. అలిపిరి వద్ద నుంచే భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు, భక్తులను కూడా సెర్చ్ చేసిన తర్వాతే తిరుమలకు అనుమతిస్తున్నారు. మరోవైపు తిరుమల ఘాట్ రోడ్డు, తిరుమలలో కూడా టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పలు చోట్ల సోదాలు చేపడుతున్నారు. భక్తుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ.. అందులో ఏదన్నా అనుమానంగా వస్తువులు కనిపిస్తే భక్తులను విచారించిన తర్వాతే వారిని విడిచిపెడుతున్న పరిస్థితి. అటు తిరుమలలో కూడా గట్టి భద్రతను ఏర్పాటు చేశారు.

## రాష్ట్రపతిని కలిసిన అమిత్ షా, జైశంకర్

## ద్రౌపది ముర్ము ముందు "రెడ్ ఫైల్"!



న్యూఢిల్లీ,ఏప్రిల్ 24: జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో26 మంది మరణించారు. ఈదాడిపై యావత్ దేశంతన ఆక్రోశాన్ని వ్యక్తం చేస్తోంది. పాకిస్తాన్‌కి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని దేశ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అయ్యారు. ఈ ఉగ్రవాద దాడి గురించి గురువారం వీరిద్దరు రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రప తికి వివరించారు. ఈ దాడికి పాల్పడింది మేమే అలష్కరే తోయిబా అనుబంధం ఉగ్రసంస్థ ప్రకటించుకుంది. పాకిస్తాన్ ప్రమేయంఈ దాడిలో స్పష్టంగా కనిపిస్తోంది. పాక్ జోక్యానికి తగిన ఆధారాలను ఇప్పటికే మన ఇంటెలిజెన్స్ సంస్థలు సేకరించాయి. మరోవైపు, భారత ప్రభుత్వం విదేశీ దౌత్యవేత్తలకు దాడి గురించి వివరాలను అందించింది. పాకిస్తాన్ ప్రమేయం గురించిన ఆధారాలను కూడా వారి ముందుంచింది.

## ఉగ్రదాడి మృతులకు తెలంగాణ ప్రభుత్వం సంతాపం



హైదరాబాద్,ఏప్రిల్,24,తెలంగాణ పత్రిక: మంగళవారం మధ్యాహ్నం ఉగ్రవాదులు.. కశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రవాదులు తుపాకులతో విరుచుకుపడగా.. 26 మంది పర్యాటకులు మృతి చెందారు. కాగా ఈ ఘటనతో యావత్ భారతదేశం ఉలిక్కిపడిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఘటన సమయంలో జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బుధవారం రాత్రి తెలంగాణకు తిరిగి వచ్చారు. అనంతరం గురువారం ఉదయం హైదరాబాద్ లోని కమాం డ్ కంట్రోల్ కార్యాలయంలో అత్యవసర సమావే శం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం భట్టి, కాం గ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, అందుబాటులో ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ.. పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించారు.

## ప్లాన్ రావల్పిండి.. పాక్ కుట్ర బట్టబయలు..

పహల్గామ్ : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన హృదయ విదారక ఉగ్రవాద దాడి దేశం మొత్తాన్ని కుదిపేసింది. ఈదాడిలో 27 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోగా, 17 మందికిపైగా గాయపడ్డారు. ఇప్పుడు ఈ దాడికి సంబంధించి పలు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నిఘా సంస్థల నివేదికల ప్రకారం, పాకిస్తాన్‌లోని రావల్పిండి నగరంలో ఉగ్రవాదుల సమావేశమై.. ఈ దాడికి ప్రణాళిక రచించినట్లు తెలుస్తోంది. భారత నిఘా సంస్థలకు అందిన సమాచారం ప్రకారం, లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థల సంయుక్త సమావేశం రావల్పిండిలో జరిగింది. ఈ సమావేశంలో, పహల్గామ్‌లో పర్యాటకులపై లక్ష్యంగా దాడికి ప్లాన్ వేశారు. దాడి చేసిన వారికి సరిహద్దు అవతల నుండి శిక్షణ, ఆయుధాలు అందించినట్లు ఏజెన్సీలు భావిస్తున్నాయి.స్థానికప్రజల సహాయంతో ఈ దాడికి ముందే రెక్కీ నిర్వహించారు. ఎందుకంటే భద్రతా బలగాల కంట్లో పడితే ఎలాంటి పరిణామాలు ఉంటాయో ఉగ్రవాదులకు తెలుసు.

## శ్రీ పద్మనాభ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా విజయవంతం





సదాశివపేట, ఏప్రిల్ 24, (తెలంగాణ పత్రిక) సదాశివపేట పట్టణంలోని శ్రీ పద్మనాభ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు అన్నారు. ఇంటర్ డిగ్రీ పిజి ఇలా పై చదువులు పూర్తి చేసుకున్నటువంటి విద్యార్థులు ఎందరో నిరుద్యోగంతో బాధపడుతున్న తరుణంలో.... కంపెనీ వారిని సంప్రదించి ఈరోజు కళాశాల ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని ఇందులో అనేక మంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. వారి చదువుకు తగినటు వంటి ఉద్యోగంలో పదుల సంఖ్యలో సెలెక్ట్ అయ్యారు. ఈ ఇంటర్వ్యూలో పాల్గొనిఉద్యోగం సాధించినటువంటి నిరుద్యోగ విద్యార్థులు కళాశాల యాజ మాన్యానికి అభినందనలు తెలియజేశారు. తదుపరి జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కంపెనీ వారికి కళాశాల యాజమాన్యం తరఫున శాలువాతో సన్మానం చేసి మేమేంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అరవిందరావు , నర్సింలు, ప్రవీణ్ కుమార్, సతీశ్ కుమార్, రవీందర్, మహేష్ సౌజన్య, మౌనిక పాల్గొన్నారు.

# 2025 26 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లక్ష్యాలు

# సాధనకు బ్యాంకర్లు సహకరించాలి...

### -ఎల్డీఎం ఉత్పల కుమార్ బ్యాంకర్లను కోరారు




తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– ఏప్రిల్ 24 :–ఇచ్చోడ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో క్లస్టర్ పరిధిలోని ఇచ్చోడ బజార్హత్నూర్,బోథ్, నేరడిగొండ, సిరికొండ,మండలాల మేనేజర్లు,ఫీల్డ్ ఆఫీసర్లు,ఎస్సీ కార్పొరేషన్, బ్యాంక్ లింకేజ్ డిపిఎం,ఏపీఎంలతో,సీసీలతో,జేఎల్,ఎంబిసి బుధవారం సాయంత్రం మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాజీవ్ వికాసం వ్యవసాయ రుణాలు బ్యాంకు లింకేజ్ పీఎంఈజిపి పిఎం ఎఫ్ఎంఈ ఎస్సీ ఎస్టి బిసి మైనార్టీ కార్పొరేషన్ తదిత రులు రుణాల లక్ష్యాల సాధన కోసం బ్యాంకర్లు ఏపీఎంలు సీసీలు సంబంధిత శాఖ అధికారులు అందరు ఒకరితో ఒకరు మంచి స్నేహ బవంతో కోఆర్డినేషన్ చేసుకుని ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లక్ష్యసాధన కోసం కృషి చేయవలసిన బాధ్యత మీ అందరిపై ఉందని అన్నారు. గత సంవత్సరం గ్రౌండ్ గాక పెండింగ్లో ఉన్న రుణాలను తొందర్లోనే గ్రౌండ్ చేయాలని బ్యాంకర్లను కోరారు. ఈ సందర్భంగా బ్యాంకు లింకేజీ డిపిఎం శోభారాణి మాట్లాడుతూ 2024 25 ఆర్థిక సంవత్సరానికి డి ఆర్ డి ఏ నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించడం జరిగిందని గత ఆర్థిక సంవత్సరంలో 105/బ్యాంకు లింకేజీ రుణం ప్రగతి సాధించడం జరిగిందని దీనికి సహకరించిన జిల్లాలోని అన్ని బ్యాంక్ మేనేజర్లకు ఫీల్డ్ ఆఫీసర్లకు బ్యాంక్ సిబ్బందికి ఏపీఎంలకు సీసీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎనిమల్ హస్బంద్రీ అసిస్టెంట్ డైరెక్టర్ బాదావత్ కిషన్ మాట్లాడుతూ ఎన్ ఆర్ ఎల్ ఎం స్కీం కింద ఐదు లక్షల నుంచి రెండు కోట్ల వరకు మేకలు గొర్రెలు కోళ్లు తదితర యూనిట్ పెట్టుకునే వారికి పెద్ద మొత్తంలో సబ్సిడీ ఉంటుందని ఈ స్కీం పైన ఆసక్తి ఉన్న లబ్ధిదారులు మండల స్థాయిలో ఎనిమల్ హస్బెండ్ డాక్టర్లను జిల్లా స్థాయిలో ఏడిని కలిస్తే దీనిపైన పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ పథకాలలో పెద్ద మొత్తంలో సబ్సిడీ లభిస్తుందని అ న్నారు. నాబార్డ్ డిడిఎం అబ్దుల్ రౌఫా మాట్లాడుతూ నాబార్డ్ అనుసంధానంతో సోలార్ బిజిలి రోష్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సబ్సిడీ పథకాలు చాలా ఉ న్నాయని. ఆ పథకాల పైన ప్రజలకు ఆహ్వాన కల్పిస్తే ఆ పథకాలు గ్రౌండ్ చేయడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ డీఈవో మాణిక్ రావు మాట్లాడుతూ గత సంవత్సరం గ్రౌండ్ గాక పెండింగ్లో ఉన్నా రుణాలను వెంటనే గ్రౌండింగ్ చేయాలని ఎల్ డి ఎం ను కోరారు. నేరడిగొండ ఏపీఎం రాథోడ్ ఉత్తమ్ మాట్లాడుతూ నేరడిగోండ మండలంలో హెచ్డిఎఫ్సి బ్యాంకు వారు ఎన్ఓసి సర్టిఫికెట్ ఇవ్వకపోవడం వల్ల స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ చేయాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆ సమస్య పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. చాలాసార్లు హెచ్డిఎఫ్సి బ్యాంక్ వెళ్లిన బ్యాంక్ అధికారులు తిప్పుకుంటున్నారు తప్ప గాని ఎన్ ఓ సి ఇవ్వడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎల్ డి ఎం ఉత్పల్ కు మార్ దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా ఎల్ డి ఎం ఉత్పల్ కుమార్ సమస్య పరిష్కారా నికి కృషి చేస్తానని ఏపిఎం నేరేడిగొండ ఉ త్తం కు హామీ ఇవ్వడం జరిగింది. ఎల్ డి ఎం ఉత్పల్ కుమార్ బ్యాంకులలో పేరుకుపోయిన లాంగ్ మొండి బకాయిలు పైన బ్యాంక్ మేనేజర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎల్డీఎం మాట్లాడుతూ అన్ని అర్హత కలిగిన అన్ని పథకాలలో లబ్ధిదారులకు బ్యాంకర్లు ఒకటికి రెండుసార్లు పరీక్షించి కావలసిన అర్హతలు ఉంటే రుణాలు మంజూరు చేయడంలో ఆలస్యం చేయవద్దని కోరారు. త్వరలోనే రాజీవ్ యువ వికాసం పథకాలలో చాలామంది దరఖాస్తు చేసుకున్నారని వాటిని వెంటనే అరులైన వారికి రుణాలు అందించడానికి సిద్ధంగా ఉండాలని బ్యాంకర్లను కోరారు. సమావేశంలో ఎస్బిఐ ఎస్ఆర్ ఇచ్చోడా బ్యాంక్ మేనేజర్ సునీల్ డిఆర్డిఏ బ్యాంకు లింకేజీ డీపీఎం బి శోభారాణి పై ఐదు మండలాల బ్యాంక్ మేనేజర్లు క్షేత్ర అధికారులు ఏపీఎం లు మాధవ్ ఉత్తం డి ఆర్ పి శివశంకర్ ఐదు నాలుగు మండలాల నుంచి సీసీలు మాధవ్ నారాయణ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పెహల్గామ్ ఉగ్రదాడి అమానవీయం

### - అమాయక ప్రజలపై జరిగిన పాశవిక దాడిని ముక్తకంఠంతో ఖండించాలి- జమ్మూ-కాశ్మీర్ ప్రజలకు భారత పౌరసమాజం అండగా ఉంటుంది- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా





కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 24 ( తెలంగాణ పత్రిక):జమ్మూ–కాశ్మీర్ పెహల్గామ్ యాత్రికులపై ఉగ్రవాదులు జరిగిన పాశవిక, పైశాచిక దాడి, మారణహోమం అమానవీయమని, ఈ దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ కందిస్తుందని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణ పరిధిలోని రామవరం ఆటో అడ్డాలో జరిగిన కార్మికుల సమావేశం సందర్భంగా ఉగ్రదాడిలో మృతి చెందినవారికి నివాళు లర్పిస్తూ మౌనం పాటించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశపౌరులపై కాల్పులు జరిపి హత్య చేయడం అనాగరిక చర్యని ఈ దాడిని యావత్ భారత పౌరసమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఉగ్రవాదులు కేవలం హిందువులని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపడం దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకేనని స్పష్టమవుతోందని, ఇది ముమ్మాటికీ పిరికిపంద ఛర్యేనని స్పష్టం చేశారు. హిందూ, ముస్లింల మధ్య చిచ్చు రేపి దేశ సమైక్యతను దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఇలాంటి దుచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో కొందరు హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పబ్బంగడుపుకుంటుంటే ఉగ్రవాదులు దాన్ని ఆసరాగా చేసుకొని మత చిచ్చు పెడుతున్నారన్నారు. కొద్ది రోజులక్రితం పాక్ ఆర్మీచిఎఫ్ అదేవిధంగా ఉగ్ర లష్కరే తోయిబా చీఫ్ కమాండర్ పరోక్షంగా హెచ్చరించినా కేంద్రం నిర్లక్ష్యం చేయడంవల్ల ఉగ్రదాడి జరిగిందని ఆరోపించారు. జరిగిన ఉగ్రదాడి ఇంటిలిజెన్స్ వైఫల్యమా, భద్రతా సిబ్బంది నిర్లక్ష్యమా కేంద్రమే తేల్చుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, డిమాండ్లు, మేడే ఉత్సవాలపై చర్చించారు. సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కంచర్ల జమలయ్య, మర్రి కృష్ణ, జలీల్, శ్రీనివాస్, హబీబి, రాఫ్ఫ్య, ఆనందరావు, జంజర్ల శివ, బాషా, నాగుల్ మీరా, గుబ్బల శ్రీను, యూసుఫ్, జానీ, రవీందర్, సలీం, జిలాని, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# గుడిహత్నూర్ లో అతి కిరాతనంగా భార్యను హత్య చేసిన భర్త

### అత్తగారి ఇంట్లోనే ఉంటూ భార్యను అతి దారుణంగా హత్య చేసిన భర్త





తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–ఏప్రిల్ 24 :- తాగునీటి కోసం వీధిలోకి వచ్చిన భార్యపై నడి బజారులోనే కొడవలి తో అతి కిరాతంగా దాడి చేసిపరారీ అయ్యాడు. ఆదిలాబాద్ జిల్లాలో కలకలం సృష్టించిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు :- గుడిహత్నూర్ మండల కేంద్రానికి చెందిన కీర్తికి కొన్నాళ్ల క్రితం లట్పటే మారుతితో వివాహం అయింది. కొద్ది రోజులు వీరి సంసారం సాఫీగానే సాగినా ఇటీవల తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో కీర్తి తన పుట్టింటికి వచ్చి ఉంటుంది. నాలుగు రోజులు క్రితం ఈ విషయంపై పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ జరిగింది. అప్పటి నుంచి కీర్తి భర్త మారుతి సైతం గుడిహత్నూర్లోని అత్తగారి ఇంట్లోనే ఉంటున్నాడు. ఈ రోజు ఉదయం అత్తమామ పనికి వెళ్లిన సమయంలో భార్యభర్తలు మాత్రమే ఇంట్లో ఉన్నారు. వీధిలో పబ్లిక్ కుళాయిలో నీళ్లు వస్తుండటంతో తాగునీరు తెస్తానని భార్య బిందె తీసుకుని వీధిలోకి వెళ్లింది. ఉన్నట్టుండి మారుతి సైలెంట్గా భార్య వెనకాలే కత్తి తీసుకోని వెళ్లి పబ్లిక్ కుళాయి వద్దే ఆమె మెడపై దారుణంగా దాడి చేసి పరారీ అయ్యాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతోపాటు తీవ్రంగా గాయపడిన కీర్తిని 108 అంబులెన్స్లో ఆదిలాబాద్లోని రిమ్స్కు తరలించారు. కానీ అప్పటికే కీర్తి మృతి చెందినట్టు డాక్టర్లు ధ్రువీకరించారు. ఇచ్చోడ సీఐ భీమేష్, ఎస్సై మహేందర్ హత్య జరిగిన స్థలానికి చేరుకొని పరిశీలించారు. హతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హత్యకు దారి తీసిన వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇది పెండ్లి ఆహ్వాన పత్రిక కాదు -మన ఇంటి పార్టీ బిఆర్ఎస్

### రజతోత్సవ సభ ఆహ్వాన పత్రిక,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 24 ( తెలంగాణ పత్రిక ) డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జమ్మిగడ్డ లో ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెడుతూ,25 ఏళ్ల గులాబీ పండుగ మన ఇంటి పార్టీ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఆహ్వాన పత్రిక పంచిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కావాలని ఇంటిటికి తిరుగుతూ బొట్టు పెడుతూ, ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తప్పకుండ రావాలని ఇంటిటికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ ఏప్రిల్ 27 న 25 ఏళ్ల గులాబీ పండుగకు ప్రతి ఒక్కరు వచ్చి సభను విజయవంతం చెయ్యాలని, తెలంగాణ ప్రజల కోసం పాటుపడేది బిఆర్ఎస్ పార్టీ అని, కేసీఆర్ వస్తేనే మళ్ళీ తెలంగాణ బాగుపడ్తుంది అని కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే ప్రతి ఒక్కరి సంక్షేమ పథకాలు అందుతాయని, కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, మళ్ళీ తెలంగాణలో కేసీఆర్ పాలనే రావాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు,ప్రతి ఇంటికి తిరుగుతూ బొట్టు పెడుతూ ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలకు పంపండి

# విద్యలో పిల్లల బంగారు భవిష్యత్తు మా బాధ్యత



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 24 : నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లల్ని పంపి విద్యలో బంగారు భవిష్యత్తు కోసం తమపై భరోసా ఉంచాలని మండల విద్యాధికారి చందా రమేష్ కుర్రారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డిలు అన్నారు.రాజపేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం కార్పొరేట్ పాఠశాల వార్షికోత్సవం కంటే ఘనంగా నిర్వహించారు.ప్రధా నోపాధ్యాయులు జి.కోటిరెడ్డి స్వాగత ఉపన్యాసం ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలో అందించుచున్న విద్యా విధానం గురించి వివరించారు. ఉదయం ఐదు గంటల నుండి పిల్లలకు వేకప్ కాల్ నుంచి మొదలుకొని పిల్లలపై వ్యక్తిగత శ్రద్ధ ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు,ఉచిత ఏకరూప దుస్తులు,నాణ్యమైన మధ్యాహ్న భోజనం వీటన్నిటికీ మించి,ఉన్నత చదువులు చదివిన ఉన్నత విద్యా అర్హతలు గల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులచే మంచి నాణ్యమైన విద్యాబోధన జరుగుతున్నదని గ్రామంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల లో చదువు తున్న విద్యార్థిని విద్యార్థులు ఏ విషయంలోనైనా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులతో పోటీ పడలేరని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలన్నీ ఉపయోగించుకుని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని కోరారు.ముఖ్యఅతిథిగా విద్యాధికారి చందా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం గురించి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు అందిస్తున్న నాణ్యమైన విద్యా విధానం గురించి ప్రభుత్వ పాఠశాల ఆవశ్యకతను తెలియజేసారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులచే గొప్పగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.మండల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుల సంఘ కన్వీనర్ శశికుమార్, రఘునాథ్ పూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మనోజ్ కుమార్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నంద శ్రీలత మల్లేష్, మాజీ గ్రామ ఉపసర్పంచ్ నర్సిరెడ్డి, ఎర్రగుంట సునీల్, పాల ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షులు పెంటపర్తి రాజి రెడ్డి,మాజీ విద్యా కమిటీ చైర్మన్ భూపతి యాదగిరి పెంటపర్తి రవీందర్ రెడ్డి, గ్రామ పెద్దలు రూండ్ల రామిరెడ్డి మల్లేష్, రవీందర్, శ్రీనివాస్ ఉ పాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మొదటగా కార్యక్రమన్ని సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

### భారత పర్యటకులపై

# ఉగ్రవాదులదాడిని సిపిఎం పార్టీ ఖండిస్తుంది



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,24)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో ఈరోజు పత్రిక సమావేశం సందర్భంగా మినీ స్విజ్జర్లాండ్ గా పేరుందిన కాశ్మీర్ పరిసర ప్రాంతం పహాల్గంలోని బైసరన్ ప్రాంతంలో భారతీయ పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో దాదాపు 26 మంది పర్యాటకులు చనిపోవడం చాలా బాధాకరమైన విషయం ఉగ్రవాదుల చర్య ఏ రూపంలో ఉన్న రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ దేశాన్ని చిన్నబిన్నం చేయడానికి ఉగ్రవాదులు చేస్తున్న చర్యలకు ప్రతి చర్యగా ఉగ్రవాదులను తుదిముట్టించడానికి భారతీయ మిలటరీ సైన్యాన్ని పెంచవలసిన అవసరంఉ ంది .అందులో ఉన్న పోస్టులు భర్తీ చేయడం కూడా ఎంతైనా అవసరం ఉ ంది. ఇదే సందర్భంలో ఒక భారతీయ పౌరుడిగా ప్రతి భారతీయుడు ఉగ్రవాది చర్యలు ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సంఘటన పట్ల సిపిఎం పార్టీ పక్షాన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురిజాల శ్రీధర్, మరియు బోయినిపల్లి గ్రామస్తులు బొడ్డు అంజయ్య, దాసరి అంజయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



ఆమనగల్లు ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక):స్థానిక పాలనా వ్యవహారాలను సమర్థవంతగా నిర్వహించడంలో స్థానిక సంస్థలు కీలకంగా వ్యవహరిస్తాయని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఎలెన్ రెడ్డి)అన్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం గురువారం కడ్తాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామ సభకు హాజరయ్యారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఒక పెద్ద అడుగని తెలిపారు . స్థానిక సమూహాలు, తమ సంఘాల గురించి నిర్ణయాలు తీసుకోవడానికి వీలు కల్పిస్తుందన్నారు. గ్రామాలలో నెలోకోన్న సమస్యలు పరిష్కరించుకోవడానికి గ్రామసభలు వేదికలని అన్నారు. 72 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పొందుపరిచిన హక్కులు స్థానిక సంస్థలకు కల్పించాలని కోరారు. ప్రత్యేక పాలనలో గ్రామాలలో సమస్యలను పరిష్కరిస్తున్న అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి లాలయ్య, కార్యదర్శి అల్లాజి, ఎన్ ఐ ఆర్ డి పిఆర్ ప్రతినిధి నిధిసింగ్ లను జాతీయ పంచాయతీ దినోత్సవం సందర్భంగా శాలువాలతో సత్కరించి అభినందించా రు. మాజీ వార్డు సభ్యులు భిక్షపతి, దోనాదుల మహేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు వెంకటయ్య గౌడ్ నాయకులు ఛందోజి, రమేష్, రవి, శ్రీశైలం ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగ్రవాదం నశించాలి కాశ్మీర్ మరణ కాండను ఖండిస్తున్నాం

### ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కొత్తగూడెం జేఏసీ



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 24 ( తెలంగాణ పత్రిక)జమ్మూ కాశ్మీర్ పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిలో మృతి చెందిన సంఘటన దేశం మొత్తం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైందని మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం కొన్ని నిమిషాలు మౌనం పాటించి నివాళు లు అర్పించారు. దేశ ఐక్యత శాంతి పరిరక్షణ ముఖ్యమని ఉగ్ర మూకలను కఠినంగా శిక్షించాలని దేశంలో ఉగ్రవాదాన్ని అణిచివేయాలని రేపు 25 న శుక్రవారం నాడు అన్ని మసీదులలో పహాల్గం ఉగ్రదాడుల్లో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రత్యేక ప్రార్థనలు జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నయీమ్ ఖురేషి, అబ్దుల్ రబ్,ఏ డబ్ల్యూ ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, ఆబిద్ హుస్సేన్, షరీఫ్ భాయ్, సయ్యద్ అన్వర్ అలీ, బాబు జానీ ఖాన్, రామవరం మస్జిద్ అధ్యక్షులు, అంకుష్, ఉస్మాన్, షమీయుద్దీన్, ఎండి జమాల్,ఖాజా ఉస్మాన్, హమీద్, తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ప్రపంచానికి ప్రతిపదార్ధం లెనిన్

మనం చరిత్ర చదివేప్పుడు యోధులు, రాజనీతిజ్ఞులు, దేశాధినేతలు, వ్యూహకర్తలు ఇలా రకరకాలుగా చెప్పుకుంటాం. కొందరిని కొన్నింటికి ప్రతీకలుగా అభిమానిస్తాం. అనుసరిస్తాం. కానీ ఇందులో ప్రతి వర్ణనలో ఇమిడిపోయేవారు చాలా అరుదుగా వుంటారు. అలాంటి అరుదైన మహా నేత, నిర్మాత, సిద్ధాంత సూత్రాల సంధాత, విప్లవాల ప్రయోక్త వ్లదిమీర్ ఇల్యీచ్ లెనిన్. యువకుడుగా విద్యార్థిగా అధ్యయనశీలిగా, ఉద్యమ నిర్మాతగా, వ్యూహశిల్పిగా, విప్లవకారుడుగా, అంతిమంగా చరిత్ర అప్పటి వరకూ ఎరగని అరుణారుణ సామ్యవాద మహారాజ్య నిర్మాతగా నిలిచిపోయిన మహనీయుడు లెనిన్. కమ్యూనిస్టు ఉద్యమంలోనూ సిద్ధాంత కోవిదులూ, సమర సేనానులు అంటూ కనిపిస్తుంటారు గానీ లెనిన్ ఈ రెండింటి మేలు కలయిక. మార్క్స్, ఎంగెల్సుల విప్లవ సిద్ధాంతాన్ని ఆకళింపు చేసి, ఆధునీకరించి, అన్వయించి విజయం సాధించడమే గాక విశ్వవ్యాప్తం చేసిన విజ్ఞాన ఖని. విప్లవ మేధ. యోధ. ఈ రోజు ఆయన 155వ జయంతి. 1870 ఏప్రిల్‌లో ఆయన పుట్టారు. లెనిన్ పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశగా సామ్రాజ్యవాదమనే భావనను తీసుకొచ్చి ద్రవ్య పెట్టుబడి రూపాలను ఆవిష్కరించి మార్క్సిస్టు సిద్ధాంతాన్ని సుసంపన్నం చేసిన ధీశాలి. సిద్ధాంతం విజయం సాధించాలంటే ఆచరణలోకి తెచ్చే అగ్రగామి దళం లాంటి శ్రామికవర్గ పార్టీ వుండాలని బోధించడడమే గాక మిగిలిన పాలక వర్గ పార్టీలకు భిన్నంగా దాన్ని ఎలా నిర్మించుకోవాలో కూడా ఆచరించి చూపిన దార్శనికుడు. దాన్ని ప్రచారంతో ఆ జనంలోకి తీసుకువెళ్లేందుకు ప్రచార సాధనాలు వుండాలని ప్రజాశక్తి వంటి ప్రజా పత్రికల వరవడికి నాంది పలికాడు. ఇందులో ఒక్కొక్కటి చేయడానికే ఒక జీవిత కాలం చాలదు గానీ ఇవన్నీ చేసి యాభయ్యవ పడిలోనే శాశ్వతంగా తుది శ్వాస విడిచిన అమరజీవి లెనిన్. వ్యక్తిగా జారు చక్రవర్తిని అంతం చేయడం కోసం ప్రయత్నించి ఉరికంబం ఎక్కిన అన్నను ఆరాధిస్తూనే ఆ మార్గం సరైంది కాదని తెలుసుకోగలిగిన ప్రతిభావంతుడు. ఉద్యమ సహచరి కృపస్కయాను విప్లవ పథంలో తోడుగా చేసుకున్న ప్రేమికుడు. తన తర్వాత సోషలిజాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం స్టాలిన్ వంటి వారికి బాధ్యతలు అప్పగించి దూరంగా గడిపిన త్యాగశీలి. 'సామ్రాజ్యవాదం–పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ' (1916) అనే తన మహత్తర గ్రంథంలో లెనిన్ తొలిసారిగా 19వ శతాబ్దపు లక్షణాలను క్రోడీకరించాడు. ఈ దశలో పెట్టుబడిదారీ విధానం గుత్త స్వభావం సంతరించుకుంటుంది. దేశాల ఆర్థిక వ్యవస్థల్లో గుత్త సంస్థలే కీలక పాత్ర వహిస్తాయి. గుత్తాధిపత్యం సామ్రాజ్యవాద దశ మొదటి లక్షణం. సరుకుల ఎగుమతి బదులు పెట్టుబడి ఎగుమతి రెండో లక్షణం. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కలగలసిన ఫైనాన్స్ పెట్టుబడి ప్రాబల్యం పెరగడం మూడో లక్షణం. నాలుగో లక్షణం వివిధ దేశాల గుత్త సంస్థలు చేతులు కలిపి గొలుసుకట్టుగా ఏర్పడ్డం. చివరి లక్షణం ఈ క్రమంలో అగ్ర స్థాయి పెట్టుబడిదారీ దేశాలు ప్రపంచ భూభాగాన్ని తమ మధ్య పంచుకోవడం ఆ పంపకాలలో వాటాలు పెంచుకోవడానికి పునర్విభజనకు యుద్ధాలు సృష్టించడం–ఇవీ లెనిన్ వివరించిన అంశాలు. వీటి ఆధారంగా తమ దేశంలో కర్తవ్యాలను వాటిని సాధించే రాజకీయ శక్తిగా కార్మికవర్గ పార్టీని ఆయన అంకురార్పణ చేశాడు. ఇరవయ్యవ శతాబ్ది ప్రారంభంలోనే రష్యా ప్రపంచ విప్లవ శక్తులకు ప్రధాన ప్రేరణ అయింది. 1898లో రష్యన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఏర్పడింది. 1903లో పార్టీ రెండవ మహాసభలో పార్టీ నాయకత్వానికి జరిగిన ఎన్నికలలో లెనిన్ భావాలను బలపరచేవారు అధికంగా ఎన్నికైనారు. అందుకు వ్యతిరేకంగా తప్పుడు సిద్ధాంతాలను బోధించేవారు ఓడిపోయారు. ఈ రెండు వర్గాలను బోల్షివిక్ (మెజారిటీ), మెన్షివిక్ (మైనారిటీ) అన్నారు. 1905 డిసెంబర్‌లో కార్మికులు 1905లో రష్యా సైనికుల సాయుధ తిరుగుబాటు చేయగా అది విఫలమైంది. అయినా ఎన్నో గుణపాఠాలు నేర్పింది. ముఖ్యంగా కార్మికులలో ఐక్యత అవసరాన్ని చెప్పింది. "1905 డ్రెస్ రిహార్సల్ లేకపోతే 1917 అక్టోబర్ విప్లవం అసాధ్యమై వుండేది" అని లెనిన్ అన్నారు. 20వ శతాబ్ది ప్రారంభం నాటికే ప్రపంచ అగ్రరాజ్యాల మధ్య శతృత్వాలు, ఘర్షణలు పరాకాష్టకు చేరుకున్నాయి. సామ్రాజ్యవాదులు కొత్తగా వలసలు ఏర్పరచుకోవడానికి ఎక్కడా భూభాగం అందుబాటులో లేదు. అలాంటి తరుణంలో సంభవించిన వివిధ ఘటనలు ప్రపంచయుద్ధ పరిస్థితికి దారితీశాయి. చివరకు 1914 ఆగస్టు 1న మొదటి ప్రపంచ యుద్ధం ప్రజ్వరిల్లింది. అవకాశవాద కార్మిక నేతలు తమ తమ దేశాలలో పాలకులను బలపర్చే విధానం తీసుకున్నారు. 1914లో నెదర్లాండ్స్‌లో వున్న లెనిన్ కార్మికోద్యమానికి నూతన విప్లవ కార్యక్రమాన్ని ప్రతిపాదించాడు. ఇది సామ్రాజ్యవాద యుద్ధమంటూ అవకాశవాద పోకడలను ఖండించాడు. సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 25, 26 తేదీల (కొత్త తేదీ నవంబర్ 7) మధ్య తెల్లవారుతుండగా సైనికులు, నావికులు రష్యా చక్రవర్తుల నివాస భవనమైన వింటర్ ప్యాలెస్‌ను స్వాధీనం చేసుకున్నారు. జార్ చక్రవర్తి కూల్చివేత అనంతరం కూడా లెనిన్ ఓపికతో అనేక వ్యూహాలు అనుసరించారు. అయితే తాత్కాలిక ప్రభుత్వం చేతుల్లో నుంచి సోవియట్లకు అధికారం బదలాయించేందుకు జరిగిన అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాకే విప్లవం అవసరమైంది. దానిపై పెట్టుకున్న ఆశలు వమ్మయినందువల్లనే ప్రజలు విప్లవాన్ని సంపూర్ణంగా బలపరిచారు. నవంబర్ 7వ తేదీన 2 కోట్ల మంది ఓటర్లకు ప్రాతినిధ్యం వహించే సోవియట్ల ప్రతినిధులు లెనిన్ నాయకత్వాన నూతన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. సోవియట్ ప్రభుత్వం ఏమాత్రం ఆలస్యం చేయకుండా మొదటగా శాంతి కోసం విజ్ఞప్తి చేసే డిక్రీ ఆమోదించింది. ప్రజాతంత్రబద్ధమైన న్యాయమైన శాంతి కోసం సంప్రదింపులకు సిద్ధంగా వున్నట్లు యుద్ధంలో పాల్గొనే దేశాలకు తెలియచేసింది. భూస్వాములకు, చర్చిలకు సంబంధించిన పొలాలను, పశుసంపదను ఎలాంటి పరిహారం లేకుండా స్వాధీనం చేసుకునే మరో డిక్రీ, 8 గంటల పనిదినంపై ఇంకో డిక్రీ ఆమోదించింది. జాతుల స్వయం నిర్ణయాధికార హక్కును, విడిపోయే స్వేచ్ఛను గుర్తించే డిక్రీ ఇంకోటి. సోవియట్ రష్యా విప్లవ విజయానంతరం కూడా అనేక అగ్నిపరీక్షలను ఎదుర్కోవలసి వచ్చింది. కూలిపోయిన కెరెన్స్కీ ప్రభుత్వం విప్లవ వ్యతిరేక ప్రతీఘాత శక్తులను ఎగదోసింది. వైట్ గార్డులనే పేరిట వారు గ్రామాల్లో చేరి తీవ్ర బీభత్సకాండ సృష్టించారు. వాటన్నిటి మధ్యనా లెనిన్ ఎంతో చాకచక్యంగానూ సిద్ధాంతబద్ధంగానూ సమయోచితమైన ఎత్తుగడలు అనుసరించారు. ఆర్థికాభివృద్ధికి నిర్దిష్ట ప్రణాళిక రూపొందించాడు. 1918 జులైలో సోవియట్ తొలి రాజ్యాంగం రూపొందింది. కెరెన్స్కీ ప్రతీఘాత చర్యలకు మద్దతుగా సామ్రాజ్యవాద శక్తులు రంగంలోకి దిగాయి. 1918 మార్చిలో ఫ్రెంచి, బ్రిటిష్, అమెరికన్ సేనలు రష్యాలో దిగాయి. ఏప్రిల్ 4,8 తేదీలలో జపాన్ అమెరికా సేనలు కూడా ప్రవేశించాయి. ఈ అంతర్గత బాహ్య శత్రువులను భౌతికంగా ఎదుర్కొంటూ లెనిన్ రష్యాను నిలబెట్టారు. సోవియట్ ప్రభుత్వాన్ని గుర్తించకపోగా చుట్టుముట్టి కూలదోసేందుకు కుట్రలు పన్ని సామ్రాజ్యవాదులు ఆ తర్వాత నెమ్మదిగా దిగివచ్చి, ఒప్పందాలు చేసుకున్నారు. తమ దేశంతోనే ఆగక లెనిన్ ఇండియాతో సహా దేశదేశాల కార్మిక వర్గ పోరాటాలకు ఊతమిచ్చారు.

## 'రేవంత్ రెడ్డి గోబ్యాక్, కేసీఆర్ కమ్ బ్యాక్ '

# ఇది తెలంగాణ సకలజనాభి ప్రాయం

### రేవంత్ ది దిక్కూచి లేని దిక్కుమాలిన పాలన





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక):–ఏప్రిల్24 అవినీతి,అణచివేత,కేసులు, అరెస్టులు, భూకబ్జాలు తప్ప . అణాపైసంత అభివృద్ధి ఉందా? కేసీఆర్ హయాంలో ' ప్రతీ ఇంట్లో సంక్షేమం, ప్రతీ కంట్లో సంతోషం' రేవంత్ హయాంలో ' ప్రతీ ఇంట్లో సంక్షోభం, ప్రతీ కంట్లో విషాదం కాంగ్రెస్ సర్కార్ దుర్నీతికి మసకబారిన కేసీఆర్ పదేళ్ల ప్రగతి వైభవం ఆరు గ్యారెంటీలకు పాతరేసిన కాంగ్రెస్ సర్కార్ కాంగ్రెస్ పాలనలో సీఎం ఫ్యామిలీ తప్ప ఎవరూ సంతోషంగా లేరు వరంగల్ బీఆర్ఎస్ సభతో కాంగ్రెస్ సర్కార్ పతనం ఆరంభం తెలంగాణ సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ కారు,సారు కేసీఆర్ రావాల్సిందే వరంగల్ సభకు గులాబీ శ్రేణుల సమాయత్తం బీఆర్ఎస్ రజతోత్సహం తెలంగాణ ఇంటి పండుగ నిజామాబాద్ జిల్లాతో బీఆర్ఎస్ ది పేగు బంధం బీఆర్ఎస్ పార్టీకి తొలి అధికార పదవినందించిన చరిత్ర నిజామాబాద్ జిల్లాదే కేసీఆర్ ను మూడోసారి సీఎం చేయడంలోనూ నిజామాబాద్ జిల్లాదే ప్రధాన పాత్ర ఓరుగల్లు పోరుగడ్డకు తండోపతండాలుగా తరలిపోదాం ఆర్మూరు టూ వరంగల్ గులాబీ మయం చేద్దాం దారిపొడవునా 'జై తెలంగాణ, జై కేసీఆర్' నినాదాలు మారుమోగాలి నిజామాబాద్ జిల్లా పంతం, ఇందిరమ్మ హింసారాజ్యం అంతం' ఆర్మూర్ నియోజక వర్గంలో 'గులాబీ ఆర్మీ పంతం –దుష్ట కాంగ్రెస్ – భ్రష్ట బీజేపీల అంతం' పార్టీ మహాసభకు గులాబీ దుస్తులు ధరించి కదం తొక్కుదాం బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి 'రేవంత్ రెడ్డి గోబ్యాక్, కేసీఆర్ కమ్ బ్యాక్ ' అనేది తెలంగాణ సకలజనాభి ప్రాయమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి పిలుపు నిచ్చారు. పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన అందుబాటులో ఉన్న నేతలతో వరంగల్ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లేందుకు చేస్తున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిది ఒక దిక్కూచి లేని దిక్కుమాలిన పాలన అని మండిపడ్డారు. అంతులేని అవినీతి, అణచివేత, కేసులు, అరెస్టులు, భూకబ్జాలు తప్ప రాష్ట్రంలో అణాపైసంత అభివృద్ధి ఉందా? అని నిలదీశారు. కేసీఆర్ హయాం తెలంగాణకు స్వర్ణయుగమని, అభివృద్ధి పరుగులు పెట్టిందని, ' ప్రతీ ఇంట్లో సంక్షేమం, ప్రతీ కంట్లో సంతోషం' కనిపించిందని అయన గుర్తు చేశారు. రాష్ట్రానికి శనిలా దాపురించిన రేవంత్ హయాంలో అభివృద్ధి, సంక్షేమం మూసీలో కలిసిపోయి ' ప్రతీ ఇంట్లో సంక్షోభం, ప్రతీ కంట్లో విషాదం కనిపిస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ దుర్నీతికి కేసీఆర్ పదేళ్ల ప్రగతి వైభవం మసకబారుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి ఎన్నికల హామీలను మొత్తం పాతరేసిన కాంగ్రెస్ పదహారు నెలల పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్యామిలీ తప్ప ఎవరూ సంతోషంగా లేరన్నారు. వరంగల్ బీఆర్ఎస్ సభతో కాంగ్రెస్ సర్కార్ పతనం ఆరంభం కావడం తథ్యమని ఆయన చెప్పారు. హామీ ఇవ్వక పోయినా 13 లక్షల మంది పేదింటి ఆడపిల్లలకు 11,000 కోట్లు ఖర్చుపెట్టి కళ్యాణ లక్ష్మి పథకం అమలు చేసిన ఘనత కేసీఆర్ ది. రైతుబంధు, రైతు బీమా, ఉచిత చేప పిల్లల పంపిణీ, ఉచిత గొర్రెల పంపిణీ, కేసీఆర్ కిట్టు, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్టు, కంటి వెలుగు, అమ్మ ఒడి హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం ఇలా అనేక పథకాలు చెప్పకపోయినా అమలు చేశాం. రుణమాఫీ, రైతు భరోసా, కల్యాణ లక్ష్మి, కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టులు, 24గంటల కరెంట్, ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీళ్లు, మెరుగైన వైద్యం, సర్కారు విద్యా సంస్థలలో సౌకర్యాలు, ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు, పెన్షన్లు మళ్లీ కావాలంటే బీ ఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ రావాల్సిందే. తెలంగాణ సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ కారు,సారు కేసీఆర్ రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు అని జీవన్ రెడ్డి అన్నారు. కాగా ఈనెల 27 వ తేదీన వరంగల్ నగరంలోని ఎల్కతుర్తి వద్ద జరగనున్న బీఆర్ఎస్ ప్లీనరీ మహాసభకు తరలివెళ్లేందుకు నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గులాబీ శ్రేణులు సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లాతో బీ ఆర్ఎస్ ది పేగు బంధమన్నారు. బీ ఆర్ఎస్ ఆవిర్భావం తరువాత పార్టీకి తొలి అధికార పదవిని అందించిన చరిత్ర నిజామాబాద్ జిల్లాదన్నారు. మళ్లీ పార్టీకి పూర్వవైభవం తేవడంలో, కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయడంలో కూడా నిజామాబాద్ జిల్లా ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. 'నిజామాబాద్ జిల్లా పంతం, ఇందిరమ్మ హింసారాజ్యం అంతం' అనే దీక్షతో వరంగల్ బాటపడదా మన్నారు. సమైక్యాంధ్ర పాలనలో ఆర్మూర్ లో జరిగిన బీఆర్ఎస్ ప్లీనరీ సందర్భంగా 'ఆర్మూర్ ప్లీనరీ పంతం, తెలంగాణ సొంతం, సమైక్య పాలన అంతం' అనే నినాదంతో పనిచేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే ఇప్పుడు వరంగల్ రజతోత్సహ మహాసభ స్ఫూర్తిగా ఆర్మూర్ నియోజక వర్గంలో 'గులాబీ ఆర్మీ పంతం –దుష్ట కాంగ్రెస్, భ్రష్ట బీజేపీల అంతం'అనే దీక్ష చేపడదామని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సహం తెలంగాణ ఇంటి పార్టీ పండుగగా ఆయన అభివర్ణించారు. ఓరుగల్లు పోరుగడ్డకు తండోప తండాలుగా తరలిపోయి కేసీఆర్ నాయకత్వానికి అండగా నిలుద్దామని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆర్మూరు టూ వరంగల్ గులాబీ మయం చేద్దామని, దారి పొడవునా 'జై తెలంగాణ,జై కేసీఆర్' నినాదాలతో మారుమోగిద్దామని ఆయన అన్నారు. వరంగల్ పార్టీ మహాసభకు నేతలు, కార్యకర్తలు గులాబీ దుస్తులు ధరించి కదం తొక్కాలని జీవన్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో జడ్పి మాజీ ఛైర్మన్ దాదన్నగారి విఠల్ రావు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుజీత్ సింగ్,సత్యప్రకాష్,శేఖర్,రాజేశ్వర్ రెడ్డి,వెల్మల్ రాజన్న,మచ్చర్ల సాగర్,మస్త ప్రభాకర్,పూజ నరెంధర్,ముత్యం,రజనీష్,పోల సుధాకర్,అభిలాష్,ఏజాజ్ మరియు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం...

### ..రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఏ లెన్ రెడ్డి)



ఆమనగల్లు ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక):స్థానిక పాలనా వ్యవహారాలను సమర్థవంతగా నిర్వహించడంలో స్థానిక సంస్థలు కీలకంగా వ్యవహరిస్తాయని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఎలెన్ రెడ్డి)అన్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం గురువారం కడ్తాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామ సభకు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఒక పెద్ద అడుగని తెలిపారు . స్థానిక సమూహాలు, తమ సంఘాల గురించి నిర్ణయాలు తీసుకోవడానికి వీలు కల్పిస్తుందన్నారు. గ్రామాలలో నెలోకోన్న సమస్యలు పరిష్కరించుకోవడానికి గ్రామసభలు వేదికలని అన్నారు. 72 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పొందుపరిచిన హక్కులు స్థానిక సంస్థలకు కల్పించాలని కోరారు. ప్రత్యేక పాలనలో గ్రామాలలో సమస్యలను పరిష్కరిస్తున్న అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి లాలయ్య, కార్యదర్శి అల్లాజి, ఎన్ ఐ ఆర్ డి పి ఆర్ ప్రతినిధి నిధిసింగ్ లను జాతీయ పంచాయతీ దినోత్సవం సందర్భంగా శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు భిక్షపతి, దోనాదుల మహేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు వెంకటయ్య గౌడ్ నాయకులు ఛందోజి, రమేష్, రవి, శ్రీశైలం ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పనులకు మాత్రమే బయటకు రావాలి

### - ఎండ తీవ్రత ఎక్కువ ఉండటం వల్ల పిల్లలు, పెద్దలు, వృద్ధులు, డి హైడ్రేషన్ కి గురయ్యే అవకాశం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,24) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వేసవి సెలవులు ప్రారంభమయ్యాయి కనుక పిల్లలలో ఎక్కడ లేని సంతోషం మొదలవుతుంది. అలాగే స్కూల్ లకు సెలవులు రాగానే పిల్లలు చేసే పనులకు అల్లర్లకు అడ్డు అదుపు ఉండదు. పిల్లలు ఇంట్లో ఉండి అల్లరి చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బందికి గురి చేస్తారు. వాళ్ల ఓపిక నశించి బయట ఆడుకోమని అంటారు. బయట ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉండటం వల్ల పిల్లల్ని బయటకు పంపించకుండా చూసుకోవాలి. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బ తాకి పిల్లలు డి హైడ్రేషన్ కు గురై కొన్ని సందర్భంలో మృత్యు వాత పడే అవకాశాలు కూడా ఎక్కువగా ఉండటాన్ని మనం చాలా సందర్భాల్లో చూశాం. కావున పిల్లలను సాయంత్రం సమయంలో మాత్రమే బయటకు వెళ్లేలా ప్రోత్సహించాలి. ఒకవేళ పెద్దలు, వృద్ధులు అత్యవసర పని ఉండి బయటకు వెళ్లాలంటే గొడుగులు టోపీలు ధరించి వెళ్లాలి. అలాగే నీళ్లను వెంట తీసుకొని వెళ్లి నీటిని ఎక్కువ మోతాదులో తాగాలి. పిల్లలు టైం పాస్ అంటూ రోడ్ల పైకి వచ్చి విచిత్ర సాహస విన్యాలు చేస్తూ ప్రమాదాలకు గురువు కావడం జరుగుతుంది. చెరువులలో



బావులలో పిల్లలు ఈత కొట్టేందుకు వెళుతుంటారు ఆ క్రమంలో లోతు తెలియకుండా నీళ్లలో దిగడం వలన మృత్యువాతకు గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు కూడా గతంలో మనం అనేక చోట్ల చూసే ఉంటాము . కావున తల్లిదండ్రులు పిల్లలు ప్రమాదల బారిన పడకుండా బాధ్యత వహించాలి

# పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### - నవాబుపేట గ్రామ మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ రత్నాకర్ రెడ్డి

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,24(తెలంగాణ పత్రిక): పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో, నిండు నూరేళు వర్ధిల్లాలని నవాబుపేట గ్రామ మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ–రత్నాకర్ రెడ్డి కాంక్షించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి గాను రూ. 1,000,16 రూపాయలను ముదిరాజ్ కుల సంఘం నాయకులకు అందజేశారు. అనంతరం మత్స్యశాఖ ప్రెసిడెంట్ సాద రాజు, మరియు డైరెక్టర్లు సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ–రత్నాకర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు.



# ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు





మఠంపల్లి, ఏప్రిల్ 24(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం గురువారం ప్రమాణస్వీకారం చేశారు. దీనిలో భాగంగా మఠంపల్లి మండలానికి చెందిన వైస్ చైర్మన్ ఆధురి స్రవంతి కిషోర్ రెడ్డి, డైరక్టర్లు గా పి ఏ సి ఎస్ చైర్మన్ జవ్వాజి రామ చంద్రయ్య, ఎస్ కె. నాగుల్ మీరా, భూక్యా రాయసల్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పి సి సి సభ్యులు సాముల శివారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజీనాయక్, బచ్చలకూరి బాబు, మాలోతు భీముడు నాయక్, సక్రు నాయక్, రామిశెట్టి అప్పారావు,సయ్యద్ నిజాం సర్కార్,సింగారపు సైదులు, చిలక గురవయ్య, దేవపంగు ప్రసాద్,మాఖం నరసింహారావు,మాలోతు బాబు నాయక్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మాతంగి జోజి, మాజీ ఎం పి టి సి మేడి సామెలు,చింతల వెంకట నారాయణ,దేవపంగు అచ్చయ్య, అమరారపు ప్రవీణ్, ఎస్ కె కరీం, గాదె జయభారత్ రెడ్డి, చింతారెడ్డి విజయభాస్కర్ రెడ్డి,బోగాల పిచ్చిరెడ్డి, పసుపులేటి చిన నరసింహారావు, ఎం డి అక్బర్, కోటి నాయుడు పాల్గొన్నారు.

# వన జీవి రామయ్య గొప్ప మానవతా వాది

పెనుబల్లి, ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక)పెనుబల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పద్మ శ్రీ వనజీవి రామయ్య సంతాప సభ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని వనజీవి రామయ్య చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వన జీవి రామయ్య గొప్ప మానవతా వాది అని పర్యావరణ ప్రేమికుడని, వనజీవి రామయ్య తన జీవితకాలంలో కోటి మొక్కలు నాటిన మహోన్నతమైన వ్యక్తి అని,ఆయన చేసిన ఈ మహత్కార్యాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు ఎఎంసి వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, ఎంపిడివో, తహశీల్దార్, పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## రాజపేట గ్రామసభలో పాల్గొన్న డిపిఓ సునంద



యాదాద్రి భువన జిల్లా ప్రకటివి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 24 : రాజాపేట మండల కేంద్రంలో గురువారం పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ప్రత్యేక గ్రామసభలో డీపీఓ సునంద పాల్గొన్నారు.ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య పారిశుద్ధ్యం ఇతర అంశాలపై ప్రజల నుంచి వచ్చిన స్పందన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.వారి అనుమానాలను నివృత్తి చేశారు. గ్రామసభ లక్ష్యాన్ని డిపిఓ సునంద తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎంపిఓ ఆవుల కిషన్, అన్ని పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు, గ్రామ పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, మహిళలు రైతులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేద్దాం... మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణరెడ్డి..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,24 (తెలంగాణ పత్రిక): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని బస్వరాజ్ పల్లి, పరశురాంపల్లి, ధర్మారావుపేట, నగరంపల్లి,కొండాపూర్, సీతారాంపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలను రజతోత్సవ వేడుకలకు హాజరు కావాలని కోరుతూ ఆహ్వానించి ప్రతి ఒక్కరూ సకాలంలో సభాస్థలికి చేరుకొని మన బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి అబద్ధాల కాంగ్రెస్ సర్కార్ కి బుద్ధి చెప్పాలని, దేశ రాజకీయాల్లో మార్పు తెచ్చే వేదికగా మన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. నగరంపల్లి గ్రామ వాస్తవ్యులు,బీజేపీ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోషణ మహేష్ బీజేపీ పార్టీని వీడి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## "స్త్రీ టీ" షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



కల్లూరు, ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక)కల్లూరు మేజర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మక చేపట్టిన "స్త్రీ టీ" షాప్ లను గురువారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఏపిఎమ్, సిసి, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారులపై కొరడా జిల్లా లో 20 కేసులు నమోదు..

### ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 24:- ఆదిలాబాద్ వడ్డీ వ్యాపారులపై ఎస్పీ అఖిల్ మహాజన్బుధవారం కొరడా చూపించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు స్పందించిన ఎస్పీ జిల్లావ్యాప్తంగా 6 మండలాలలో 30 బృందాలతో ఆకస్మిక దాడులు నిర్వహిం చారు. దీంతో ప్రజల వద్ద అధిక వడ్డీ వసూలు చేసే వడ్డీ వ్యాపారుల పై జిల్లా వ్యాప్తంగా దాదాపు 20 కేసుల నమోదు చేసినట్లు వెల్లడించారు. ఆకస్మిక దాడులతో వడ్డీ వ్యాపారాల వద్ద గల ప్రామిసరీ నోట్లు, స్టాంప్ పేపర్స్, చెక్కులు, స్థలాల డాక్యుమెంట్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల, ఇచ్చోడ, బోత్, ఉట్నూర్ ప్రాంతాలలో ఏకకాలంలో ఆకస్మిక దాడులు నిర్వహించి సదరు వడ్డీ వ్యాపారుల ఆయా పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.పూర్తి వివరాలు త్వరలో అందజేయనున్నట్లు పేర్కొన్నారు.



## త్రిమూర్తులు బీ ఎస్ పీ లో చేరడంబహుజన చైతన్యానికి నిదర్శనం

### జమ్మూ కాశ్మీరులో పర్యాటకుల పై ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం:జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్



చర్ల ఏప్రిల్ 24(తెలంగాణ పత్రిక) చర్ల మండల కేంద్రంలో ఉన్న భహుజన్ సామాజిక్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ చర్ల మండలం పరిధిలో గల సత్యనారాయణపురం గ్రామానికి చెందిన పర్శిక త్రిమూర్తులు బీ ఎస్ పీ లోకి చేరిన సందర్భంగా అతనికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. త్రిమూర్తులు బహుజన సమాజ్ పార్టీలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని, బహుజన ఉద్యమంలో తన వంతు బాధ్యత తను నిర్వర్తిస్తానని అన్నారు. పార్టీ అతనికి నిరంతరం అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షులు శివకుమార్ అన్నారు. అనంతరం పర్యాటక ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాద ముష్కరులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 28 మంది అమాయక పౌరులు, పర్యాటకులను అతి క్రూరంగా చంపివేసారని మతం పేరుతో జరుగుతున్న ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని కేవలం మాటలతో సరిపెట్టకుండా అన్ని కోణాలనుంచి దర్యాప్తు చేసి దుండగులను పట్టుకోవాలని న్యాయస్థానం ముందుంచి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గాయపడిన వారికి సరైన వైద్యం అందించాలని, ఇది దేశ ప్రజానీకానికి వ్యతిరేకమైన చర్యగా ప్రజలు భావించాలని, ఈ ఘటనపై అన్ని దేశాలు కూడా ఈ దుర్మార్గపు చర్యను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, మండల ప్రధాన కార్యదర్శి ఏకుల వెంకటేశ్వర్లు, పార్టీ మండల నాయకులు ఐనవోలు శ్రీను, కర్రీ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టి బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర సమావేశాన్ని విజయవంతం చేయండి

### బి.ఎన్.ఆర్.కె.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్

ధర్మసాగర్ ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక): ఏప్రిల్ 25న ఎస్ రావు లైబ్రరీ హాల్లో జరగబోయే టిబిఎన్ఆర్ కేఎస్ రాష్ట్ర సమావేశానికి రాష్ట్ర కమిటీ నాయకులు జిల్లాల నాయకులు మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలని టిబిఎన్ఆర్ కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు అంతస్తుల కోద్ది అందమైన భవనాలు నిర్మిస్తూ ఆ నిర్మాణాల ద్వారా వస్తున్న 1 శాతం సెస్సు ద్వారా జమవుతున్న వేల కోట్ల రూపాయలు నిధి కార్మికుల కుటుంబాలకు ఆసరాగా నిలబడుతున్నదని ఆ విధంగా ఏర్పడిన ఆ నిధి నుండి కార్మికుల కుటుంబాల సంక్షేమం కోసం కార్మికుడు ఏదైనా ప్రమాదవశాత్తు చనిపోయిన అంగవైకల్యం ఏర్పడిన ఆ కుటుంబానికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో ఆ కుటుంబానికి అందజేసే విధంగా కార్మిక చట్టాలను రూపొందించుకోవడం జరిగిందని కార్మిక శాఖ నుండి కార్మికులకు రావాల్సిన సంక్షేమ పథకాలకు చెందిన లబ్ధి నేరుగా లబ్ధిదారులు ఖాతాకి బదిలీ చేయడం ద్వారా ఈ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం జరిగేదని కానీ గత పది సంవత్సరాల కాలంలో 462 కోట్లు రూపా యాలను ఆరోగ్య పరీక్షల పేరిట 18 రకాల టెస్టులు స్కానింగ్ లా పేరిట కార్మిక శాఖలోని నిధులను ఖాళీ చేస్తున్నారని ఇతర శాఖలకు మళ్లించడం ద్వారా సంక్షేమ పథకాల లబ్ధికి చేసుకున్న దరఖాస్తులకు నగదు జమ చేయడం కోసం నిధులు లేకపోవడం వల్ల తీవ్ర జాప్యం ఎదుర్కోవడం జరిగిందని ఉన్న కొద్దిపాటి నిధులను కొందరు దరఖాస్తుదారులకు మంజూరు చేయడం వారు నిజమైన కార్మికులు కాకపోవడం దళారుల ద్వారా దరఖాస్తు చేయబడిన దరఖాస్తులకు మాత్రమే సంక్షేమ పథకాల నిధులు జమ కావడం జరుగుతుందని నిజమైన కార్మికులకు లభించని సంక్షేమం కరోనా సమయములో జాతీయ అంతర్జాతీయ ప్రాంతీయ మీడియాలు అసంఘటిత కార్మికుల పై ఎన్నో కథనాలు వార్తలను వ్యాసాలను ప్రముఖంగా మొదటి పేజీలో అచ్చు వేయడం జరిగిందని అటువంటి సందర్భంలో కూడా కార్మిక శాఖలో వేలకోట్ల రూపాయల నిధులు ఉన్న ఈ లాక్ డౌన్ కాలంలో నిజమైన కార్మికుల కుటుంబాలకు నెలకు 1000 రూపాయలను కనీస సౌకర్యాల కోసం మంజూరు చేయాలని జాతీయ కార్మిక సంఘాలు పలురూప రూపకాల్లో పోరాటాలు చేయడం జరిగిందనీ కార్మిక శాఖ అధికారులు కార్మికుల సంక్షేమం కోసం ఏ విధమైన మార్గదర్శకాలను జారీ చేయకపోవడం కార్మిక శాఖలో ఉన్న వేల కోట్ల రూపాయల నిధులను అప్పటి ప్రభుత్వాలు దారి మల్లించి రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కుటుంబానికి 1000 రూపాయల చొప్పున ఉప్పు పుట్నాలు పంచినట్లు పంచి పలు విమర్శలు కూడా ఎదుర్కొన్నాయనీ పొద్దంతా ఎండనగా వాననక నిర్మాణాల వద్ద పనిచేసే కార్మికులకు ఇప్పటివరకు కూడా కార్మిక సంక్షేమ మండలి నందు పేర్లు నమోదు కాకపోవడం వారికి లేబర్ కార్డులు లేకపోవడం ఏసీలలో కూర్చొని ఫైనాన్సు నడిపే వారికి వ్యాపారస్తులకు డీలర్లకు కార్మిక రంగానికి ఏమాత్రం సంబంధం లేని వారికి మాత్రం లేబర్ కార్డులు ఉండడం వారికి సంక్షేమ శాఖ నుండి లబ్దులు నేరుగా అందడం అధికారుల అండదండలతో దళారీల పనితనానికి నిదర్శనమని ఇంత జరుగుతున్నా తమకేమీ పట్టనట్టు సంక్షేమ బోర్డు డైరెక్టర్ అధికారులు కార్మికుల సంక్షేమాన్ని ఎల్ఐసికి అప్పజెప్పడం అత్యంత దారుణమని సొంత గూటిని చక్కదిద్దుకోవటం చేతకాక పరాయి వాళ్లకు అప్పజెప్పినట్టుగా ఈ విధమైన నిర్ణయాలు నిరక్షరాస్యులైన పేద కుటుంబాల కార్మికులు జీవితాలు బుగ్గిపాలు చేయడమేనని ఏది ఏమైనా కార్మికుల సంక్షేమమే తమ బాధ్యతగా అధికారులు గుర్తించిన నాడే ఏ ఆధారం లేని అసంగటిత కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపిన వారవుతారు అన్నారు.



## భూ సమస్యల పరిష్కారంకోసం ఏర్పడ్డదే భూభారతి- కలెక్టర్ ప్రావీణ్య

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( ఏప్రిల్24) హనుమకొండ జిల్లాకమలాపూర్ మండల కేంద్రంలోని పద్మశాలి భవన్ కమ్యూనిటీ హాల్ లో భూభారతి - ఆర్ వో ఆర్ చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూభారతి చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హన్మకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య భూభారతి అవగాహన సదస్సుకు హాజరైన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతుల భూముల సమస్యలకు సత్వర పరిష్కారం ఉంటుందని అన్నారు. మోకపై ఉన్న రైతులకు హక్కు ఉండాలన్నదే భూభారతి చట్టం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవలనే ఉదేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని ఈ చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారి భూములకు భూఅధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ధరణి పోర్టల్ ద్వారా పరిష్కారం కాని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనుందని తెలిపారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని అలాగే వారసత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు దేశరాజుపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఆర్డీ ఓ రమేష్,ఎమ్మార్వో సురేష్, ఎంపీడీఓ బాబు, వ్యవసాయ అధికారి రాజ్ కుమార్,కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్ రావు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ దేశిని అయిలయ్య, డైరెక్టర్ లు, మరియు వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం



తుర్కపల్లి, ఏప్రిల్ 24( తెలంగాణ పత్రిక):తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో పాకిస్తాన్ టెర్రరిస్టుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు కందుకూరి చిన్న చలమయ్య మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ లో ఉగ్రవాదులు టూరిస్టుల పైన దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దాడి చేసేటప్పుడు వారిని ఏ దేశం, ఏ కులం అని చూడలేదని హిందువులను మాత్రమే టార్గెట్గా చేసుకొని చంపారని అన్నారు. ఈ చర్యకు పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఈ దాడిని ప్రపంచంలో ఉన్న హిందువులందరూ ఏకమై ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధ్యాన బోయిన సత్యనారాయణ ,జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆకుల రమేష్, నాయకులు డొంకెన రాజు గౌడ్, మేకల పాండు, మాలోతు రమేష్ నాయక్, బానోతు శంకర్ నాయక్, చాంద్ పాషా, చిలుకూరి రమేష్, గోనె కృష్ణ ,కందుకూరి వేణు, పాముల రామచంద్రం, రాగుల శేఖర్ ,నరేష్ నాయక్, రాము నాయక్, బోగీకర్ శీను, నాగపురి యాదగిరి ,బోయినీ కిరణ్, ఆకుల శివ, డొంకని వంశీ పాల్గొన్నారు.

## హెల్మెట్ ను ధరించుదాం ...ప్రాణాలను కాపాడుకుందాం

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 24 :-ఇంద్రవెల్లి పట్టణ కేంద్రం లోని ప్రముఖ వ్యాపార వేత్త దీపక్ చింతవార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అని ఎమ్మెల్యే అన్నారు. ఆయన మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ తప్పని సరిగా రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు.చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు కోల్పోయే అవకాశాలుంటాయని తెలిపారు.ప్రతి వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి,ద్విచక్ర వాహనాలను నడవాలని సూచించారు.తల్లి తండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలను నడపడానికి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు.పట్టణ ప్రాంతాల్లో అవలంబిస్తున్న చట్టాన్ని త్వరలో మన ప్రాంతంలో అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.దీపక్ చింతవార్ గారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం బాధాకరమని అన్నారు.అనంతరం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 24 ( తెలంగాణ పత్రిక ) తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. 3 కోట్ల రూపాయల నిధులతో శ్రీనివాస్ నగర్ భవాని నగర్ మార్కండేయ నగర్ మరియు కమల నగర్ లో రోడ్డు బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి , మహిపాల్ రెడ్డి కుమార స్వామి లక్ష్మి నారాయణ పటేల్ ,మనేమ్మ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం మృతులకు సంతాపం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-24ఉగ్రవాదుల దాడిలోప్రాణాలు కోల్పోయిన పహల్గామ్ అమరులకు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట అధికారులు సంతాపం తెలిపారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణిచి వేయాలని కోరారు. నిరసన కార్యక్రమాన్ని ఎస్సారెస్పీ టీఎన్జీవో యూనిట్ అధ్యక్షుడు ప్రవీణ్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## నాయుడు నరసింహంకు నివాళులర్పించిన డాక్టర్ మట్టా



సత్తుపల్లి, ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మండలం, కిష్టాపురం గ్రామానికి చెందిన కీ.శే నాయుడు నరసింహం దశదిన కర్మకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై వారి చిత్రపటానికి పూలువేసి నివాళుర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## పాకిస్తాన్ ముష్కరుల దాడులను ఖండిస్తూ కొత్తగూడెం జర్నలిస్టుల నిరసన

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 24 ( తెలంగాణ పత్రిక) గురువారం బస్టాండ్ సెంటర్ లోని అమరవీరుల స్థూపం వద్దకి కొత్తగూడెం జర్నలిస్టులు చేరుకొని టెర్రరిజాన్ని అంతమొందించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాశ్మీర్ లో టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడం హేయమైన చర్య అని అన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో మోటమర్రి రామకృష్ణ, డి.వెంకటేశ్వరరావు, వట్టి కొండ రవికుమార్, జోగా తారక రామారావు, కల్లోజు శ్రీనివాస్, కొట్టే శివ శంకర్, వాసాల చంద్రశేఖర్, రాగళ్ల ప్రవీణ్ కుమార్, కేదారేశ్వర్,ఆధాబ్ శ్రీనివాస్, రాందాస్ నాయక్, బాబన్న, వీరు, లక్ష్మణ్, కవటం శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.



# గ్రామ పాలన అధికారుల నియామకంతో భూసమస్యలకు సత్వర పరిష్కారం

### - నర్సాపూర్ (జి) భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి(సాయన్న) ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక): జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు విస్తృతంగా కొనసాగుతున్నాయి. గురువారం నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజలకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలు సులువుగా పరిష్కరించేందుకు వీలుగా నూతన భూభారతి చట్టం రూపొందించబడిందని తెలిపారు. గ్రామాల్లో గ్రామ పాలన అధికారులను నియమించడం ద్వారా, ప్రజల భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. ఎంతోమంది అనుభవజ్ఞులైన అధికారులు, భూ చట్టాల నిపుణులు, న్యాయ నిపుణులు రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తెలుసుకొని, ఎన్నో రాష్ట్రాల భూ చట్టాలను పరిశీలించిన తర్వాత సమగ్ర భూభారతి చట్టాన్ని రూపొందించారని తెలిపారు. నూతన భూ భారతి చట్టం అమలుతో తహసీల్దార్ స్థాయిలోనే ఎన్నో భూ సమస్యలు పరిష్కారం అవుతాయి అని అన్నారు. అన్ని భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి నిర్ణీత గడువును విధించారని తెలిపారు. సాదా బైనామా ప్రక్రియ తిరిగి వినియోగంలోకి రాబోతుందని అన్నారు. భవిష్యత్తులో ఎటువంటి భూ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకై రైతుల పట్టాదారు పాసుపుస్తకం లో



వారి భూములకు సంబంధించి వివరాలను మ్యాపింగ్ రూపంలో పొందుపరుస్తారన్నారు. ఈ సమావేశంలో భాగంగా రైతుల ఎదుర్కొంటున్న పలు భూ సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూభారతి చట్టం ద్వారా అన్ని భూ సమస్యల పరిష్కారం లభిస్తుందని వారికి హామీ ఇచ్చారు. ఈ భూభారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో పుష్పలత, మండల ప్రత్యేక అధికారి అంజి ప్రసాద్, రైతులు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం మీ అందరికీ అనుగుణంగా ఉండే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చింది

### -ధరణిలో తప్పుపడ్డ పేర్లు సరి చేసే ప్రయత్నం చేసిన కాలేదు- ఈ భూభారతి చట్టంలో రికార్డులను సవరణ చేయడానికి వీలుంది: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

వెల్దుర్తి, ఏప్రిల్ 24, (తెలంగాణ పత్రిక): వెల్దుర్తి మండల కేంద్రం రైతు వేదికలో కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం భూ భారతి – 2025 పై రైతు అవగాహన సదస్సు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమావేశంలో పాల్గొన్న గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ కృష్ణ రైతులు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు భూభారతి చట్టంపై కళా ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్రముఖ్యమంత్రివర్యులు భూ భారతి చట్టంపై సందేశం రైతులకు వినిపించారు. భూ భారతి పై రైతు అవగాహన సదస్సు లో భాగంగా రైతులకు భూ సమస్యలు సందేహాల పై అనుమానాలను నివృత్తి చేసిన అధికారులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం మీ అందరికీ అనుకూలంగా ఉండే భూ భారతి తీసుకొచ్చింది ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సు నిర్వహిస్తుంది రెవెన్యూ శాఖ పక్షాన గతంలో ఉన్న ధరణి ద్వారాఎలా నష్టం జరిగిందో ఇప్పుడు కొత్తగా భూ భారతి చట్టాని తీసుకొచ్చింది భూ భారతి చట్టంలో రికార్డుల్లో సవరణ చేయడానికి ఆప్షన్ ఉంది ప్రజా వాణి లో ధరణి లో తప్పు పడిన పేర్లు తొలగించే ప్రయత్నం చేసిన కాలేదు.. ఇప్పుడు తప్పుగా వచ్చిన రికార్డులు ఉన్న పేరు ఇద్దరిని పిలిచి నెల రోజుల్లో సమస్య పరిష్కారం చేయవచ్చు భూమి అంటేనే ఆత్మగౌరవం అలాంటి భూమి వివాదాల్లో ఉ ండడం తదితర అంశాల పరిష్కారానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. మ్యుటేషన్ ,రిజిస్ట్రేషన్ , ఫోర్జరీ , కబ్జా లాంటివి తహశీల్దార్, ఆర్డీవో,కలెక్టర్ స్థాయిలో అయిపోతుందని తెలిపారు. భూ రికార్డుల్లో ఎవరి పేరు ఉంది.. ప్రభుత్వ భూమి గా ఎలా మారింది,అసైన్డ్ భూమి గా ఎలా మారింది అనే



దానిపై ఈ చట్టంలో అన్ని రికార్డులు పహాని తదితర కాపీలు తీసుకోవచ్చు అని సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి వ్యవసాయ అధికారి ఝాన్సీ సొసైటీ చైర్మన్ అనంతరెడ్డి జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ రాష్ట్ర ఫిషర్మెంట్ కార్యదర్శి తలారి మల్లేశం మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి తోట నరసింహులు నంబూద్రి గుప్తా వివిధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు

# బోయిన్ పల్లి బాపూజీనగర్ కట్టెల దుకాణంలో అగ్నిప్రమాదం

### మంటల వలన మూడు లక్షల వరకు నష్టం

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 24 తెలంగాణ పత్రిక : కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయిన్ పల్లి బాపూజీ నగర్ బస్తీలోని పోచమ్మ టెంపుల్ పక్కనున్న కట్టెల దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీపం మూలంగానే కట్టెలకు మంటలు అంటుకున్న స్థానికులు తెలియజేశారు. మంటలు ఎగసిపడటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దీన్నిగమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో తక్షణమే అక్కడికి చేరుకున్నరెండు ఫైరింజన్లు మంటలను ఆర్పివేశాయి. ఎలాంటి ప్రాణనష్టం లేకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా కట్టెల దుకాణం యాజమాని జె. మోహన్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలు పాటు కట్టెల దుకాణం



నిర్వహిస్తున్నాను అన్ని జె. మోహన్ తెలియజేస్తూ,మంటల వలన రూ. 3 లక్షల వరకు నష్టం జరిగిందని తెలియజేశారు..

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం గా చేపట్టాలి

### ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 24 కొనుగోలు కేంద్రాలలో రైతులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలి. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లర్ల కు తరలించాలి. మోత్కూరు మండలంలోని పాటిమాట్ల గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంను గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా సందర్శించారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తేవాలన్నారు. రైతులు తెచ్చిన ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా మాయిశ్చర్ మీటర్ ద్వారా పరిశీలించారు. రైతులను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. కొనుగోళ్ల నిర్వహణ ను సజావుగా నిర్వహిస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ప్రశ్నించారు. తేమ శాతాన్ని పరిశీలిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తెచ్చుకొని విక్రయించుకోవాలన్నారు. వేసవికాలంలో నీడకు టెంట్ వేయించాలని, త్రాగునీరు ఏర్పాటు చేయాలని, వడదెబ్బ తగలకుండా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్ లను అందుబాటులో ఉ ంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చిన వెంటనే అధికారుల దృష్టికి తేవాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలను సిబ్బంది రికార్డులలో నమోదు చేస్తూ తేమశాతం వచ్చే వరకు రోజువారీగా రైతుకు తెలియ పరచాలన్నారు. రైతును అప్రమత్త పరుస్తూ ఎప్పటికప్పుడు తేమశతాన్ని పరిశీలిస్తూ తేమ శాతం రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రిజిస్టర్ లో నమోదు చేసి ట్యాబ్ ఎంట్రీలు చేయాలన్నారు. కలెక్టరు వెంట ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు, ఓటములను

# క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలి

### దంతెలబోర క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన. రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్. కొత్వాల శ్రీనివాసరావు





కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండలం పరిధిలోని దంతెలబోర గ్రామంలో నాలుగు మండలాల స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారులి. గత 20 రోజులుగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా,దంతెలబోర యూత్ ఆధ్వర్యంలో, నిర్వహించిన క్రికెట్ పోటీలలో,పాల్వంచ, బూర్గంపాడు, ములకలపల్లి, కుక్కునూరు మండలాల క్రికెట్ క్రీడాకారులులి పాల్గొన్నారు. చివరి రోజు గురువారం ఫైనల్ పోటీలను,కొత్వాల, ప్రారంభించారు. అనంతరం మొదటి బహుమతి గెలుచుకున్న బూర్గంపాడు మండలం జట్టుకు 25 వేల రూపాయల నగదు, రెండవ బహుమతి గెలుచుకున్న ములకలపల్లి మండలం జట్టుకు 15 వేల రూపాయల నగదులి తోపాటు షీల్డులను,కొత్వాల, బహుకరించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు అందుతాయని, గ్రామా స్థాయి నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని అన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభతో గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దంతెలబోర యూత్ నాయకులు పోలెబోయిన నాగరాజు, పోలెబోయిన కిరణ్, కొండబోయిన సతీష్, సొసైటీ, పెద్దమ్మతల్లి పాలకవర్గం డైరెక్టర్లు చౌగాని పాపారావు, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, తదితరులుహాపాల్గొన్నారు.

# మేడే కార్యక్రమాలను జయప్రదం చెయ్యాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్

సూర్యాపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక):మే1న జరిగే మేడే కార్యక్రమాలను జయప్రదం చెయ్యాలి మరియు మే 6న సూర్యాపేట జిల్లాలో జరిగే ఆల్ ట్రేడ్ యూనియన్ల సదస్సును విజయవంతం చేయాలి ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ గురువారం హుజుర్ నగర్ పట్టణంలో స్థానిక ఇందిరా భవన్ లో నియోజకవర్గ వర్గ ఐ ఎన్ టి యు సి కౌన్సిల్ సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య అధ్యక్షతన జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అలాగే హుజుర్ నగర్ నియోజకవర్గంలో మేడే కార్యక్రమాలను విజయవంతం చేయాలని మరియు మే 6న సూర్యాపేట జిల్లాలో జరిగే ఆల్ ట్రేడ్ యూనియన్ సదస్సును ఐ ఎన్ టి యు సి అనుబంధ కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు మేడే నాడు ఎలా వ్యవహరించాలి అనే అంశంపై కార్మిక సంఘాల నాయకులకు దశ దిశ నిర్దేశం చెశారు.. కార్మికుల పండుగ రోజున గౌరవ మంత్రివర్యులు కెప్టెన్ శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్మిక జెండాను ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో.......... పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్. కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు శివారెడ్డి. ట్రేడ్ యూనియన్ సీనియర్ నాయకులు మేకల నాగేశ్వరరావు. ఐ ఎన్ టి యు సి నాయకులు అమర్నాథ్ రెడ్డి. మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి. పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్. మాజీ జడ్పీటీసీ గల్ల వేంకటేశ్వర్లు. మాజీ కౌన్సిలర్ బెల్లంకొండ శ్రీనివాస్. రైస్ మీల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య. పట్టణ ప్రధాన కార్యదర్శి యడవెల్లి వీరబాబు.. నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి. మండల అధ్యక్షురాలు గడ్డం వెంకటమ్మ. లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు గోపి.. గరిడేపల్లి మండల అధ్యక్షులు వల్లపుదాసు రాజు.. నియోజకవర్గ ఉపాధ్యక్షులు కోనుగంటి వెంకటరెడ్డి.. ఐ ఎన్ టి యు సి నాయకులు కత్తుల రవీందర్. రాము. ఉద్దండు. సోమగాని బాలక్రిష్ణ. తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం


### - తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 22 భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం. ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరగాలనే ధృడ సంకల్పంతో ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు. గురువారం మోత్కూరు మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. భూభారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ...ప్రతి రైతుకు ఇక పై భూ సమస్య ఉ ండదని, రాష్ట్ర ప్రభుత్వం భూభారతి ప్రవేశ పెట్టిందని (ఆరో ఓ ఆర్ చట్టం తో) భూ సమస్య పరిష్కారం అవుతుందని,ధరణిలో పరిష్కారం కానీ సమస్యలన్నీ భూభారతిలో అప్పిలు వ్యవస్థ ఉన్నందున పరిష్కారం అవుతాయన్నారు. భూ రక్షణ కొరకు ప్రభుత్వం సర్వే నెంబర్ తో పాటు హద్దులతో మ్యాప్ ను రూపొందించి పాస్ బుక్ లో ఉంచుతామన్నారు. భూ కబ్జాలు, ఆక్రమణలు ఇక పై జరగవని,భూమికి మరింత భద్రత లభించనున్నదన్నారు. భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని, చట్టం అమలు పరిచేందుకు తహసీల్దార్ లు రెవెన్యూ సిబ్బందితో గ్రామాలకు వస్తారని, దరఖాస్తు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ...ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని, నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు .ఇప్పుడు భూభారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని,భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని,రెవెన్యూ శాఖ సిబ్బంది గ్రామాలలో భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని,లేని పక్షంలో ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చునని, అప్పటికీ పరిష్కారం కాకపోతే కలెక్టర్ ను కలవాల్సి ఉంటుందన్నారు. సమస్య జటిలం అయితే ఆపై ట్రిబ్యునల్ పరిష్కరిస్తుందన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా,సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ, కంప్యూటరీకరణ చేస్తామని,భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్రపరుస్తామన్నారు. భూ సమస్యలు ఇకపై ఉ ండవన్నారు. అనంతరం పోచంపల్లి మండల కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతరావు భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు కృష్ణ రెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

# డా సిద్దం ఉజ్వల్ రెడ్డి సొంత నిధులతో బోర్ ఏర్పాటు



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 24( తెలంగాణ పత్రిక)డ్రైవర్స్ కాలనీలో నీటి సమస్యను స్థానిక ప్రజలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం. ఉ జ్వల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి బోర్ వేయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో గురువారం కొబ్బరికాయ కొట్టి బోర్ తవ్వకాన్ని ప్రారంభించారు ప్రజలు నీటితో కష్టాలు పడకుండా ఉండేందుకు బోర్ డ్రిల్ చేయిండం పట్ల స్థానిక ప్రజలు హర్షవ్యక్తం చేస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డా??ఉజ్వల్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ భీమయ్య,పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ళ. శ్రీకాంత్ రెడ్డి,యూత్ అసెంబ్లీ అధ్యక్షుడు పి. నాగిరెడ్డి,అశ్విన్ పాటిల్, ప్రతాప్ రెడ్డి,రంగా అరుణ్ కుమార్,యూత్ కాంగ్రెస్ న్యాల్కల్ మండల అధ్యక్షుడు జి. కిరణ్ కుమార్ గౌడ్,సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. జగదీశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అసెంబ్లీ అధ్యక్షుడు జమిలాలోద్దిన్, మైనార్టీ సెల్ టౌన్ అధ్యక్షుడు జావిద్ బి. మల్లికార్జున్అక్బర్ హర్షద్ పటేల్ ముస్తఫా నిజాం బర్కత్ మరియు డ్రైవర్స్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు

# అనుమతి లేకుండా బోర్ వేస్తే కఠిన చర్యలు తప్పవు

## ఉప్పల్ ఎమ్మార్వో టీ.వాణి రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 24 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ మండల పరిధిలోని తాసిల్దార్ అనుమతి లేకుండా బోర్ వెయ్యొద్దు,అనుమతి లేకుండా వేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మార్వో టి,వాణిరెడ్డి మండల ప్రజలకు తెలిపారు.గురువారం మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ మండల పరిధిలోని మల్లాపూర్ లోని వెంకటరమణ కాలనీలో అనుమతి లేకుండా బోరు వేస్తున్న బోర్ వెల్స్ ను ఉప్పల్ ఎమ్మార్వో టి,వాణిరెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఉప్పల్ ఆర్,ఐ పి,సామ్సన్ పాల్,జూనియర్ అసిస్టెంట్ పి,వెంకన్నలు సీజ్ చేశారు,అనంతరం రూ,20వేలు జరిమానా వేశారు,ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...అనుమతి తీసుకొని బోర్ వేసుకోవాలని వారు సూచించారు,అనుమతి లేకుండా బోర్ వేస్తే కఠిన చర్యలు తప్పవు అని వారు హెచ్చరించారు,

# ఇటీవల మరణించిన టిఆర్ఎస్ కుటుంబ సభ్యులను చింత సాయినాథ్ పరామర్శించారు





సంగారెడ్డి 24 ఏప్రిల్ (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. గంగారం గ్రామంలో ఇటీవల మరణించిన టిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు కొండాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు కడమంచి యాదగిరి తండ్రి ఉషా నాయక్, మృతి చెందడంతో వారి కుటుంబాన్ని చింత సాయినాథ్ పరామర్శించారు. గంగారం రామానుజన్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అన్న కొడుకు సంతోష పిడుగు ప్రమాదంతో చనిపోవడంతో వారి కుటుంబాన్ని చింత సాయినాథ్ పరామర్శించారు. మృతికి గలకారణాలను అడిగి తెలుసుకున్నారు, బాధిత కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి అండగా ఉంటామని చింత సాయినాథ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రుక్మద్దీన్, మండల పార్టీ అధ్యక్షులు విట్టల్, నాగయ్య, నర్సింలు, ప్రభు గౌడ్, అంజిరెడ్డి, రవీందర్ గౌడ్, ప్రభువు మాజీ ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలి

## రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని రాహుల్ గాంధీ నగర్ లో, గురువారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ లో,కొత్వాల,మహిళా సోదరీమణులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ మహిళలు కష్టించే తత్త్వం మరెవ్వరికీ సాధ్యం కాదన్నారు. అన్నీ వర్గాల ప్రజలు మహిళలకు సంపూర్ణ మద్దతు, సహకారం అందించి సమాజ అభివృద్ధికి తోడ్పాటునివ్వాలని, కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో,రిటైర్డ్ ఏ డి ఈ వై,వెంకటేశ్వర్లు, వేణు, గజ్జి శ్రీను, రాంబాబు, నర్సింహారావు, శ్రీలత, మహిళలుపాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడులకు నిరసనగా జహీరాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళనాగిరెడ్డి ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 24( తెలంగాణ పత్రిక) కాశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులకు నిరసనగా బుధవారం రోజున యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ నాగిరెడ్డి గారీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి,ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చెయ్యడం జరిగింది అనంతరం ఉగ్రవాదుల దాడులలో 26 మంది మృతి చెందిన వారికి నివాళులు అర్పించడం జరిగింది ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ విభాగం రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి,సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వసీం నరేష్ బబ్లూ జిల్లా ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ రెడ్డి,మల్లికార్జున్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముజామిల్ సుభాష్ యాదవ్ సునీల్ కుమార్ జహీరాబాద్ అసెంబ్లీ కమిటీ ప్రధాన కార్యదర్శులు మోహీన్ యువజన కాంగ్రెస్ విభాగం రాష్ట్ర జిల్లా అసెంబ్లీ మిత్రులు అధిక సంఖ్యలో హాజరయ్యారు



# వక్ఫ్ సవరణ చట్టం తో పేద మధ్యతరగతి ముస్లిం సమాజానికి ఎంతో మేలు...

## - వక్ఫ్ ఆస్తులను, సొమ్మును ఇన్నేళ్లు అనుభవించిన వాళ్లకే సవరణ చట్టం మింగుడు పడడం లేదు... బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి...



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24:వక్ఫ్ నిబంధనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడానికి, పేద మధ్యతరగతి ముస్లింల ప్రయోజనాలు, సంక్షేమం అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణ లు చేపట్టిందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం రోజున కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయంలో వక్ఫ్ చట్ట సవరణ – 2025 జన జాగరణ అభియాన్ కరీంనగర్ జిల్లా కార్యశాల ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా వక్తగా హాజరైన బిజెపి ఆయన మాట్లాడుతూ వక్ఫ్ అనేది ఇస్లామిక్ చట్ట ప్రకారం ఇవ్వబడిన తిరిగి ఇవ్వలేని దాతృత్వ నిధి అన్నారు. భారతదేశంలో 1996 నుండి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. 2018 కేంద్రీయ వక్ఫ్ పరిషత్ నివేదిక ప్రకారం భారత్లో 10 లక్షల కోట్లకు పైగా అంచనా విలువ కలిగిన ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్ కు ఆస్తులు ఉన్నాయని తెలిపారు. అయితే వక్ఫ్ యొక్క పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి , బోర్డులో ఎవరు ఎవరికి జవాబు దారి గా ఉండడం లేదని , ఆ కారణం చేతనే మోడీ ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్ఫ్(సవరణ) చట్టం–2025ను ప్రవేశపెట్టిందన్నారు. ప్రధానంగా వక్ఫ్ పెద్ద మొత్తంలో ఆస్తులు కలిగి ఉన్న ముస్లిం సమాజ ప్రయోజనాలు ,సంక్షేమం అభివృద్ధి కోసం వక్ఫ్ పనిచేసిన దాఖలాలు ఏమీ లేవని, ముస్లిం సమాజాన్ని దోచుకుందని ఆరోపించారు. ముస్లిం ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన వక్ఫ్ భారత్లో అన్నింటికన్నా పెద్ద స్కామ్ గా తయారైందన్నారు. లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఉన్న వక్ఫ్ ముస్లిం సమాజ సంక్షేమ, అభివృద్ధి కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. ఈరోజుకి 31 శాతం ముస్లింలు దారిద్ర్యరేఖకు దిగువనే జీవితాలను గడుపుతున్నారని , వారికి చేయూతనివ్వాలనే ఆలోచన వక్ఫ్ ఏనాడూ చేయలేదన్నారు. ప్రధానంగా వక్ఫ్ భూములలో షాపింగ్ మాల్స్, హోటల్లు, వ్యాపార భవనాలు విలసిల్లుతున్నాయి కానీ పేద ముస్లింలకి ఇప్పటికీ ఏ విధమైన ప్రయోజనం చేకూరలేదన్నారు. 80 శాతం వక్ఫ్ భూములు అవినీతి, అక్రమ కబ్జాలకు గురయ్యాని పేర్కొన్నారు. ముస్లిం వర్గాల సేవ కోసం ఉద్దేశించిన వక్ఫ్ భూమి కొంతమంది వ్యక్తులకు రియల్ ఎస్టేట్ వ్యాపార సామ్రాజ్యంగా మారిందన్నారు.2018 లో కేంద్ర వక్ఫ్ పరిషత్ వెలువరించిన నివేదికలో వక్ఫ్ బోర్డులో ఏలాంటి పారదర్శకత లేదని, అవినీతి పతాకాస్థాయిలో ఉందని పేర్కొన్న విషయాన్ని ఆయనఈ సందర్భంగా గుర్తు చేశారు.2006 సచార్ కమిటీ నివేదిక ప్రకారం విద్య, ఉద్యోగం, ప్రభుత్వ సేవల పరంగా ముస్లింల పరిస్థితి దళితుల కన్నా అధ్వాన స్థితిలో ఉందని , ఈ పరిస్థితిని మెరుగుపరచకపోతే ఎవరి సంక్షేమం కోసం చట్టం తయారు చేయబడిందో ఆ చట్టం ద్వారానే దోపిడి గురయ్యే అవకాశం ఉందన్నారు.వక్ఫ్ స్కాలర్షిప్ నిధులు నకిలీ లబ్ధిదారుల పేరుతో దోపిడీకి గురయ్యాయని , దీంతో అసలైన పేద ముస్లిం విద్యార్థులు చదువుకునే అవకాశం కోల్పోయారని తెలిపారు. ప్రస్తుతం 70 శాతం వక్ఫ్ ఆస్తులు ఆక్రమణలకు గురయ్యాయని, మిగిలిన ఆస్తులు ,మాల్స్, హోటల్లు, పరిశ్రమలకు నామమాత్రపు లీజుకు కట్టబెట్టారన్నారు. గత వక్ఫ్ బోర్డులో ఉన్న లోపాలను సరి చేస్తూ మోడీ ప్రభుత్వం చట్టంలో సవరణలు చేపట్టిందన్నారు. అయితే ఇన్నాళ్లు వక్ఫ్ ఆస్తులను దోచుకున్నోళ్లకు, సొమ్మును అనుభవించిన కొంతమందికి సవరణ చట్టం మింగుడు పడడం లేదని తెలిపారు. వక్ఫ్ సవరణ చట్టం పేద ముస్లిం సమాజ ప్రయోజనాలు సంక్షేమ అభివృద్ధి కోసమేననే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి, మోడీ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయనకోరారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముస్లింల ప్రయోజనాలు సంక్షేమం అభివృద్ధి కోసం ఏనాడూ ఆలోచన చేయని ఓవైసీ , నేడు వక్ఫ్ సవరణ చట్టంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఓవైసీ ముస్లిం సమాజాన్ని పక్కదారి పట్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.ఇట్టి ప్రోగ్రాంలో మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి రాష్ట్ర మహిళా నాయకురాలు సుంకర మౌనిక , నిర్మల దేవి , మాజీ డిప్యూటీ మేయర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, కోమల ఆంజనేయులు , కన్నబోయిన ఓదెలు, వాసాల రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, సాయిని మల్లేశం, మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ పాల్గొన్నారు.

# పెండింగ్ సాదా బైనామాలకు భూ భారతితో పరిష్కారం

## గంభీరావుపేట రైతు వేదికలో భూ భారతి చట్టం అవగాహన

### హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ




గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ –24 పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులు నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతితో పరిష్కారం అవుతాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద గురువారం నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు వివరించారు అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ పిఓటి ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని వెల్లడించారు రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్‌హా చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.హౌ ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, తహసీల్దార్ మారుతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉగ్రవాద దాడులకు నిరసనగా న్యాయవాదుల ర్యాలీ



హుజురాబాద్ ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక)జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గంలో ఇటీవల ఉగ్రవాదులు చేసిన హింసాత్మక దాడిని నిరసిస్తూ, కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజ్ నేతృత్వంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నల్ల బ్యాడ్జీలు ధరించి జిల్లా కోర్టు నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలతో ర్యాలీగా వెళ్లారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, పర్యాటకులపై జరిగిన ఈ దాడి దేశ ప్రతిష్టను దిగజార్చే చర్యగా ఉందని, భిన్నత్వంలో ఏకత్వంతో జీవించే భారతీయ ప్రజల మధ్య సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నమని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కుమార్, సభ్యులు బాస సత్యనారాయణ, కొరివి వేణుగోపాల్, పాక సజన్ కుమార్, కుసుంబ కృష్ణ రావు, కోమల ఆంజనేయులు,కల్లెపెల్లి లక్ష్మయ్య, చిలువేరు విక్రమ్ ,హర్జిత్ సింగ్, గోపాల్ రెడ్డి, ప్రభాకర్, రాజేశ్వర్ రావు, బేతి మహేందర్ రెడ్డి, శ్రావణ్, జి. శ్రీనివాస్, కిరణ్ కుమార్, రమేశ్ , గణేశ్,గంగాధర్, నరసింహారెడ్డి , శ్రీనివాస్ లతో పాటు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

## రాష్ట్ర ర్యాంకులు సాధించిన మైనార్టీ గురుకుల విద్యార్థులను అభినందించిన ప్రభుత్వ విప్.

వేములవాడ,ఏప్రిల్,24, తెలంగాణ పత్రిక. :విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో వేములవాడ లోని మైనార్టీ గురుకుల పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థులు హేమంత్ వోకేషనల్ ఏంఎల్టీ మొదటి సంవత్సరంలో 496 మార్కులతో రాష్ట్ర మొదటి ర్యాంకు ఆదిల్ షరీఫ్ ఎల్ఎండిటి లో 500 కు గాను 483 తో రాష్ట్ర రెండవ ర్యాంకు, ద్వితీయ సంవత్సరంలో 900 మార్కులకు పైగా సాధించిన 16 మంది విద్యార్థులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శాలువాతో సత్కరించి అభినందించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మొదటి,రెండవ ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు. ప్రజా ప్రభుత్వంలో విద్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.ఇందులో భాగంగా రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం, ఐటిఐలు, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి



విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని పేర్కొన్నారు.విద్యార్థులు రానున్న రోజుల్లో తమపై చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు నమ్మకాన్ని వమ్ము చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, లెక్చరర్స్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# వేసవి సెలవుల దృష్ట్యా పిల్లల పట్ల తల్లి తండ్రులు అప్రమత్తంగా ఉండాలి

## -మొగుళ్ళపల్లి ఎస్ఐ బి అశోక్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,24(తెలంగాణ పత్రిక):వేసవి సెలవుల దృష్ట్యా పిల్లలపై తల్లిండ్రులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని మొగుళ్ళపల్లి ఎస్ఐ బి అశోక్ తల్లిదండ్రులకు సూచించారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో విపరీతంగా వడగాలులు వీస్తూ..ఎండలు కొడుతున్నందున పిల్లలను ఎండలో తిరగనివ్వకుండా చూడాలన్నారు. లేకుంటే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందన్నారు. అలాగే పిల్లలు స్నేహితులతో కాకుండా తల్లిదండ్రుల సమక్షంలోనే ఈత నేర్చుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. స్నేహితులతో మాత్రం ఈతకు పంపిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. ద్విచక్ర వాహనాలను మాత్రం పిల్లలకు ఇవ్వద్దని, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. వేసవి సెలవులు ఆనందంగా గడపాలంటే పిల్లలను తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత డా ""వనజీవి జానకి రామయ్య మృతి తీరని లోటు



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక ) ఉమ్మడి ఖమ్మం జిల్లా. దశదినకర్మల పాల్గొని మాట్లాడుతూ. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేశారని,, వారి జీవితము భావితరాలకు ఆదర్శప్రాయమని ఎక్కువ చదువు లేకపోయినా ఎంతో ముందు చూపుతో ఔషధ మొక్కలను ,,పూల మొక్కలను,, పండ్ల మొక్కలను, వృక్షాలను, నాటి ఖమ్మం ,,భద్రాద్రి జిల్లాలలో ,, రోడ్ల వెంట నీడమిస్తూ చల్లదనంతో బాటసారులకు సేద తీరుస్తున్నాయని,,, వారు పడ్డ కష్టానికి పద్మశ్రీ ఇచ్చి వారిని గౌరవించి భారత ప్రభుత్వం సముచిత స్థానం కల్పించారని అతనిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని వారి దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల ఉషారాణి ప్రధాన కార్యదర్శి దయానంద్, ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేష్,, వారి విగ్రహ రూప కర్త గోవర్ధన్ ,, రాష్ట్ర నాయకులు,రాచకొండ కృష్ణ య్య ,,రాజ లింగు , నాగపురి,, వీరేశం,, జనార్ధన్ జిల్లా నాయకులు , ఉపేందర్, బిక్షమయ్య, రేణిగుంట రవిచంద్ర,, మల్లెల లక్ష్మీపతి, దరిపల్లి ప్రవీణ్, కిరణ్ వీరబాబు, వీరశేఖర్,, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి దివాస్ సందర్భంగా గ్రామ సభలు



ఊరుకొండ ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో గురువారం రోజు పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి దివాస్ సందర్భంగా మండలంలో ఉన్న 16 గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు, ఉపాధిహామీ పథకం ద్వారా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతున్నాయనే వివరాలను గ్రామసభల యందు తెలియజేయడం జరిగింది. ఇప్పపహాడ్ గ్రామసభలో ఎంపీడీఓ కృష్ణయ్య తో పాటు, ఎంపీఓ ఏపీఓ పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం గ్రామంలో పర్యటించి పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించుటకు పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ సందర్భనలో లక్ష్మణ్ ఎంపీఓ,నర్సింహా ఏపీఓ,పద్మ పంచాయతీ కార్యదర్శి పాల్గొనడం జరిగింది.

# స్టేట్ రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థికి ఎమ్మెల్యే మాణిక్ రావు సన్మానం

జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 24( తెలంగాణ పత్రిక ) జహీరాబాద్ మండల పరధిలోని శేఖాపూర్ గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ – హుమెర గారి కుమారుడు షేక్ అద్నాన్ సమీఇటీవలే విడుదలిన ఇంటర్మీడియట్ ప్రధమ సంవత్సరం పరీక్ష ఫలితాలలో ఎంపీసీ ది 470 మార్కులకు 467 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంక్సాధించిన సందర్భంగా సన్మానం చేసి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మాజి సర్పంచ్ చిన్న రెడ్డి యువ నాయకులు మిథున్ రాజ్ గ్యాస్ తదితరులు



## ఇంటర్ ఫలితాల్లో భద్రాద్రి జిల్లాలో ఒకటవ ర్యాంకు. రాష్ట్రవ్యాప్తంగా మూడవ ర్యాంక్ సాధించిన నిరుపేద విద్యార్థిని . పెంబుల సౌమ్య.



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ములకలపల్లి మండల కేంద్రంలోని.మూకమామిడి గ్రామనికి చెందిన పెంబుల రాంబాబు-సమ్మక్క దంపతుల కుమార్తె సౌమ్య ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఒకేషనల్, ఎం పి హెచ్ డబ్ల్యు. గ్రూప్ లో మన భద్రాద్రి జిల్లాలోనే మొదటి ర్యాంకు,రాష్ట్ర వ్యాప్తంగా 3 వ ర్యాంకు సాధించి సంచలనం సృష్టించింది.నిరుపేద కుటుంబంలో పుట్టిన ఈ అమ్మాయి కి స్థానిక బీఆర్ఎస్ యూత్ నాయకులు పొడియం ప్రేమ్ కుమార్,మెచ్చ నాగేశ్వరరావు,రింగు బాలకృష్ణ,బచ్చుల సురేష్ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.సౌమ్య కి ముమ్ముందు కూడా ఇలానే మంచి ర్యాంకు లు సాధించి,ఊరికి మంచి పేరు తేవాలని తెలియపరిచారు.అలాగే పై చదువుల కోసం తమ వంతుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు%ౌ%ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన సందీప్ కుమార్ ఝు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ -24రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అన్ లోడింగ్ చేయాలని సూచించారు. హమాలీలకు త్రాగునీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు మండలంలోని ముస్తాఫానగర్, దేశాయిపేట గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తనిఖీ చేశారు. ప్రతీ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలింపు నిమిత్తం రెండు వాహనాలు కేటాయించామని తెలిపారు.జిల్లాలో ధాన్యం తరలించడానికి వాహనాల కొరత లేదని రైతులు ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు.రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించాలని ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం సాయంత్రం వేళల్లో హమాలీలు పని చేయాలని పేర్కొన్నారు

## పెద్దమ్మ అడవిలో మూగజీవాలకు అరటి పళ్ళు మంచినీటి సేవలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పెద్దమ్మ అటవీ ప్రాంతంలో భగవాన్ శ్రీసత్య సాయిబాబా వారి ఆరాధన దినోత్సవం సందర్భంగా గురువారం రోజున బొప్పాపూర్ గోల్లపల్లి సత్య సేవా సమితి ఆధ్వర్యంలో పెద్దమ్మ అడవిలో ఉన్న మూగజీవాలకు అరటి పళ్ళు మంచినీటి సేవలు అందించారు ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి కన్వీనర్ కూర రవి సభ్యులు కొండ రమేష్ బాబు బిక్షపతి శ్రీనివాస్ దేవేందర్ హర్షవర్ధన్ దేవేంద్ర స్పందన విజయ స్వరూప స్వప్న తదితరులు పాల్గొన్నారు

## పెహల్గామ్ దాడికి నిరసనగా గాంధీలో టీఎన్జీవోల బ్యాడ్జీలు ఆందోళన

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 24 తెలంగాణ పత్రిక : జమ్ము కాశ్మీర్ లోని పెహల్గామ్ లో హిందూ పర్యటకులపై జరిగిన ఉగ్రవాది దాడిని తీవ్రంగా ఖండిస్తూ గురువారం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో టీఎన్జీవో ఉద్యోగుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టీఎన్జీవో గాంధీ ఆసుపత్రి యూనిట్ అధ్యక్షుడు గంటా ప్రభాకర్ మాట్లాడుతూ హిందూ పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని జరిగిన ఈ దాడి దేశ భద్రతకు పెనుసవాలు విసురు తోందని, ఇలాంటి చర్యలను సమాజం మొత్తం ఖండించాలని, బాధితులకు తగిన న్యాయం చేయాలని కోరుతూ క్యాండిల్ లతో గాంధీ ఉద్యోగులు ఆస్పత్రి ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెహల్గాం మృతుల ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించి, టీఎన్జీవో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు..



# బీసీ గురుకులాల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలి

## ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేయాలి కోట శివశంకర్ డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 24 ఏప్రిల్ ( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మ జ్యోతిరావు పూలే బిసి గురుకులాల విద్యా సంస్థలలో ఔట్సోర్సింగ్ ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులందరినీ కార్పొరేషన్ గా ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి ఉత్తర ప్రత్యుత్తరాలు రాయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ హైదరాబాదు లో నేరుగా బీసీ గురుకులాల కార్యదర్శి సైదులు ఐఎఫ్ఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఔట్సోర్సింగ్ ఏజెన్సీలు చేసే అన్యాయాలు అక్రమాలు ఔట్సోర్సింగ్ యాజమాన్యాలు చేసే దందాలు అరికట్టాలని రాతపూర్వకంగా ఔట్సోర్సింగ్ ఏజెన్సీలు చేసే అక్రమాల వల్ల నిరుపేద ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కార్మికులు ఉద్యోగస్తులు అన్యాయం అయిపోతున్నారని ఔట్సోర్సింగ్ ఏజెన్సీలు సరైన సమయంలో ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన సరిగ్గా జీతాలు ఇవ్వడం లేదని వారికి ప్రతినెల ఈఎస్ఐ పిఎఫ్ కట్టడం లేదని అందుకే రాష్ట్రవ్యాప్తంగా బీసీ గురుకులల్లో అవుట్సోర్సింగ్ ఏజెన్సీలను రద్దుచేసి ఔట్సోర్సింగ్ ఏజెన్సీ కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రజలందరికీ ఉద్యోగులు అందరికీ న్యాయం చేయాలని ఆర్టీసీ లాగా ఉద్యోగస్తులందరికీ కార్పొరేషన్ కింద జీతాలు ఈఎస్ఐ పీఎఫ్ అందించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ బీసీ గురుకుల కార్యదర్శి సైదులు ఐఎఫ్ఎస్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది గురుకులాల



కార్యదర్శి సైదులు గారు వెంటనే స్పందిస్తూ మంచి ఆలోచన మంచి వినతి పత్రం మీరు అందించారు

నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇందులో ఉన్న డిమాండ్లన్నీ నెరవేర్చి గురుకులల్లో పనిచేసే ఉద్యోగస్తులు అందరికీ న్యాయం చేస్తానని బీసీ గురుకులాల కార్యదర్శి బి సైదులు ఐఎఫ్ఎస్ గారు హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా బీసీ గురుకులాల కార్యదర్శిగా మంచి మెనూ అన్ని గురుకులాల్లో ఏర్పాటు చేయాలని నాణ్యత మరియు క్వాంటిటీ క్వాలిటీ దగ్గర ఎక్కడ రాజీ పడకుండా నిరుపేద బీసీ విద్యార్థులకు మంచి భోజనంతోపాటు మంచి విద్యను అందించేలా మీరు చర్యలు తీసుకొని నేరుగా క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేసి విద్యార్థులకు ఎటువంటి సౌకర్యాలు అందుతున్నాయి ఎటువంటి భోజనం అందుతుంది అనే అంశాల పైన మీరు నేరుగా ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని కోట శివశంకర్ కోరడం జరిగింది

## పేద కుటుంబానికి న్యాయం చేయవలసిందిగా మంత్రివర్యులు తుమ్మలకు విన్నపం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 24): ఖమ్మం జిల్లాలో తుమ్మల నాగేశ్వరరావు కి ప్రజా హృదయాలలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. గత 40 సంవత్సరాల నుంచి కూడా అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా జిల్లా లోఅభివృద్ధి విషయంలో ముందుకు దూసుకుపోతుంటారు అందుకే అభివృద్ధి కి మారుపేరు తుమ్మల అనే ట్రెండ్ సెట్ చేశారు. పార్టీలకి అతీతంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లిన అక్కడ అభివృద్ధి చెందింది అంటే ఆ పక్కన శిలాఫలకంపై తప్పకుండా తుమ్మల నాగేశ్వరరావు పేరు ఉంటుంది ఖమ్మం జిల్లా అభివృద్ధి లో ఎల్లడె లా తుమ్మల ముద్ర ఉంది. ఎవరికీ సహాయం కావాలన్నా ముందుండి సమర్థవంతమైన నాయకుడిగా నిలిచారు. అందుకే తుమ్మల నాగేశ్వరరావు న్యాయం చేయవలసిందిగా విళ్ళు వేడుకుంటున్నారు. అధికారులు చేసిన తప్పిదం ఓ రైతు కుటుంబానికి శాపంగా మారింది రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక పథకాల కు శ్రీకారం చుట్టింది రైతులు ఏదైనా కారణంతో మృతి చెందితే బాధిత కుటుంబాలకు 5 లక్షల అందజేసి ఆసరాగా ఉండేందుకు రైతు బీమా పథకాన్ని అమలు చేస్తుంది ఈ క్రమంలో అధికారులు నిర్లక్ష్యం కారణంగా ఓ రైతు కుటుంబం బీమా సొమ్ముకు దూరమై తీవ్ర ఇబ్బందులు పడవలసి పడాల్సిన దుస్థితి నెలకొన్నది సత్తుపల్లి మండలం పాకాల గూడెం మలిశెట్టి సత్యనారాయణ వ్యవసాయం చేసుకుంటూ జీవితాన్ని సాఫీగా కొనసాగిస్తున్నారు కోవిడ్ 19 కరోనా బారిన పడిన సత్యనారాయణ 2021 జూన్ 1న మృతి చెందారు. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన బాధిత కుటుంబం బీమా సొమ్ము కోసం దరఖాస్తు చేసుకోగా రాదని అధికారులు చెప్పటంతో అయోమయానికి గురి అయ్యారు ఎందుకు భీమా సొమ్ము రాదని సంబంధిత అధికారులను కోరగా వేరే మహిళ రైతు ఆధార్ నెంబర్ సత్యనారాయణ పట్టాదారు పాసుబుక్ లింక్ అవ్వటంతో బీమా మంజూరు కావడం లేదని చెప్పారు. దీంతో బాధిత కుటుంబం గత ప్రభుత్వంలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను



కలసి తమ గోడును వినిపించగా స్పందించిన ఆయన వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడారు వారు హైదరాబాదులోని కమిషన్ కార్యాలయానికి వెళ్లి విజయాన్ని ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించిన ఆయన తమ చేతిలో ఏమి లేదని తేల్చి చెప్పడంతో తీవ్ర మనోవేదనకు గురి అవుతున్నారు. ఎవరో అధికారులు చేసిన తప్పిదం కారణంగా బీమా సొమ్ముకు నోచుకోకపోవడంతో ఒకపక్క ఆర్థిక ఇబ్బందులు ఏం చేయాలో తోచక ఆ బాధిత కుటుంబం దయనీయ స్థితిలో కి చేరింది రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితిలో ఉన్న ఈ బాధితుల అంశంపై ఇప్పటికే కలెక్టర్ గత ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి గారికి ఐటీ శాఖ మంత్రి కి పోస్ట్ ద్వారా వినతి పత్రాలు పంపించారు అయినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నత శ్రేణి అధికారులు స్పందించి భీమా సొమ్ము అందిన న్యాయం చేయాలని బాధ్యత కుటుంబం వేడుకుంటుంది ఈ విషయంపై ఏడిఏ వివరణ కోరగా కమిషనర్ కు నివేదించామని తెలిపారు. ఈ విషయాన్ని మళ్లీ ఒకసారి మంత్రి ప్రత్యేకంగా తీసుకొని మళ్ళీ విచారణ చేసి బాధిత కుటుంబాలకి న్యాయం చేయవలసిందిగా వేడుకుంటున్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 24): జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రదాడిని మాజీ ఎంపీ శ్రీ నామ నాగేశ్వరరావు గారు తీవ్రంగా ఖండించారు. అమాయక పర్యాటకులపై జరిగిన ఈ దారుణ ఘటన యావత్ దేశ ప్రజల్ని కలచివేసింది, విషాదంలో ముంచిందన్నారు. ఈ దాడి దేశ భద్రతపై జరిగిన దారుణమైన దాడిగా అభివర్ణించారు. పర్యాటకులపై ఇలాంటి పాశవిక చర్యలు మానవత్వానికి మచ్చలుగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారికి త్వరితంగా మెరుగైన వైద్యం అందించాలని కోరారు. దేశ భద్రతను దెబ్బతీయాలన్న ఉగ్రవాదుల కుట్రలు ఎన్నిసార్లు చేసినా, భారత ప్రజల ఐక్యతను, మన సైనిక బలాన్ని తలదన్నలేవని నామ స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై భారత్ ప్రభుత్వం కఠిన వైఖరితో అవలంబించాలని కోరుతూ... ఈ దాడికి బాధ్యులైన ఉగ్ర మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత భద్రతా బలగాలు ఎప్పటికప్పుడు దేశాన్ని కాపాడడంలో చేస్తున్న త్యాగాలను కొనియాడారు. ఇలాంటి ఘటనలు దేశ సమగ్రతకు, శాంతికి విఘాతం కలిగించాలనే ఉద్దేశంతో జరుగుతున్నాయని పేర్కొంటూ, వాటిని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.



## మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి.. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి..

### జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 24 ఏప్రిల్( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెంను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించకుండా ఉండేలా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యాసంస్థల్లో నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాల్లో డ్రగ్స్, గంజాయి వినియోగం వల్లే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు.గంజాయి వినియోగం వల్ల కలిగే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలు ద్వారా అలవాటు మానిపించాలన్నారు. చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదకద్రవ్యాలను అలవాటు పడిన పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్పోస్టుల ద్వారా నిరంతరనిగా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలన్నారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా అటవీశాఖ అధికారులు జిల్లాలో 50 శాతం పైగా అటవీ భూములు ఉన్నాయని,



అడవిని నమ్ముకుని ఉన్న ఆదివాసి గిరిజనులకు అభివృద్ధి చెందేలా ఇప్ప, కరక్కాయ, వెలగా, ఉసిరి మరియు చింత మొక్కలను విస్తృతంగా నాటేలా అవగాహన చేపట్టాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు మెడికల్ షాపుల్లో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచన విధానం, ఆలోచన శక్తి నశిస్తాయన్నారు. భావితరాలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు, రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో సికిల్ సెల్ ఎనీ మియా వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారికి రక్తం అవసరమవుతుందని, కాబట్టి పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్పి శరత్, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ కరంచంద్, ఎక్సైజ్ సీఐ జానయ్య, డ్రగ్ ఇన్స్పెక్టర్ సంపత్, కొత్తగూడెం ఆర్ టి ఓ వెంకటరమణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు వైద్య పరీక్షలు



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24: గురువారం సప్తగిరి కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని షాలిమార్ ఫంక్షన్ హాలులో హజ్ యాత్రికులకు హెల్త్ స్క్రీనింగ్, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హజ్ కు వెళ్ళు యాత్రికులు ఆరోగ్యానికి సంబంధించి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండటం కొరకు అందరూ తప్పకుండా అన్ని రకాల వ్యాక్సినేషన్ వేసుకొని పూర్తిగా హెల్త్ స్క్రీనింగ్ చేయించుకోవాలని అన్నారు. స్వయంగా హజ్ యా త్రికులకి వ్యాక్సినేషన్ కూడా చేశారు. అదేవిధంగా అందులోనే జరుగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని కూడా పరిశీలించారు. పేషెంట్లకు పంపిణీ చేస్తున్న మందులను పరిశీలించి ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపు వచ్చిన మహిళలకు వారికి అందుతున్న సేవలు సదుపాయాలు గురించి అడిగి తెలుసుకుని మహిళలందరూ ఈ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పూర్తిగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు,డి ఐ ఓ డాక్టర్ సాజిదా,పిఓఎంహెచ్ఎన్ %ఙ%డాక్టర్ సనజవేరియా,డాక్టర్ ఇమ్రాన్, డాక్టర్ సల్మా , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వెబ్ సైట్ లో ప్రైవేట్ ఆసుపత్రుల వివరాలు



సంగారెడ్డి ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. సంగారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులు, డయాగ్నస్టిక్, మరియు డెంటల్ క్లినిక్, వివరాలను కలెక్టర్ వెబ్ సైట్ లో పొందుపరచినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి గురువారంతెలిపారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 ప్రకారం వీటిని వెబ్ సైట్ లో ఉంచినట్లు తెలిపారు. ప్రైవేట్ వైద్య సంస్థలపై ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా ఆధారాలతో జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు. జిల్లాలో ఈ ప్రైవేటు వైద్య సంస్థల పని చేస్తున్నటువంటి డాక్టర్లు గాని నర్సులు గాని అందుబాటులో ఉండాలని లేనియెడల ఎవరు ఫిర్యాదు చేసిన పై అధికారుల సూచనల ప్రకారం చర్యలు తీసుకొనబడతాయని ఆమె తెలిపారు.

## రైతుల భూములకు రక్షణ కవచంలా భూ భారతి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ..





జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,24 (తెలంగాణ పత్రిక):దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం రైతులకు విశ్వాసం కల్పించే విధంగా, వారి భూములకు రక్షణ కవచంలా ఉండేలా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మొగుళ్ళపల్లి, టేకుమట్ల మండలాల్లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇతర అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. అంతకుముందు భూ భారతి చట్టం యొక్క అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి అవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వే యర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసుపుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. గ్రామ పహణి కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ధరణి వచ్చిన తరువాత పహణిలో నమోదులు జరగలేదని తెలిపారు. 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి, గత 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12-10-2020 నుండి 10-11-2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం సన్న చిన్నకారు రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డిఓ విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ ప్రకారం భూ హక్కులు జారీ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో అధికారులు, రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "నూతన ఆర్.ఓ.ఆర్ -2025"-భూభారతి'తో నిర్ణీత గడువు లోపు భూ సమస్యలు పరిష్కారం

### - పహల్గామ్ మృతులకు నివాళులు అర్పించిన సదస్సు

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 24: నిర్ణీత గడువు లోపు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం దోహదపడుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. భూమి హక్కుల రికార్డులలో ఏవైనా లోటుపాట్లు, తప్పులు ఉంటే వాటిని సవరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ నూతన ఆర్.ఓ.ఆర్ -2025 చట్టం వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. భీంగల్, వేల్పూర్ మండల కేంద్రాలలో భూభారతి చట్టంపై గురువారం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ముందుగా జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారికి ఈ సదస్సులో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్, ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ధరణి రికార్డులను భూభారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. అప్పీలు చేసుకున్న సన్న చిన్నకారు, పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీఓ



లకు దరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకునేలా భూభారతి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు.. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించుకుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించుకోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సదస్సులో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్థానిక అధికారులు, మార్కెట్ కమిటీలు, సొసైటీల చైర్మన్లు, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అన్యువల్ డే సెలబ్రేషన్స్



### - టీచర్ కవిత

చిట్యాల,(తెలంగాణ పత్రిక):అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్యువల్ డే జూన్ 2024 నుండి ఏప్రిల్ 2025 వరకు అంగన్వాడి కేంద్రంలో జరిగిన ప్రీస్కూల్ పిల్లల కార్యక్రమాలన్నీ మహిళలందరికీ వివరించారు అనంతరం అంగన్వాడి కేంద్రాల ద్వారా ఎల్కేజీ యూకేజీ నర్సరీ వరకు ఇక్కడే క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ రుచికరమైన భోజనాన్ని అందిస్తూ పిల్లలు ఆరోగ్య పరిస్థితినీ ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ బరువు ఎత్తుల ద్వారా తెలుసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా పిల్లలు ఉండుటకు ఆటలు పాటలు కథలు చెప్పుతు ప్రైమరీ పాఠశాలకు సంసిద్ధులుగా తయారు చేస్తున్నాము అని అన్నారు. ఈ నెలలో పిల్లలకి ప్రోగ్రెస్ కార్డ్స్ ఇవ్వడం ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రజిత సెక్రెటరీ అజీర , మానస .జైపాల్ , పిల్లలు.తల్లులు పెద్దలు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధి కోసం రెండు లక్షల విలువ గల సిమెంట్ విరాళంగా అందించిన బిర్లా ఏ వన్ అదానీ సంస్థ

వేములవాడ,ఏప్రిల్,24, తెలంగాణ పత్రిక. %ఎ%వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులకు గాను బిర్లా ఏ వన్ సిమెంట్ సంస్థ, అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ లో భాగమైన సందర్భంగా వారి యొక్క మొదటి సిమెంట్ లోడ్ సుమారు రూపాయలు రెండు లక్షల విలువగల సిమెంట్ బస్తాలను ఆ సంస్థ కు చెందిన అధికారులు ఈరోజు విరాళంగా అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వినోద్ , ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్

### - తీవ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించిన ఎమ్మెల్యే

ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణ ముస్లిం మైనార్టీ షాదిఖానాలో హజ్ యాత్రికులకు వాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.హజ్ యాత్రికులకు వ్యాక్సిన్ వేసిన వైద్యులుఅనంతరం పహల్గామ్ లో హిందువులపై కాల్పులను ఖండిస్తూ మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించిన ఎమ్మెల్యే,మైనార్టీ నాయకులు,అధికారులు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్రికులకు అన్ని వసతులు కల్పిస్తుంది.తీవ్ర వాద దాడులను దేశమంతా ఖండించాల్సిన అవసరం ఉంది.సెక్యులర్ దేశంలో హిందూ ముస్లిం అన్ని వర్గాల మతాల ప్రజలు అన్నదమ్ముల వలే కలిసి జీవిస్తున్నాం.కశ్మీర్ లోని పహల్గాం లో పాకిస్తాన్ ఉగ్ర మూకలు హిందువుల పై దాడి చేసి హింసాయుత వాతావరణం సృష్టించి దేశంలో అల్లర్లు జరిగేలా పన్నాగం పన్నారు.హార్స్ రైడర్ అదిల్ హుస్సేన్ షా అనే యువకుడు సైతం ప్రాణాలు కాపాడే



ప్రయత్నం లో ఉగ్ర మూకల చేతిలో చనిపోవడం చాలా బాధాకరం. ఉగ్రవాదులు దేశంలో హింసాయుత వాతావరణం సృష్టించి కాశ్మీర్ లో శాంతిని పర్యాటక రంగాన్ని దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారు.హజ్ యాత్రికులు మక్కా లో దేశం ఐకమత్యంగా ఉండాలని,చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇవ్వాలని అల్లాను ప్రార్థించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ప్రమోద్ ,ఎమ్మార్వో ఖయ్యూమ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టపల్లి ( కె )లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం తక్షణమే ఏర్పాటు చేయాలి





లక్ష్మణ చందా మండలం - నిర్మల్ జిల్లా ప్రతినిధి - ఏప్రిల్ 24 తెలంగాణ పత్రికలక్ష్మణ చందా మండలంలోనిపొట్టపల్లి గ్రామంలో రైతులు రోడ్డుపైన ధర్నాకు దిగినారు గత కొన్నేళ్లుగా తమ గ్రామానికి డిసిఎంఎస్ సెంటర్ గాని ఐకెపి సెంటర్ గాని ఇవ్వలేదని వారి పంట ధాన్యాలు అమ్ముకోవడం చాలా కష్టంగా మారిందని పలుమార్లు అధికారులకు తమ ఇబ్బందులను చెప్పిన అధికారులు పట్టించుకోలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నుండి నేటి వరకు ప్రభుత్వాలు మారిన మా రైతులకు ఇలాంటి ధాన్యం కొనుగోలు వసతులు కల్పించలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు రెండు గంటలసేపు మండుటెండలో గ్రామస్తులందరూ నిరసన వ్యక్తం చేశారు, తరువాత నిరసన వ్యక్తం చేసిన స్థలానికి లక్ష్మణ ఎస్ఐ ఎండి మాలిక్, పోలీస్ సిబ్బంది, పత్రికేయులు వెళ్ళినారు వారి యొక్క విషయం తెలుసుకొని ఎస్సై గారు ఎమ్మార్వో గారికి ఫోన్లో సమాచారం అందించారు ఎమ్మార్వో గారు అదే రోజు సాయంత్రం వరకు పొట్టపల్లి గ్రామ రైతులకు పిఎసిఎస్ లేదా ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్ ను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు సాయంత్రం వరకు గ్రామస్తులకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అనుమతి ఇప్పిస్తామని వెంటనే కొనుగోలుకు కేంద్రం ప్రారంభిస్తామని చెప్పినారు, రైతులు మాత్రం ఆగ్రహంతోనే ఉన్నారు, సాయంత్రం సమయం వరకు తమరికి సెంటర్ అనుమతి పత్రం పంపకపోతే మరల ఏదో విధంగా రోడ్డుపైన ధర్నా చేస్తామని గ్రామస్తులు తెలిపినారు.

## ది కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ బ్రాంచ్ రేచపల్లి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్ 24 ది కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ (డీ.సీ.ఎం.ఎస్) , బ్రాంచ్ రేచపల్లి , మండలం సారంగాపూర్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతి నిధులు , రైతులు , అధికారులు , ప్యాక్స్ డైరెక్టర్ ఇబ్రహీం , ఎడుమల లక్ష్మారెడ్డి , మోత్కూరి ప్రసాద్ గౌడ్ , బోడిగం తిరుపతి , ఆసాది రాజము , కర్నే నరసింహారెడ్డి , ఓడ్నాల జగన్ , బేర మహేష్ , ఎడుముల మైపాల్ రెడ్డి , దీటి మల్లేశం , సొల్లు సుదర్శన్ , మోత్కూరి రవి , పడాల బుచ్చన్న , సెంటర్ ఇన్చార్జ్ మల్లికార్జున్ , డి.సి.ఎం.ఎస్ అసిస్టెంట్ మేనేజర్ నరసయ్య , తదితరులు పాల్గొన్నారు.



## కుక్కలే కాదు.. ఇప్పుడు రంగంలోకి కోతులు కూడా..!

### - అధికారులు స్పందించి కుక్కలు, కోతుల బెడద నుంచి తమను తప్పించాలని కోరుతున్నారు.

సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్ 24పెంబట్ల కోనాపూర్ గ్రామాలలో కొంతకాలంగా కోతులు, కుక్కలు విజృంభిస్తున్నాయి.కోతులు గుంపులు, గుంపులుగా తిరుగుతున్నాయి. తలుపులు తీసి ఉంటే ఇళ్లలోకి చొరబడుతున్నాయి. దొరికిన తినుబండారాలు తీసుకుపోతున్నాయి. ఒంటరిగా ఎవరైనా ఉంటే వారిపై దాడులకు దిగుతున్నాయి. అంతేకాదు రోడ్లపైకి కూడా వెళ్తున్నాయి. వాహనాలకు అడ్డుపడుతున్నాయి. దీంతో కొంతమంది కిందపడి గాయాలపాలయ్యారు. మరికొంతమందిని విచక్షరణా రహితంగా కరిచాయి. దీంతో జనాలు బయటకు రావాలంటేనే బయపడిపోతున్నారు. అటు కుక్కులతోనే కాకుండా ఇటు కోతులతోనూ ప్రతి రోజూ నరకయాతన అనుభవిస్తున్నామని



పెంబట్ల కోనాపూర్ జనం అంటున్నారు.తోట ప్రశాంత్,గొల్లపెల్లి రాజు,తాటి మధు ,బొడ్డుపెల్లి రాజేందర్ ,చౌటపెల్లి చంద్రకిరణ్,తిరుమల విష్ణు,మైదం రమేష్, బదినేని రాము ,సిలివేర్ల శ్రీనివాస్,పోతూ శైలేష్, ఆరే మహేష్,చుక్క మహేష్,గ్రామస్థులు తదితరులు ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కలు, కోతుల బెడద నుంచి తమను తప్పించాలని కోరుతున్నారు.

## ఆత్మకూరులో లెప్రసీ అనుమానితులకు పరీక్షలు

### - పోరా మెడికల్ ఆఫీసర్ కృష్ణయ్య

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24:ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో లెప్రసి అనుమానితులకు పరీక్షలు చేశారు.వైద్యుల సూచించిన ప్రకారం పేషెంట్లకు ట్రీట్మెంట్ మందులు ఇచ్చారు ఈ సందర్భంగా పి.హెచ్. సి. హెల్త్ సూపర్వైజర్ ఏ సురేందర్ గౌడ్ పేషెంట్ల కు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆశలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు నిర్మల లలిత తదితరులు పాల్గొన్నారు



## మామడ లో కొవ్వొత్తుల ర్యాలీ...

మామడ మండలం - రిపోర్టర్- ఏప్రిల్ 24 ( తెలంగాణ పత్రిక )పహల్గాం లో జరిగిన భయానక ఉగ్రదాడిలో చనిపోయిన వారికి నివాళిగా మామడ లో బిజెపి మండల అధ్యక్షుడు బత్తుల రంజిత్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ ప్రాణాలు కోల్పోయిన వారికి సానుభూతి వ్యక్తం చేశారు ఇందులో మామడ గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాల నాయకులు మరియు గ్రామ పెద్దలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతాపరెడ్డి దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24 ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం జి.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో ప్రతాపరెడ్డి దంపతుల 25వ పెళ్లిరోజు సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ మక్తల్ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆ దంపతులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



ప్రతాపరెడ్డి దంపతులు ఐదు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన భగవంతుని కోరారు వారితోపాటు ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ మాజీ వైస్ ఎంపీపీ లు వీరేశలింగం కోటేశ్వర్ ఆరేపల్లి లక్ష్మీకాంత్ రెడ్డి యుగంధర్ రెడ్డిలతోపాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఉగ్రదాడికి నిరసనగా విధుల బహిష్కరించిన న్యాయవాదులు



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్24(తెలంగాణ పత్రిక):జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గమలో హిందూ పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగా గురువారం దుబ్బాక కోర్టు ఆవరణలోబార్ అసోసియేషన్ న్యాయ వాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దుబ్బాక బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరిపెద్ది సంజీవరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో కొన్ని సంవత్సరాలు పరిపాలించిన ఇంగ్లీష్ దేశాల వారు హిందువులను, ఏమి చేయలేదని, దేశ సంస్కృతిని కాపాడే భారతీయులను ఎవరు ఏం చేయలేరని దాడి చేసిన హిందువులపై ముష్కరుల దాడిని ఖండిస్తూ, కాశ్మీర్ లోని భారతీయులకు రక్షణ కల్పించవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. దాడి చేసిన ముష్కరులను తీవ్రంగా శిక్షించాల్సిందేనని అధ్యక్షులు మరిపెద్ది సంజీవరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జోగన్న గారి ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి చిటుకుల అశోక్, ఏజీపీ నాగరాజు రెడ్డి, మహిళ న్యాయ వాది రేణుక, భాస్కర్ రెడ్డి, మహేష్ , బై%శీ%డ్ల చంద్రం, కాస్తి శ్రీనివాస్, శ్రీరాం రామకృష్ణ ప్రభు, కూరపాటి సంతోష్, సంతోష్, చరణ్ తేజ, ప్రవీణ్ కుమార్, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దు



**- రోడ్లపై ధాన్యం పోసి ఇతరుల మరణానికి కారణం కావద్దు.**
**- తొగుట సిఐ లతీఫ్**

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్24(తెలంగాణ పత్రిక):రోడ్లపై సాధ్యమైనంతవరకు ధాన్యం పోయ్యవద్దని, గురువారం తొగుట సిఐ లతీఫ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లపై ధ్యానం పోయడం వల్ల వాహనదారులు, మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోతున్నారని, కొంతమంది గాయాలపాలవుతున్నారని అన్నారు. వ్యవసాయ భూమి వద్ద, ఇండ్ల వద్ద లేదా ఇతర ఖాళీ ప్రదేశాలలో ధాన్యం ఆరబెట్టుకోవడనికి ఏర్పాటు చేసుకోవాలి అన్నారు. వినకుండా నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్లటి కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల వాహనాలు ధాన్యం కుప్పలపైకి వెళ్లి చనిపోవడం జరుగుతుందని అన్నారు.రోడ్లపై ధాన్యం పోయవద్దని సూచించారు.

## జగ్గారెడ్డి కుమార్తె నిశ్చితార్థ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

**- సంగారెడ్డిలో కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి.**
**- డిప్యూటీ సీఎం బట్టి. మంత్రులు దామోదర రాజనర్సింహ ,కోమటిరెడ్డి, సురేఖ ఉత్తం కూడా.**
**- అతిధులకు జగ్గారెడ్డి దంపతుల ఆత్మీయ స్వాగతం.**



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. సంగారెడ్డి ఏప్రిల్ 23 సాయంత్రం టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కుమార్తె జయ రెడ్డి, గుణ చైతన్య రెడ్డిల వివాహ నిశ్చితార్థం వేడుక బుధవారం సాయంత్రం సంగారెడ్డిలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. జపాన్ పర్యటన ముగించుకుని బుధవారం రాత్రి హైదరాబాద్ వచ్చి ఆయన, నేరుగా సంగారెడ్డి లోని రాంనగర్ బస్తికి వచ్చారు. రామ్ మందిర్ లో పూజలు చేసిన అనంతరం కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. నిశ్చితార్థ వేడుకలకు స్పీకర్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండ సురేఖ, దామోదర రాజనర్సింహ, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ సురేష్ శేఖర్, రాహుల్ గాంధీ వ్యక్తిగత కార్యదర్శి జేజు, వంశీ చంద్రారెడ్డి బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. తమ కూతురు నిశ్చితార్థ వేడుకలకు వచ్చిన అతిధులకు జగ్గారెడ్డి ఆయన సతీమణి. టీజీ ఐ ఐ సి చైర్మన్ నిర్మల స్వయంగా స్వాగతం పలికారు.

# మాదకద్రవ్యాల నివారణలో యువత భాగస్వాములు కావాలి

**- మాదకద్రవ్యాల నివారణలో యువత భాగస్వాములు కావాలి**
**- ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని జీవితంలో ముందుకు సాగాలి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్మాదకద్రవ్యాల వినియోగం సమాజాన్ని హింస, అనారోగ్యం, నైతిక విలువల పతనం వంటి అనేక దుష్ప్రభావాల వైపు నడిపిస్తోందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమం లో బాగంగా గురువారం పొలాస వ్యవసాయ కళాశాలలో జిల్లా పోలీసు శాఖ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు, అలవాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని విద్యార్థి దశ నుండే మన ఆలోచనలు ఉన్నత స్థాయిలో ఉండాలని అలాంటి ఆలోచన వల్లే మనం జీవితంలో అనుకున్నా స్థాయిలో రాణించగలుగుతామని అన్నారు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో యువత పోటీ తత్వంతో ఉండాలని నేటి యువత పైన దేశ అభివృద్ధి ఆధారపడి వుంటుందన్నారు. యువత విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిస్థాయిలో దూరంగా ఉండాలని వాటికి బానిస కావడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉందన్నారు.ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించి న సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందిని డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగుతుందన్నారు.అనంతరం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో ముద్రించిన ప్రచారం పోస్టర్లను ఆవిష్కరించారు. అవగాహన సమావేశం అనంతరం, డ్రగ్స్, మత్తు పదార్థాలకు ఆకర్షితులవుతున్న యువతను జాగృతం చేయడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన షార్ట్ ఫిల్మ్ ను ఎస్పి అశోక్ కుమార్ విద్యార్థులతో కలిసి తిలకించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ



కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సైద నాయక్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ కార్యదర్శి మంచాల కృష్ణ, సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, కార్యక్రమ కో ఆర్డినేటర్, కళాశాల ఎన్ఎస్ఎస్ లెఫ్టినెంట్ అధికారి,డీ అడిక్ట్ ట్రైనర్ పర్లపల్లి రాజు,సిసిఎస్ సి.ఐ శ్రీనివాస్,జగిత్యాల రూరల్ సి.ఐ కృష్ణారెడ్డి,జగిత్యాల రూరల్ ఎస్సై సదాకర్, కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి ఎల్లాగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచినీరు డ్రైనేజీ సమస్య పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని స్తంభింప చేస్తాం...

**- అర్హులైన పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు పెన్షన్లు ఇవ్వాలి**
**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్**
**- సిపిఎం ఆధ్వర్యంలో ఖాళీ బిందెలు కుండలతో నిరసన**






కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 24 ( తెలంగాణ పత్రికకొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో మంచినీరు డ్రైనేజీ కోతుల కుక్కల బెడద వంటి స్థానిక సమస్యలు పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని స్తంభింప చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ హెచ్చరించారు. మున్సిపాలిటీలో కిన్నెరసాని మంచినీరు ప్రతిరోజు విడుదల చేయాలని ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలని వార్డులో డ్రైనేజీలు శుభ్రం చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక సింగరేణి హెడ్ ఆఫీస్ పార్కు నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఖాళీ బిందెలు కుండలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో సిపిఎం సర్వే నిర్వహించిందని ఇందులో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. ప్రధానంగా మంచినీళ్ళ సమస్యతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కిన్నెరసాని నీరు 15 రోజులకు ఒకసారి చుట్టం చూపున రావడంతో ఒక కిలోమీటర్ దూరం వెళ్లి బిందెలతో నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు వేసవికాలం వచ్చి ప్రజలు మంచినీళ్ల కోసం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న మునిసిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అన్ని రకాల అర్హతలు ఉండి కొత్త పెన్షన్లకు దరఖాస్తులు చేసుకుంటే నేటికీ దరఖాస్తులు మంజూరు చేయకుండా మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని ఆయన ఆరోపించారు. కోతులు కుక్కల బెడద నుండి ప్రజలు భయభ్రాంతులకు గురవుతుంటే అవి కరిచి గాయాల పాలవుతున్న మున్సిపల్ అధికారులకు చీమకుట్టినట్లుగా కూడా లేదని ఆయన విమర్శించారు. మున్సిపల్ అధికారులకు ఇంటి పనులు వసూలు చేసి ఖజానా నింపుకోవడంలో ఉన్న ధ్యాస మున్సిపాలిటీ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంపై లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. గృహజ్యోతి పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి కూడా జీరో కరెంట్ బిల్లు రావడం లేదని దీనినీ అధికారులు పరిశీలన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరుతో ప్రజల దగ్గర దరఖాస్తులు తీసుకొని వార్డు సభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేశారని కానీ నేటికీ లబ్ధిదారులను గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేయలేదని ఆయన ఆరోపించారు. అధికారులు రహస్యంగా లబ్ధిదారులు ఎంపిక చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని అర్హులకు ఇల్లు కేటాయించుకున్న అన్యాయం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరిక చేశారు వార్డు సభల ద్వారానే లబ్ధిదారులు ఎంపిక జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన క్రమబద్ధీకరణ పట్టాల సమస్య పరిష్కారం చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఆయన విమర్శించారు. క్రమబద్ధీకరణ పట్టాల పంపిణీ తమ రాజకీయ అధికారం కోసం ప్రచార కార్యక్రమంగా ఉపయోగించుకుంటున్నారు తప్ప చిత్తశుద్ధితో పట్టాల పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు క్రమబద్ధీకరణ పట్టాలు లేకపోవడం వలన ప్రభుత్వం పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం నిబంధన వలన ఇందిరమ్మ ఇంటి పథకానికి దూరం అవుతున్నారని ఆయన ఆరోపించారు. మున్సిపల్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు...స్పందించిన మున్సిపల్ అధికారులు...సుమారు రెండు గంటల పాటు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడంతో మున్సిపల్ డి ఈ శ్రీనివాస్ మరియు మేనేజర్ ప్రసాద్ లు ధర్నా వద్దకు వచ్చి ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు తీసుకొని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కిన్నెరసాని మంచినీటి సమస్య వారం రోజుల్లో పరిష్కారం చేసి ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. మంచినీటి సమస్య ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. పెన్షన్లు గృహ జ్యోతి సమస్యను వ్యక్తుల వారీగా పరిశీలన చేసి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తమ పరిధిలో లేకపోతే పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు డి వీరన్న సందుకూరి లక్ష్మి నందిపాటి రమేష్ టౌన్ కమిటీ సభ్యులు జునుమాల నగేష్ ఆలేటి శ్రీను నాగకృష్ణ సీనియర్ నాయకులు కే హెచ్ ప్రసాద్ ఎన్ఎస్ రాజు కొలిపాక వెంకటేశ్వర్లు నాయకులు కుక్కల ముతేష్ శివ గిరి రమ రామ్ చరణ్ సాహేబి వెంకటేష్ మరియా తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా పెండింగ్ భూ సమస్యలకు చెక్ - కలెక్టర్

**- లోకేశ్వరంలో భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**
**- ఆధార్ తరహాలో భూదార్ ఐడి**
**- గ్రామాల్లో గ్రామ పాలన అధికారులను నియమించనున్నట్టు వెల్లడి**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక): రైతులకు వారి భూములపై సమగ్ర హక్కులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భూ భారతి (నూతన ఆర్.ఓ.ఆర్) - 2025 చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం లోకేశ్వరం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి ద్వారా పరిష్కారం కాని సమస్యలకు కొత్త భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సాదాబైనామాల ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయ భూములపై పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ప్రభుత్వం క్రమబద్ధీకరించేందుకు వీలు కల్పించిందని వివరించారు. భూముల హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణ కోసం కొత్త చట్టం అమలులో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ఆ దరఖాస్తులను ఆర్డీఓ, కలెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. అభ్యంతరాలుంటే కలెక్టర్ దగ్గర అప్పీల్, ఆపై ల్యాండ్ ట్రిబ్యూనల్ వద్ద అవకాశాలు ఉన్నాయని వివరించారు. పురాతన అప్పీల్ వ్యవస్థలతో పోలిస్తే, ఈ కొత్త రెవెన్యూ కోర్టుల ద్వారా రైతులకు వేగవంతమైన న్యాయం లభిస్తుందని చెప్పారు. భూసమస్యలు, భూ వివాదాలపై రైతులకు ఉచిత న్యాయ సహాయం అందుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి వార్షికంగా వాటిని ప్రజల ముందు ప్రదర్శిస్తారని తెలిపారు.

### భవిష్యత్తులో ఆధార్ తరహాలో భూదార్ ఐడి....

భవిష్యత్తులో ఆధార్ తరహాలో భూమికి ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అదేవిదంగా గ్రామాల్లో గ్రామ పాలన అధికారుల నియామకంతో రైతుల భూ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయన్నారు. అనంతరం రైతులు అడిగిన వివిధ భూ సమస్యలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు.

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ..

అనంతరం లోకేశ్వరంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వరి కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున రైతులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా టెంట్ తప్పకుండా ఉండాలన్నారు. నిరంతరం రైతులకు త్రాగు నీటిని అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి సంబంధించిన రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. వరి కొనుగోలుకు సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్లను తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సరిపడినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. నిర్ణీత సమయానికి వరి కోనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసిల్దార్ మోతీరామ్, ఎంపిడిఓ







వెంకట రమేష్, నిర్మల్, భైంసా ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు భీమ్ రెడ్డి, ఆనంద్ రావు పటేల్, పిఎసిఎస్ చైర్మెన్ రత్నాకర్ రావు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ షఫీ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ష ప్రసాద్, మండల మాజీ ప్రజా ప్రతినిధులు లలితా భోజన్న,మామిడి నారాయణరెడ్డి, సౌజన్యకపిల్, జైసాగర్ రావు, వివిధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ శాఖ లోపంతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు

**- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం మామిడి విక్రయాల కోసం 2008-09 లో చల్ గల్ లోని 25 ఎకరాలు మామిడి మార్కెట్ కోసం కేటాయించినం.మామిడి రైతులు దిగుబడి తగ్గడంతో పాటు ట్రేడర్లు ట్రేడింగ్ నిబంధనలు పాటించకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.మామిడిలో నాణ్యత లోపిస్తుంది అని 5 శాతం సూట్ తీస్తున్నారు మార్కెట్ అధికారుల పర్యవేక్షణ కొరవడింది.అధికారికంగా కమిషన్ 4 శాతం అని పేర్కొంటూ 10 శాతం దాక విధిస్తున్నారు.మార్కెటింగ్ శాఖ లోపంతో రైతులు దోపిడికి గురి అవుతున్నారు.కేవలం ట్రేడర్లు వేలంలో పాల్గొంటే అది వేలమే కాదు.మార్కెటింగ్ శాఖ అధికారి పర్యవేక్షణలో జరిగితేనే వేలం.మామిడి మార్కెట్లో జరిగే అవకతవకలకు మార్కెటింగ్ అధికారులదే బాధ్యత.మామిడి మార్కెట్ లక్ష్యం నీరుగారకుండా రైతులకు అండగా నిలవాలి.మార్కెట్ లోని కూలీలకు మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్య త మార్కెటింగ్ శాఖ తీసుకోవాలి.మామిడి మార్కెట్ లోని కూలీలకు వసతులు కల్పించడంలో కార్మిక శాఖ కూడా చొరవ తీసుకోవాలి.వ్యవసాయ మార్కెట్ లో వేయింగ్ బ్రిడ్జి ఉన్నప్పటికీ మామిడి రైతులు బయటకు వెళ్లాల్సి రావడం తో రైతుల పై భారం పడుతోంది.వేలంలో ట్రేడర్లు అందరూ పాల్గొనాలి.వేలం ద్వారా మాత్రమే మామిడి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి మార్పు లేకపోవడం తో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళాను.ఇప్పటికే రైతులు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతున్నారు.పంటలకు మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది.ఉద్యానవన పంటలకు మద్దతు ధర లేకపోవడం తో రైతులు దోపిడికి గురికాకుండా అండగా నిలవాలి.మార్కెటింగ్ పర్యవేక్షణలో కొనసాగాల్సిన ట్రేడింగ్ ట్రేడర్ ఆద్వర్యంలో జరుగుతోంది.మార్కెటింగ్ శాఖ ఆదాయం నష్టపోవడంతో పాటు, రైతులు పదింతలు నష్టపోతున్నారు.జిల్లా అధికారులు తరచూ మామిడి మార్కెట్ ను సందర్శించాలి.మార్కెటింగ్ శాఖలో



నిబంధనలు పాటించేలా రెవెన్యూ అధికారినీ నియమించాలనీ, బాధ్యులపై చర్యలు చేపట్టాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, స్వయంగా పరిశీలించి,చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో 70 లక్షల రూపాయల సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన...



మేడ్చల్ జిల్లా ప్రజలది / ఉప్పల్ ఏప్రిల్ 24 ( తెలంగాణ పత్రిక )నాచారంలోని పాత గ్రామంలో ఇదివరకు 54 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మాణాలు చేపట్టడం జరిగింది. మిగిలిన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఈరోజు 50 లక్షల రూపాయలు మంజూరు చేయించడం అయినది ఈ పనులను అలాగే రవీంద్ర నగర్ సాయిబాబా గుడి కమాన్ నుండి సుమారు 200 మీటర్ల మేర పాడైన రోడ్డు స్థానంలో 20 లక్షల రూపాయలతో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేకర్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ అసిస్టెంట్ ఇంజనీర్ కీర్తి వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ మరియు కాలనీవాసులు బారాస పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వారాహి ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్ ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు తుంగతుర్తి రవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 24 ( తెలంగాణ పత్రిక)వారాహి ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి , యాజమాన్యం నవీన్, రమేష్ ల కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, "ఉత్సాహంతో ప్రారంభించిన ప్రతి కార్యం విజయవంతమవుతుంది. నేటి ఆధునిక యుగంలో టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకుంటూ ముందుకు సాగితే, ఏ వ్యాపారమైనా శీఘ్రంగా అభివృద్ధి చెందగలదు"అని తెలిపారు.వారాహి ఫ్లెక్సీ ప్రింటింగ్ సంస్థ పీర్జాదిగూడలో విశిష్టమైన గుర్తింపు పొందాలని, వ్యాపార రంగంలో వేగంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యాజమాన్యం సభ్యులు, వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో మెగా జాబ్ మేళాను విజయవంతం చేద్దాం

**- గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి..**
**- ఈనెల 27వ తేదీన నిర్వహించబోయే జాబ్ మేళా ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే..**
**- జాబ్ మేళాకు సుమారు పదిహేను వేల మంది వచ్చే అవకాశాలు ఉన్నందున తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే జీఎస్సార్ సూచనలు..**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,24(తెలంగాణ పత్రిక):ఈనెల 27వ తేదీన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు పదిహేను మంది హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగు ఏర్పాట్లు చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వివిధ శాఖల జిల్లా అధికారులకు కీలక సూచనలు చేశారు. గురువారం పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. ఇప్పటివరకు 7,624 మంది నిరుద్యోగుల పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి రవాణా సౌకర్యం, మంచి నీరు, మజ్జిగ, అల్పాహార తదితర ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు. పుష్ప గ్రాండ్ లో మంచినీటిని ఏర్పాటు చేయాలని సింగరేణి జీఎం కు సూచించారు. ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ మహోన్నత కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తమ ఇంటి కార్యక్రమంగా భావించి రావాలని కోరారు. అత్యవసర మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, అవసరమైతే అంబులెన్స్ ను ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకి తెలిపారు. కొంతమంది ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారి కోసం అదే రోజు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. అందుకు కంపెనీల వారీగా ఖాళీలను తెలిపే విధంగా పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని



సూచించారు. టాస్క్ కంపెనీ ప్రతినిధులు ఒకరోజు ముందుగానే హైదరాబాద్ నుండి భూపాలపల్లికి వచ్చే అవకాశం ఉన్నందున సింగరేణి, జెన్కో అధికారులు వారికి వసతితో పాటు భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా, గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయిలో ఎంపీడీవో, ఎమ్మార్వో, జిల్లా స్థాయిలో స్థానిక సంస్థలు కన్వీనర్ గా ఉంటారన్నారు. మనందరం సమష్టి బాధ్యతగా సమన్వయం చేసుకుంటూ ఇట్టి జాబ్ మేళాను విజయవంతం చేయాలని సూచించారు.

## జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి న్యాయవాదుల నిరసన...

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 24యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల వనమరాజు ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ గురువారం కోర్టు కాంప్లెక్స్ మెయిన్ గేటు వద్ద నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వనమరాజు మాట్లాడుతూ..కుల,మత,ప్రాంత భేదాలు లేకుండా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి బతుకుతున్న భారతదేశంలో మతం పేరుతో ఉగ్ర మూకలు మారణ హెూమం సృష్టించాలనుకోవడం అవివేకమన్నారు. పర్యాటకులను,సామాన్య ప్రజలను చుట్టూ ముట్టి ఆటవికంగా హత్య చేసి గెలిచామ నుకోవడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఉగ్ర మూకల దాడిలో ఆగిన ఊపిరి ప్రతి భారతీయుల్లో ఉద్రేకాన్ని రగిలించిందన్నారు.ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్‌లో మతం ముసుగులో దాడి చేసిన మతోన్మాద ఉగ్రవాదుల చర్యలను, దాడిని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సీస శ్రీనివాస్ గౌడ్,రావుల రవీందర్,తుంగ హరికృష్ణ,సిద్ధులు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పోతంశెట్టిపల్లి గ్రామ యువకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ




కొల్చారం/తెలంగాణ పత్రిక/జమ్మూ కాశ్మీర్ పహాల్గం లో హిందూ యాత్రికులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా బుధవారం మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామ యువత ఆధ్వర్యంలో పోతంశెట్టిపల్లి కెనరా బ్యాంకు నుండి టీ-జంక్షన్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ అమానవీయ ఘటనకు సంఘీభావం తెలపారు. భవిష్యత్తులో ఏదైనా దాడి జరపాలంటే భయపడేలా ఉగ్రమూకలను అంతమొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ దాడిని దేశం అంతా ఖండిస్తుందని ప్రాణాలు కోల్పోయిన అమరులందరికి అశ్రునివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బిజెపి అధ్యక్షులు హరీష్ బిజెపి మాజీ అధ్యక్షులు దయాకర్ కొమ్ముల రాజు నర్సింలు కన్నయ్య దుర్గాప్రసాద్ లక్ష్మీనారాయణ శ్రీనివాస్ ప్రదీప్ తిరుపతి సత్తి ప్రవీణ్ శ్రీనివాస్ వెంకట్ తేజ శ్రీహరి వెంకటేశం సిద్దు తదితరులు పాల్గొన్నారు

## అహల్య భాయ్ జయంతి వేడుకల్లో హాట్ కామెంట్ చేసిన - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-24 ప్రగతి నగర్ మున్నూరు కాపు కల్యాణ మండపంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టి పి యు ఎస్ ) నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అహల్య భాయ్ హెూల్కర్ త్రి శతబ్ది జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ఎమ్మెల్సి మల్కా కొమురయ్య పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఈ దేశానికి ఎమర్జెన్సీ చీకటి పాలన విధించి, నిర్భందించిన ఇందిరాగాంధీ చరిత్ర కాకుండా అహల్య భాయ్, ఝాన్సీ లక్ష్మిభాయ్, రాణి రుద్రమ్మ, జిజియా భాయ్ లాంటి వీర వనితల చరిత్రను మహిళా సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారుభారతదేశంలోని మరాఠా మాల్వా రాజ్యానికి రాజమతగా హిందూ దేవాలయాల పునః నిర్మాణానికి, ఆధ్యాత్మిక సేవ రంగాలలో, మహిళలను చైతన్యం చేయడంలో అహల్య దేవి చేసిన సేవలు మరువలేనివని అన్నారు.వందలాది దేవాలయాలు మరియు ధర్మశాలలను నిర్మించి 1780లో ప్రసిద్ధ కాశీ విశ్వనాథ ఆలయ పునరుద్ధరణ, మరమ్మత్తుకు అత్యంత కృషి



చేసారన్నారు.అహల్య దేవి న్యాయ బద్ధమైన పాలన నిర్వహించడంలో ఖ్యాతిని సంపాదించింది అన్నారు. తన ఏకైక కుమారుడిని మరణశిక్ష విధించడమే ఆమె న్యాయ పాలనకు నిదర్శనం అన్నారు.అహల్య దేవి పాలనలో పిల్లలు లేని వితంతువుల ఆస్తిని జప్తు చేసే సాంప్రదాయ చట్టాన్ని తొలగించడం, మహిళా రక్షణ దళలు ఏర్పాటు సహా కొన్ని మైలురాయి నిర్ణయాలు కూడా తీసుకుందన్నారునేడు సమాజంలో హిందువుల పైన హిందూ దేవాలయాల పైన జరుగుతున్నా దాడులను హిందువులు అంత సంఘటీతం అయ్యి



ప్రతిఘటించాలన్నారు.కాశ్మీర్ పహల్ గామ్ లో ఉగ్రవాదులు చేసిన మరణ కాండ ఆయనను కల్చివేసిందాన్నారు తప్పకుండ దీనికి సమాధానం చెప్పి తీరుతాము అని పాకిస్తాన్ ఉగ్రవాధులను హెచ్చరించారు.బాధితులకు అండగా కేంద్ర ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు హనుమంతరావు, ప్రధానకార్యదర్శి సురేష్, జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, డి.ఇ.ఓ అశోక్, ముఖ్య వక్త కల్పన, ఏబీవీపీ విభాగ్ ప్రముఖ్ రెంజర్ల నరేష్,రాజ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్, ముంబై నగరాల్లో హైఅలర్ట్

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం సమీపంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో హైదరాబాద్‌తో సహా తెలంగాణ రాష్ట్రంలో హైఅలర్ట్ విధించారు. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల మేరకు రాష్ట్ర పోలీసు శాఖ అప్రమత్తమైంది.ఉగ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

## క్రికెట్ కోచింగ్ స్టేడియాన్ని ప్రారంభించిన ఎం,పీ,ఆర్...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 24( తెలంగాణ పత్రిక ) కాప్రా లోని ఏళ్ల రెడ్డి గూడ లో బ క్రికెట్ కోచింగ్ స్టేడియాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.టర్నింగ్ పాయింట్ క్రికెట్ ఆరిన అకాడమీ శ్రీనివాస్ యాదవ్,రాకేష్ యాదవ్ ఆధ్వర్యంలో క్రికెట్ మైదానాన్ని ఏళ్ల రెడ్డి గూడ లో ఏర్పాటు చేశారు. గురువారం జరిగిన మైదాన ప్రారంభోత్సవానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి , డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణయాదవ్ ,డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి అరుణ్ కిరణ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, సాయికిరణ్ యాదవ్, జి సత్య



నారాయణ,టి శ్రీహరి, మనోజ్ కుమార్, సంతోష్ చారి, కొబ్బనూరి నాగరాజు, నాగరాజు యాదవ్, నరేందర్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్, శివకుమార్,సురేందర్ రెడ్డి, సోమనాథ్, ప్రదీప్, సిద్ధిక్, వినోద్, అహ్మద్, ఈశ్వర్ యాదవ్, మల్లికార్జున యాదవ్, సుధాకర్ యాదవ్, అల్లాడి కుమార్ యాదవ్, సతీష్ యాదవ్, ఉప్పల్ అవినాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారం తో సి యమ్ ఆర్ యాఫ్ చెక్కు పంపిణీ...

భీమారం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24. కాచారం గ్రామంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ మరియు మేడిపల్లి మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి సహకారంతో బర్ల శంకర్ కి 37500/- రూపాయలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందచేశారు..పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అని లబ్ధిదారుడు, వారి కుటుంబం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు దేశెట్టి గంగాధర్ ఉప అధ్యక్షులు బర్ల గంగాధర్ మాజీ సర్పంచ్ జలంధర్ రెడ్డి మ్యాదరి రాజి రెడ్డి పానుగంటి రాజేష్



బడుగు పోచన్న బడుగు నర్సయ్య బర్ల అనుదీప్ పాల్గొన్నారు

# పాఠశాలల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు డిఇఓ వెంకటేశ్వర్లు

సంగారెడ్డి ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.సంగారెడ్డి జిల్లాలో నేటి నుంచి జూన్ 11 వరకు అన్ని రకాల పాఠశాలలకు వేసవి సెలవులు ఇచ్చారు కాబట్టి పాఠశాలల విద్యాశాఖ ప్రకటించిందని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. డివో మాట్లాడుతూ.... సెలవులలో ఎవరైనా పాఠశాలలు తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని అన్ని రకాల యాజమాన్యాలు ప్రధానోపాధ్యాయులు గమనించాలని పేర్కొన్నారు ప్రతి మండల ఎంఈఓ లు కూడా గమనిస్తూ చూడాలని ఆయన తెలిపారు.



# ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

మఠంపల్లి, ఏప్రిల్ 24(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో మేరీ మాత తిరునాల సందర్భంగా ఏసు మల్ల మేరమ్మ మెమోరియల్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను గురువారం మఠంపల్లి ఎస్ ఐ పి బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ప్రశాంతతకు దొహదపడతాయాన్నారు. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో శుభోదయయువజన సంఘం అధ్యక్షులు గాదె జయభారత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి శౌరి, ఆదురికిషోర్ రెడ్డి, ఏసు మల్ల రాములు, దేవపంగు ప్రసాద్,



మహేష్ గౌడ్, ముక్కంటి,బాలరాజు,మత్తయ్య,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేను ఐపి పెట్టాను అనడం వాస్తవం కాదు..

**- కేవలం గడువుకోసం మాత్రమే నోటీసులు ఇచ్చాను**



మంగపేట,ఏప్రిల్ ,24(తెలంగాణ పత్రిక)మంగపేట మండలం కమలాపురం లో గత కొన్ని సంవత్సరాల నుండి నేను కిరాణం షాపు నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషించుకొంటున్న క్రమంలో వ్యాపారంలో నష్టం వచ్చి అప్పుల వాళ్లకు ఇచ్చే పైసలకు కొంత గడువు కోసం లాయర్ ద్వారా లీగల్ నోటీసులు మాత్రమే ఇచ్చాను అని చిదు రాల సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం సిద్ధంశెట్టి శ్రీనివాస్ రావు పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు కరపత్రాలు పంచారు. అందులో సిద్ధంశెట్టి శ్రీనివాస్ రావు వ్యాపారపరంగా, రాజకీయ పరంగా అతని ఎదుగుదల ఓర్వని కొందరు వ్యక్తులు అతని ద్వారా నేను ఐ పి పెట్టాను అని కరపత్రం లో ముద్రించి ప్రచారం చేస్తున్నారు.నేను ఎలాంటి ఐ పి(ఇన్సలవెన్స్ పర్సన్) పెట్టలేదు నాకు ఎవరు సహకరించలేదు నాకు కమలాపురం లో 40లక్షల బిల్డింగ్ ఉంది. దానిని అమ్మడంలో కొంత ఆలస్యం అవుతుంది. అందుకే గడువుకోసం కేవలం లీగల్ నోటీసులు మాత్రమే ఇచ్చాను.దానికి కొంతమంది వ్యక్తులు తెరచాటుగా సిద్ధంశెట్టి శ్రీనివాసరావు పేరును సమాజంలో బద్నామ్ చేయడానికి నన్ను శ్రీనివాసరావు ఐ పి పెట్టడానికి ప్రోత్సహించాడని ప్రచారం చేయడం తప్పు నేను ఐ పి ఎందుకు పెడతాను నాకు లక్షల విలువ చేసే ఇల్లు ఉంది నేను సమాజంలో మళ్ళీ వ్యాపారం చేయాలని చూస్తున్నాను. ఇలా దొంగచాటున పేర్లు పెట్టకుండా దొంగపనులు చేస్తున్నది కరపత్రం పంచిన దొంగలు కదా? కరపపత్రాలు వేస్తే పేరు పెట్టి వేస్తారు కాని మీ దొంగలవలే సిద్ధంశెట్టి శ్రీనివాసరావు ను ఎదుర్కొనలేక దొంగచాటు కుట్రలు పన్నుతున్నారు. దమ్ముంటే ప్రజల మద్యలో వచ్చి తేల్చుకోండి కాని ఇలా నన్ను శ్రీనివారావుని కించపరుచాలని చూడకండి మీరు చేసేది ప్రజలు చూస్తున్నారు.నేను అప్పు ఉన్న 18మందికి ఎనిమిది నెలల గడువు కోరుతూ నోటీసులు ఇచ్చిన లాయర్ సమక్షంలో వారికి ఒప్పంద పత్రం రాసి ఇచ్చాను. కావున ప్రజలు గమనించగలరు.

# రాష్ట్ర ప్రభుత్వం మీ అందరికీ అనుగుణంగా ఉండే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చింది

**- ధరణిలో తప్పుపడ్డ పేర్లు సరి చేసే ప్రయత్నం చేసిన కాలేదు**

**- ఈ భూభారతి చట్టంలో రికార్డులను సవరణ చేయడానికి వీలుంది**

**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



వెల్దుర్తి, ఏప్రిల్ 24, (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి మండల కేంద్రం రైతు వేదికలో కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం భూ భారతి - 2025 పై రైతు అవగాహన సదస్సుముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.సమావేశంలో పాల్గొన్న గ్రంధాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ కృష్ణరైతులు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భూభారతి చట్టంపై కళా ప్రదర్శన నిర్వహించారు.రాష్ట్రముఖ్యమంత్రివర్యులు భూ భారతి చట్టంపై సందేశం రైతులకు వినిపించారు.భూ భారతి పై రైతు అవగాహన సదస్సు లో భాగంగా రైతులకు భూ సమస్యలు సందేహాల పై అనుమానాలను నివృత్తి చేసిన అధికారులుజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం మీ అందరికీ అనుకూలంగా ఉండే భూ భారతి తీసుకొచ్చింది ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సు నిర్వహిస్తుందిరెవెన్యూ శాఖ పక్షాన గతంలో ఉన్న ధరణి ద్వారా ఎలా నష్టం జరిగిందో ఇప్పుడు కొత్తగా భూ భారతి చట్టాని తీసుకొచ్చింది భూ భారతి చట్టంలో రికార్డుల్లో సవరణ చేయడానికి ఆప్షన్ ఉంది ప్రజా వాణి లో ధరణి లో తప్పు పడిన పేర్లు తొలగించే ప్రయత్నం చేసిన కాలేదు.. ఇప్పుడు తప్పుగా వచ్చిన రికార్డులు ఉన్న పేరు ఇద్దరిని పిలిచి నెల రోజుల్లో సమస్య పరిష్కారం చేయవచ్చుభూమి అంటేనే ఆత్మగౌరవం అలాంటి భూమి వివాదాల్లో ఉండడం తదితర అంశాల పరిష్కారానికి ఈ చట్టం పయోగపడుతుందన్నారు. మ్యుటేషన్ ,రిజిస్ట్రేషన్ , ఫోర్జరీ , కబ్జా లాంటివి తహశీల్దార్, ఆర్డీవో,కలెక్టర్ స్థాయిలో అయిపోతుందని తెలిపారు.భూ రికార్డుల్లో ఎవరి పేరు ఉంది.. ప్రభుత్వ భూమి గా ఎలా మారింది,అసైన్డ్ భూమి గా ఎలా మారింది అనే దానిపై ఈ చట్టంలో అన్ని రికార్డులు పహాని తదితర కాపీలు తీసుకోవచ్చు అని సుదీర్ఘంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి వ్యవసాయ అధికారి ఝాన్సీ సొసైటీ చైర్మన్ అనంతరెడ్డి జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ రాష్ట్ర ఫిషర్మెంట్ కార్యదర్శి తలారి మల్లేశం మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి తోట నరసింహులు నంబూద్రి గుప్తా వివిధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమావేశాలను జయప్రదం చేయండి

**- వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు**

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24 : ఆత్మకూరు మండల పరిధిలోని మూలమల్ల గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ సమావేశాలను పురస్కరించుకొని ఆ సంఘ నాయకులు గోడపత్రికలను విడుదల చేశారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమావేశాల సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ఈనెల 26 27 తేదీలలో జరుగుతున్నాయి మొదటి రోజు వ్యవసాయ కూలీల ర్యాలీ బహిరంగ సభ ఉంటుంది ఈ బహిరంగ సభకు అఖిల భారత అధ్యక్ష కార్యదర్శులు బి వెంకట్ , విజయ రాఘవన్ గారు మరియు సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం %ఎజూఎ% రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి నాగయ్య ఆర్ వెంకట్ రాములు హాజరవుతున్నారు ఈ బహిరంగ సభలో వ్యవసాయ కూలీలకు అందరికీ ఆత్మీయ భరోసా 12000 ఇవ్వాలని కూలీలకు కనీస



వేతనం అమలు చేయాలని రోజు కూలి 600 ఇవ్వాలని సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని భూమి లేని వ్యవసాయ కూలీలకు ప్రభుత్వ భూములు పంచాలని ఈ బహిరంగ సభ నడుస్తుంది కావున కూలీలు అంత పెద్ద ఎత్తున హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతున్నానులి

# నానమ్మ కర్మకాండ కు వచ్చి చెరువులో మునిగి మృతి చెందిన యువకుడు

ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం పట్టణంలోని చింతకుంట శ్మశానం లో నిన్న నానమ్మ కర్మకాండకు వచ్చిన నీలి మల్లికార్జున్ అనే యువకుడు సమీపంలోని చెరువు లో స్నానం కోసం వెళ్ళి నీటిలో మునిగి గల్లంతయ్యాడు.గజ ఈతగాళ్ల సాయంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా గురువారం మృతదేహం లభ్యం అయ్యింది. కర్మకాండ కు వచ్చి యువకుడు మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యులకు కన్నీరు మున్నీరుగా విలపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





# రైతు బాగుపడితే గ్రామం బాగుపడుతుంది - గ్రామం బాగుపడితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

**- ఎమ్మెల్యే జారె**

తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 24తెలంగాణ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ చట్టం పై అవగాహన కోసం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆధ్వర్యంలో ములకలపల్లి మండల కేంద్రంలో రాయల్ ఫంక్షన్ హాల్ నందు గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూ అనాదిగా రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఇవ్వాలన్న సంకల్పంతో భూభారతి రెవిన్యూ చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ చట్టం ద్వారా భూ నమోదు, నమూనా నిబంధనలు, హక్కుల గుర్తింపు పారదర్శకంగా వేగంగా పూర్తవుతాయని పాత లోపాలను సరిదిద్దుతూ మీ భూమిపై మీ హక్కును పటిష్టం చేయడమే భూభారతి లక్ష్యం అన్నారుఇప్పటివరకు భూ సంబంధిత సమస్యల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయబద్ధమైన సహాయం అందుతుందన్నారు ఇప్పటి నుంచి



రెవిన్యూ వ్యవస్థ ప్రజలకు అందుబాటులో ఉండనుందన్నారుఈ సందర్భంలో ప్రజల నుంచి సలహాలు సూచనలు స్వీకరించి వారిలో ఉన్న అనుమానాలు నివృత్తి చేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గుడ్ల పుల్లారావు , ఎంపీడీవో రేవతి , ఏడిఏ రవికుమార్ , ఏవో అరుణ్ బాబు మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గుంపుల రవితేజ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# పాక్ ప్రభుత్వ ఉగ్రదాడులకు దీటైన సమాధానం మరొక సర్జికల్ స్ట్రైక్ మాత్రమే...

**- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 24 ( తెలంగాణ పత్రిక )మంగళవారం జమ్మూ కాశ్మీర్ లోని పాల్గవ్ ప్రాంతంలో ఉగ్రవాదుల నరమేధానికి బలైన భారత పౌరుల కొరకు ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఈస్ట్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సీమంతరావు ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తూ అమాయక భారత పౌరుల పైకి విష నాగులు వంటి ఉగ్రవాదులను పంపుతున్న పాకిస్తాన్ కు రోజులు దగ్గరపడ్డాయి. తమ దేశంలో దిగజారిన ఆర్థిక పరిస్థితులు శాంతిభద్రతల సమస్యల నుండి పాకిస్తాన్ ప్రజల దృష్టిని మరల్చే దురుద్దేశంతో ఈ విధమైన దుశ్చర్యలకు పాకిస్తాన్ పాల్పడుతుంది దేశ ప్రజలే తన వసుదైక కుటుంబంగా భావిస్తూ నిరంతరం శ్రమిస్తున్న నరేంద్ర మోడీ గారు కన్నెర్ర చేస్తే పాకిస్తాన్ ప్రపంచ చిత్రపటం నుండి తుడిచిపెట్టుకుపోవడం కాయం పాకిస్తాన్ ను మరొక సర్జికల్ స్ట్రైక్ లాంటి సింధూ జలాల నిలిపివేత వలన ఆ




ప్రాంతం ఎడారిగా మారబోతుంది. ఇక పాక్ ఆక్రమిత కాశ్మీర్ పీఏకే ను భారత్ స్వాధీనం చేసుకోవాల్సిన సమయం పాకిస్తాన్ ఈ ఉగ్రవాద చర్యల వల్ల నిర్ణయించింది.దేశ ప్రజల కోసం నరేంద్ర మోడీ ఆయన నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ శ్రేణులందరం రక్తాన్ని ధారపోయడానికి సిద్ధంగా ఉన్నాము ముష్కరుల దాడిలో ప్రాణాలు వదిలిన నా భారతీయ సోదరుల వారి కుటుంబాలకు అండగా ఉంటాం...

# మహనీయుల జయంతి వాల్ పోస్టర్లు ఆవిష్కరణ..

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24. ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 30న బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో మహనీయుల మహాత్మా జ్యోతిరావు పూలే, డా.బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని మండలాల ఇంచార్జ్ దాసరి శ్యామ్ పాత్రికేయులతో తెలిపారు.జయంతి ఉత్సవాల కరపత్రాలను రుద్రూర్,వర్ని,చందూర్,మోస్ర మండలాలలో బహుజన నాయకులతో కలిసి ఇన్చార్జి దాసరి శ్యామ్ ఆవిష్కరించారు. ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ... ఈ మహనీయుల జయంతికి మేధవులు వక్తాలు జెబి రాజు గాలి వినోద్ కుమార్ , డా.ప్రసన్న హరి కృష్ణ హాజరు అవుతున్నారని గ్రామాల్లో ఉన్న బహుజనులు అందరూ అధిక



సంఖ్యలో పాల్గొని మహనీయుల జయంతిని విజయవంతం చేయాలని మండలాల ఇన్చార్జి దాసరి శ్యామ్ కోటగిరి బి.యస్.పి. మండల అధ్యక్షులు ఇందూరు సాయిలు చేతనగర్ విద్యాసాగర్ కోరారు.

## మనసారా నవ్వేద్దాం.

పెదాలపై విరబూసే నవ్వు ఎదలోతుల్లోని ఆవేదనను దూరం చేస్తుంది. కళ్లలో కనిపించే నవ్వు.. మనసైన వారికి తెగ నచ్చేస్తుంది. ఎరుపెక్కిన బుగ్గలపై తుళ్లిపడే నవ్వు.. కోటి ఆశలను రేకెత్తిస్తుంది. నవ్వు నాలుగు విధాల చేటు అని అన్నవాళ్లు.. నవ్వడం రాని దురదృష్టవంతులు అంటారు పెద్దలు! కానీ, నిఖార్సైన నవ్వు నలభై రకాలుగా మేలు చేస్తుందని ఎన్నో అధ్యయనాలు కుండబద్దలు కొట్టాయి. ఏదైనా మాట్లాడే ముందు శ్రీరామచంద్రుడి మోములో చిరుదరహాసం వికసించేదట. నవ్వును మించిన భావ ప్రకటన లేదని అవతార పురుషుడు యుగాల కిందటే తేల్చిచెప్పాడు. ఆ విషయాన్నే నేటికీ ఎందరో పరిశోధకులు పరిపరి విధాలుగా అధ్యయనాలు చేసి నిరూపిస్తున్నారు కూడా! మందహాసమైనా.. వికటాట్టహాసమైనా.. నవ్వులు రువ్విన ప్రతిసారీ మానసిక ఒత్తిళ్లన్నీ దూరమైపోతాయి. మనం నవ్వినప్పుడే కాదు, ఎదుటివారి నిష్కల్మషమైన నవ్వును చూసినప్పుడూ.. మనసు తేలికపడుతుంది. మనసారా నవ్వినా, మనసైన వారి నగుమోము చూసినా.. శరీరంలో ఒత్తిడి కలిగించే హార్మోన్లు బలహీనమవుతాయని కొన్ని పరిశోధనల్లో తేలింది. అదే సమయంలో రోగ నిరోధక శక్తిని పెంచే కణాల సంఖ్య కూడా పెరుగుతుందని వెల్లడైంది. అంతేకాదండోయ్. కిలకిల నవ్వులు చిలికినపుడు.. శరీరంలో ఎండార్ఫిన్లు విడుదలై నాడీ వ్యవస్థను చైతన్య పరుస్తాయట. రక్త ప్రసరణను కూడా ప్రభావితం చేసే శక్తి నవ్వుకు ఉంది. రక్తపోటు, గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు.. నవ్వుతూ బతికితే ఆరోగ్యం మెరుగవుతుంది. అందుకే మనోవ్యాధులకే కాదు శారీరక రోగాలకూ 'లాఫ్టర్ థెరపీ' మంచి ఔషధం అంటారు వైద్యులు. నవ్వు మంచిదని.. అసందర్భంగా నవ్వొద్దు. మయసభలో ద్రౌపది నవ్వు కురుక్షేత్ర సంగ్రామానికి నాంది పలికింది. నవ్వులపాలు కాకుండా ఎన్ని నవ్వులు రువ్వినా వచ్చే ముప్పేం లేదు. ఒక్కో నవ్వుకు ఒక్కో అర్థం కూడా ఉందని శాస్త్రకారుల అభిప్రాయం. మోనాలిసా చిత్తరువులో మందహాసం వెనుక మతలబు కనుక్కోవడానికి గతంలో ఎన్నో పరిశోధనలు జరిగాయంటే ఆశ్చర్యం కలగకమానదు.



# 64 ఏళ్ళ ఒప్పందానికి స్వస్తి..



**తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 24:**
కాశ్మీర్ లోని పహల్గామ్ లోని బైసరన్ వ్యాలీ ఉగ్రవాదుల సృష్టించిన మారణకాండ భారతదేశం మొత్తాన్ని కన్నీటి సంద్రంలో ముంచివేసింది. ఈ దాడిలో 30మంది అమాయక టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది గాయపడ్డారు. దీనికి తామే కారణం అని పాక్ ప్రేరేపిత లష్కరే తోయిబా ప్రాక్సీ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ టీఆర్ఎఫ్ ఉగ్రసంస్థ ప్రకటించింది. ఈ దాడిలో పాకిస్తాన్ ప్రమేయం కూడా ఉన్నట్టు భారత ఇంటెలిజెన్స్ సంస్థలు కనుగొన్నాయి. పాకిస్తాన్ ప్రభుత్వం తమకేమీ సంబంధం లేదని బుకాయిస్తున్నప్పటికీ, ఉగ్రవాదులకు ఊతమిచ్చింది ఆ దేశమేనని స్పష్టంగా తెలుస్తోంది. పహల్గామ్ దాడులపై కేంద్ర ప్రభుత్వం వెంటనే అలెర్ట్ అయింది. ప్రధాని మోదీ తన సౌదీ పర్యటనను మధ్యలోనే ముగించుకుని వచ్చేశారు. దాడి జరిగిన నుండి రక్షణశాఖ,క్యాబినెట్ తో చర్చలు జరుపుతూనే ఉన్నారు. వీటి తర్వాత పాకిస్తాన్ విషయంలో భారత ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. పాక్ పౌరులు, పర్యటకులు ఎవరైనా ఇండియాలో ఉంటే వారం రోజుల్లో వారి దేశానికి వెళ్లాలని అట్టారి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ను వెంటనే నిలిపివేస్తున్నట్లుగా కేంద్రం తెలిపింది. పాకిస్తాన్ పౌరులును ఇండియాలోకి అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అంతేకాకుండా ఇండస్ వాటర్ ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఎస్ఏఏఆర్సివీసా మినహాయింపు పథకం(ఎస్వీఈ ఎస్) వీసాల కింద పాకిస్తానీ పౌరులు భారత్ లో ప్రయాణించడానికి అనుమతించ బడరు. ప్రస్తుతం భారత్ లో ఉన్నవారు కూడా 48 గంటల్లో తమ దేశానికి వెళ్ళిపోవాలి.

**సింధూ జలాల ఒప్పందం...!**
సీమాంతర ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పాకిస్తాన్ కు భారత్ చాలా సార్లే అవకాశం ఇచ్చింది. అయినప్పటికీ ఆ దేశం మారలేదు. ఇప్పుడు తాజాగా జరిగిన ఉగ్రదాడితో కేంద్ర ప్రభుత్వం సీరియస్ అయింది. ఇంక ఉపేక్షించేదే లేదంటూ సింధు జాలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. గతంలోనే ప్రధాని మోదీ రక్తం, నీరు కలిపి ఒకచోట ప్రవహించలేదు అని అన్నారు. కానీ ఇప్పటి వరకు పాక్ ను ఇబ్బంది పెట్టకూడదనే ఆలోచ నతో సిధుజలాల జోలికి వెళ్ళలేదు. తా జాగా పాక్ తో దౌత్య సంబంధాలతో పాటూ 64 ఏళ్ళ సింధు జలాల ఒప్పందాన్ని కూడా రద్దు చేసుకుంది భారత్.



**ఎడారిగా మారనున్న పాకిస్తాన్..!**
పాకిస్తాన్ కూ చాలా పెద్ద షాక్. ఇండస్ రివర్ వాటర్ ఆగిపోతే పాకిస్తాన్ ఎడారిగా మారుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రపంచంలో అతి తక్కువ నీటి వనరులు ఉన్న దేశాల్లో పాకిస్తాన్ ఒకటి. దీనికి ప్రధాన ఆయువు ఇండస్ రివర్ వాటర్ ఒక్కటే. మొత్తం దేశ వ్యవసాయం సింధూ జలాలపైనే ఆధారపడి ఉంటుంది. అక్కడి పంజాబ్, సింధ్ వంటి రాష్ట్రాలకు ఇదే ప్రధాన వనరు. బలూచిస్తాన్, ఖైబర్ ఫఖ్తుంఖ్వా,సింధ్ ప్రాంతాలు అతి తక్కువ నీటి వనరులు కలిగిన ప్రాంతాలుగా ఉన్నాయి. ఇప్పుడు భారత్ ఈ నీటిని ఆపేస్తే ఈ ప్రాంతాలన్నీ ఎడారిగా మారతాయి. ఇప్పటికే విపరీతమైన ద్రవ్యోల్బణం,పేదరికాన్ని ఎదుర్కొంటున్న పాకిస్తాన్ ఈ దెబ్బకు మలమల మాడిపోవడం ఖాయం. దీంతో అక్కడ తాగు నీటికి కూడా కొరత ఏర్పడుతుంది.

**ఏమిటీ ఆ ఒప్పందం..?**
సింధూ నదీ జలాలపై 1960లో అప్పటి భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ,పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్లు వరల్డ్ బ్యాంక్ మధ్యవర్తిత్వంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీని ప్రకారం భారత్ కూ తూర్పు నదులు బియాస్,రావి, సట్లేజ్లపై,పాకిస్తాన్ కూ పడమర నదులైన సింధు,చీనాబ్,జీలం నదులపై నియంత్రణ ఉంటుంది. సింధూ నది చైనాలో పుట్టి భారత్ మీదుగా పాకిస్తాన్ లోకి ప్రవహిస్తుంది. అందువల్లనే ఈ నదిపై రెండు దేశాల ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం వల్ల సింధూ జలాల్లో 80 శాతం నీటిని పాక్ వినియోగించుకుంటోంది. ఇంతక ముందు కూడా చాలా సార్లు ఈ సింధు జలాల ఒప్పందం వివాదాస్పదం అయి ంది. దీని వల్ల భారత్ కన్నా పాకిస్తాన్ ఎక్కువ లబ్ధి పొందిందనే వాదన కూడా ఉంది. 2016 ఉరీ ఉగ్రదాడి తర్వాత భారత ప్రధాని నరేంద్రమోడీ, రక్తం,నీరు కలిసి ప్రవహించలేవు,అని వ్యాఖ్యానించారు. 2023లో ఈ ఒడంబడికపై మళ్లీ చర్చించాల్సిందిగా భారత్ అధికారికంగా పాకిస్తాన్ కూ తెలియజేసింది. పాక్ మాత్రం పాత ఇండస్ వాటర్ ట్రిటీ నిర్దేశించిన విధానాలకు కట్టుబడి ఉండాలనే కోరికను వ్యక్తం చేసింది. అయితే ఇప్పుడు మాత్రం పాక్ కు గట్టిగానే బుద్ధి చెప్పాలని భారత్ నిర్ణయించుకుంది. అందుకే ఆ దేశానికి జీవనాడి అయిన సింధూ జలాలను కట్ చేసింది.

## టేకులపల్లి మండల తహసిల్దార్‌కు వినతి పత్రం

**అభివృద్ధిలో వెనుకబడ్డ ఎస్సీ కులాలను ఎస్టీలతో సమాన అభివృద్ధి చేయాలని డిమాండ్.**
**షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థకు అధ్యక్షులు. బొమ్మెర, శ్రీనివాస్.**



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో టేకులపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి టేకులపల్లి మండల తహసిల్దార్ నాగభవానికి వినతి పత్రం అందజేశారు. వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధిలో వెనకబడ్డ ఎస్సీ కులాలను కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఎస్టీలతో సమానంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతం పేరుతో ఎస్సి కులాలను హక్కులకు దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కట్టుకున్న ఇంటిపైన తరతరాల సాగు భూములపైన ఎటువంటి హక్కులు అధికారాలు లేకుండా ఏజెన్సీ ప్రాంతఎస్సి కులాలను అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 2019స్థానిక ఎన్నికల్లో ఎస్సీ,బిసి కులాల స్థానిక రిజర్వేషన్లు తొలగించి రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా తీరని అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాలను అభివృద్ధికి దూరం చేయడానికి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం హక్కులు కల్పించిన్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాలహక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఎనగంటి అర్జున్ రావు,అరుణోదయ జిల్లా కళాకారుడు మెంతెన కొండల్ రావు,రాసమల్ల నరసయ్య, సుందర్ పాల్,దేవరాజు,ఎనగంటి శ్రీనివాస్,కండే రాములు, కుంపటి బెంజరావ్,సరికొండ స్వామి, కత్తుల వెంకన్న,కనకం శ్రీనివాస్, కుమ్మరి రవి, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో జోరుగా ఓపెన్ టెన్త్ మాస్ కాపీయింగ్

**అధికారుల నిర్లక్ష్యమే కారణమా....?**

**ఒకరి బదులు మరొకరు పరీక్ష రాసిన వ్యక్తి అరెస్ట్**



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 24: ఓపెన్ టెన్త్ పరీక్షలో ఒక విద్యార్థి బదులు మరొకరు పరీక్ష రాసిన వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో నాలుగు పరీక్ష కేంద్రాలలో ఓపెన్ టెన్త్ పరీక్షలు మొదలయ్యాయి.
మాస్ కాఫీ జరుగుతుందని గురువారం నాడు నమ్మదగిన సమాచారం మేరకు ఎంఈఓ, ఎమ్మార్వో సెంట్ మేరీ,బాలికల పాఠశాల పాఠశాలలో తనిఖీలు నిర్వహించగా రూమ్ నెంబర్ 8 లో 166 నెంబర్ శ్రీను అనే విద్యార్థికిబదులుగా సైదులు అనే వ్యక్తి పరీక్ష రాస్తుండగా వెంటనే అతని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. ఉపాధ్యాయులు పరీక్షలు రాసే విద్యార్థులతో కుమ్మక్కై ఒక పరీక్షకు కొంత అమౌంట్ అని మాట్లాడుకొని పరీక్ష పేపర్లు బయటకు తీసుకువచ్చి సమాధానాలు రాసి క్లోజింగ్ టయానికి సెంటర్లకు పంపించి లక్షలు వసూలు చేస్తున్న అధికారులపై తక్షణమే విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు.



## భూభారతిపై అవగాహనా సదస్సు...

**హాజరుకానున్న జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 24: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి నూతన చట్టంపై వేములపల్లి మండల పరిధిలోని రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్వో పుష్పలత గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం వేములపల్లి మండల పరిధిలోని సల్కునూర్ ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 11:30 గంటలకు భూభారతి పోర్టల్ పై అవగాహనా సదస్సుకు ముఖ్య అతిథులుగా కలెక్టర్, సబ్ కలెక్టర్,ఎంపీ, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు మండల ప్రజా ప్రతినిధులు అధికారులు రైతులు ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## అదనపు రెవిన్యూ కలెక్టర్ గా నారాయణ అమిత్ బాధ్యతలు స్వీకరణ



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 24: అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్ నెల రోజులపాటు సెలవులో వెళ్లడంతో రెవెన్యూ అదనపు కలెక్టర్ పూర్తి అదనపు బాధ్యతలను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ కు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు. అలాగే స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్ పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు.

## రెండు ద్విచక్ర వాహనాలు డి...

### ఒకరు మృతి ఒకరి పరిస్థితి విషమం



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24 జగిత్యాల జిల్లా : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పేంబట్ల కోనాపూర్ గ్రామ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకున్నాయి ఈ యాక్సిడెంట్ లో బాలపల్లి గ్రామానికి చెందిన ఒకరు మృతిచెందగా, గుల్లపేట గ్రామానికి చెందిన వారు సీరియస్ గా ఉండటంతో హాస్పిటల్ కూ తరలించడం జరిగింది పూర్తి వివరాలు తెలియాల్సిందిగా ఉంది



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి..

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి..

### జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం ను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించకుండా ఉండేలా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యాసంస్థల్లో నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాల్లో డ్రగ్స్, గంజాయి వినియోగం వల్లే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు.గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యదార్థ సంఘటన ఆధారంగా వారి భవిష్యత్తుపై ఎటువంటి ప్రభావం చూపడుతుందో వీడియోల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలు ద్వారా అలవాటు మానిపించాలన్నారు. చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదకద్రవ్యాలను అలవాటు పడిన పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్పోస్టుల ద్వారా నిరంతరనిగా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలన్నారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా అటవీశాఖ అధికారులు జిల్లాలో 50 శాతం పైగా అటవీ భూములు ఉన్నాయని,




అడవిని నమ్ముకుని ఉన్న ఆదివాసి గిరిజనులకు అభివృద్ధి చెందేలా ఇప్ప, కరక్కాయ, వెలగా, ఉసిరి మరియు చింత మొక్కలను విస్తృతంగా నాటేలా అవగాహన చేపట్టాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు మెడికల్ షాపుల్లో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచన విధానం, ఆలోచన శక్తి నశిస్తాయన్నారు. భావితరాలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు, రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో సికిల్ సెల్ ఎనీ మియా వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారికి రక్తం అవసరమవుతుందని, కాబట్టి పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్పి శరత్, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ కరంచంద్, ఎక్సైజ్ సీఐ జానయ్య, డ్రగ్ ఇన్స్పెక్టర్ సంపత్, కొత్తగూడెం ఆర్ టి ఓ వెంకటరమణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట యోధులు మాజీ సర్పంచ్

# పైళ్ల మల్లారెడ్డి ఘనంగా 19వ వర్ధంతి



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 24. వలిగొండ మండలం సుంకిశాల గ్రామంలో అమరజీవి సుంకిశాల మాజీ సర్పంచ్ పైళ్ల మల్లారెడ్డి 19వర్ధంతి కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ పైల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి,సిపిఎం శాఖ కార్యదర్శి ఈర్లపల్లి నరసింహ ల అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ పైల్ల మల్లారెడ్డి తన తండ్రి పైళ్ల పద్మా రెడ్డి ఇచ్చిన రాజకీయ వారసత్వంతో చిన్నతనంలో పట్టిన ఎర్రజెండాను తన చివరి శ్వాస వరకు నిలిపాడని గ్రామానికి సర్పంచ్ గా నీతి నిజాయితీతో పనిచేశారని, సుంకిశాల సాంఘిక సంక్షేమ సేవా సమితి పేరుతో ఎన్నారై మల్లారెడ్డి ఏర్పాటు చేసిన కళాశాల పాఠశాల భవనాలను పూర్తి చేయించడంలో కీలకంగా వ్యవహరించి గొప్ప వ్యక్తని అన్నారు భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన జీవితాంతం పేదలు, కూలీలు వ్యవసాయ కార్మికులు, వివిధ తరగతుల వృత్తిదారుల సమస్యలపై నిరంతరం పని చేశారని ఆయన స్ఫూర్తితో రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై పోరాడుతూ సుంకిశాల గ్రామ అభివృద్ధిలో సిపిఎం నాయకులు కార్యకర్తలు కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, పిఎన్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,కందడి సత్తిరెడ్డి వాకిటి వెంకటరెడ్డి, మండల సీనియర్ నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి, కళ్లెం సుదర్శన్ రెడ్డి,కొండే కిష్టయ్య,దుబ్బ లింగం,నాయకులు పైళ్ల చిన్న మోహన్ రెడ్డి, గుర్రం బాల్ రెడ్డి, చెరుకు జంగయ్య, పోలేపల్లి పెద్ద స్వామి,కొండే మల్లయ్య,మంగ నరసింహ, మంగ పాండు,మొగిలిపాక బొందయ్య, వడ్డెమాని వెంకటయ్య,కాటేపల్లి పాండు, వెంకటేశం,మంగ ఉప్పలయ్య,బోదాసు సోములు,లతో పాటు గ్రామంలోని మల్లారెడ్డి గారి అభిమానులు సిపిఎం పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు

## భారత ప్రజలు ఐక్యంగా

# నిలబడి ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టాలి

### బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి వర్కుడు పెళ్లి గ్రామం

తెలంగాణ పత్రిక న్యూస్ వలిగొండ మండలం ఏప్రిల్ 24. బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి వర్కుడుపెళ్లి గ్రామం . మీడియాతో మాట్లాడుతూ "ఇది యుద్ధం కాదు%ౌ% ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరూపమైన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసూర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి," అంటూ పిలుపునిచ్చారు. "పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది. భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, "ఉగ్రవాదులపై చర్యలకు



ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం," అని స్పష్టం చేశారు. "ఇప్పుడు సమయం ఒకటే... ఉగ్రాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణిలకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి" అని మీడియాతో అన్నారు.

# గొర్రెల మేకల దొంగలపై కేసు నమోదు

## ఒక కారు 20వేల నగదు స్వాధీనం

నల్లబెల్లి ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి ఎస్ఐ వి. గోవర్ధన్, తన సిబ్బంది తో పై అదికారుల మేరకు, గురువారం రోజున జాతీయ రహదారి నల్లబెల్లి క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసు వారిని చూసి భయంతో ఒక వ్యక్తి తాను నడుపుతున్న కారును పక్కకు ఆపి భయంతో పారిపోతుండగా పోలీసు వారు వెంబడించి పట్టుకుని మా అదుపులోకి తీసుకొని, పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి నేరస్తులు అయిన ఎ-1 కొత్తకొండ వికాస్ కుమార్ వికాస్ తండ్రి వెంకట్ కుమార్, వయస్సు:24 కులం:మేర వృత్తి:స్టూడెంట్ , గ్రామం బ్రూక్ బాండ్ కాలనీ, ఘట్కేసర్ హైదరాబాద్, ఎ-2 బమ్మ తిరుపతి తండ్రి రాజయ్య వయస్సు:24 సంవత్సరాలు, కులం: ముదిరాజ్ వృత్తి: సెంట్రింగ్ మేస్త్రి కొత్తవాడ వరంగల్ గ్రామం నిజాంపల్లి గ్రామం రేగొండ మండలం జయశంకర్ భూపాలపల్లి జిల్లా.పై ఇద్దరు కలిసి ఆత్మకూరు మండలం సీతారాంపురం గ్రామంలో రెండు మేకలు మేకలు నందిగామ గ్రామంలో రెండు మేకలు రెండు గొర్రెలను ఇద్దరం కలిసి దొంగిలించి వాటిని ఒక గుర్తు తెలియని మద్య వర్తికి అమ్ముకొన్నారని. అతను తెలుపగ అతని వద్ద నుండి 30 5336 రిజిస్ట్రేషన్ నెంబర్ కల్గి మారుతి సుజుకి కంపెనీకి




చెందిన షిఫ్ట్ కారు 20,000/- నగదు స్వాదీనం చేసుకున్నారు. ఎ-2 : బమ్మ తిరుపతి ప్రస్తుతం పరారీలో ఉన్నాడు . నిందితుడు ఎ-1 కొత్తకొండ వికాస్ కుమార్ నల్లబెల్లి ఎస్ఐ వి. గోవర్ధన్ అరెస్ట్ చేసి జుడీష్యల్ రిమాండ్ కు తరలించనైనది. ఇందులో నల్లబెల్లి ఎస్ఐ వి. గోవర్ధన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు .

## ఉగ్రవాద సంస్థలను ఏరివేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టాలి

### మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ గౌడ్ టేకుల సోమవారం గ్రామం



తెలంగాణ పత్రిక న్యూస్ వలిగొండ మండలం ఏప్రిల్ 24. మీడియాతో మాట్లాడుతూ.పహాల్గాం ఘటన అత్యంత బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.భారత పర్యటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి సుమారు 30 మంది వరకు చంపివేయడం ఉగ్రవాదుల దుశ్చర్య క్షమించరాన్ని నేరమని తెలిపారు. కాశ్మీర్‌లో ఉగ్రవాద సంస్థలను ఏరివేసేందుకు కేంద్రం కృషి చేయాలని సూచించారు. భారతదేశంలో మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఈ ఘటనను ఉగ్రవాదులు కుట్రలు పన్నా రని అనుమానం వ్యక్తం చేశారు. భారతదేశంలో అన్ని మతాలవారు కలిసిమెలిసి ఉండడం జీర్ణించు కోలేక దేశంలో మతకల్లోలం సృష్టించేందుకు కొందరు విదేశీయులు కుట్ర పన్నారని వారిని కేంద్ర ప్రభుత్వం విడిచిపెట్టకూడదని కోరారు. భారతదేశం లో ప్రతి పౌరుడు దేశానికి ఇలాంటి సమయంలో అండగా నిలబడతాడని తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలతో ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీయలేరని పేర్కొన్నారు. పర్యటకులను హత్య చేయడం భాధకరం దీనిని కేంద్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోకూడదని పన్నినా భారత్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేదని మతాల మధ్య చిచ్చు పెట్టలేరని హెచ్చరించారు. దేశం లోని ప్రతి పౌరుడు అండగా నిలబడి ఐకమత్యంతో ఉండి ఉగ్రవాదులను దేశం నుండి తరిమి కొట్టే వరకు వెనకడుగు వేయకూడదని పిలుపునిచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు...

# ఖబర్దార్ పాక్ ఉగ్రవాదులారా

### - సైనిక దుస్తుల్లో వచ్చి హత్యలు చేయడం పిరికిపందచర్య.- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామం.



తెలంగాణ పత్రిక న్యూస్ వలిగొండ మండలం ఏప్రిల్ 24.బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంగం గ్రామం.మీడియాతో మాట్లాడుతూ "ఇది యుద్ధం కాదు%ౌ% ఇది మతంపై, మానవత్వంపై, శాంతిపై విరూపమైన దాడి. అమాయక హిందూ పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపిన విధానం పైశాచికం. ఉగ్రవాదుల ఈ పాశవిక చర్య మానవ చరిత్రలో మచ్చలేని ముద్రగా నిలవనుంది," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "భారతదేశం శాంతి, సంస్కృతి, సహనానికి నిలయమైన దేశం. ఇలాంటి దాడులు మన విలువలకు సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజలంతా ఐక్యంగా నిలబడి ఈ అసూర శక్తుల్ని ఎదుర్కొనాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పౌరుడు ఈ ముప్పును సీరియస్‌గా తీసుకోవాలి," అంటూ పిలుపునిచ్చారు. "పుణ్యభూమిలో శాంతిని ఛిద్రం చేయాలనే కుట్రలు సాగుతున్నాయి. కానీ చీకటికి ఎప్పుడూ వెలుతురు గెలుస్తుంది. భారతీయుల ఐక్యతే చివరికి విజయం సాధించనుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో సుమారు 30 మంది వరకు మృతిచెందినట్లు, ఎంతోమంది తీవ్రంగా గాయపడినట్లు, ఇంకా కొంతమంది చావుబతుకుల మధ్య పోరాడుతున్నారనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో,"ఉగ్రవాదులపై చర్యలకు ఆర్మీ ఏవిధంగా ముందుకు వెళ్లినా మేమంతా ఆ పరాక్రమానికి అండగా నిలుస్తాం. మానవతా విలువలకు మద్దతుగా, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతాం," అని స్పష్టం చేశారు."ఇప్పుడు సమయం ఒకటే... ఉగ్రా వాదాన్ని తుడిచిపెట్టాలి. ప్రపంచం మొత్తం కలసి ఈ అసహ్య ఉగ్రవాద ధోరణిలకు చెక్ పెట్టాలి. అమాయకుల జీవితాల్ని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాదులకు మనం తగిన బుద్ధి చెప్పాలి" అని మీడియాతో అన్నారు.

# డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

## -ప్రిస్క్రిప్షన్ లేకుండా డ్రగ్స్ అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### డీఎస్పీ కె.శివరాం రెడ్డి

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 24: అక్రమంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్నా ముఠా అరెస్టు చేసిన నల్లగొండ పోలీసులు.డ్రగ్స్ ముఠా సభ్యుల నుండి 25,000 విలువగల 2400 స్పాస్మో టాబ్లెట్స్, ఒక బైక్, 22,000 నగదు, రెండు సెల్ ఫోన్లు, షాప్ లైసెన్స్ డాక్యుమెంట్స్ స్వాధీనం.మెడికల్ షాప్ నిర్వాహకులు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా డ్రగ్స్ అమ్మినట్లయితే షాప్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తప్పవు.నల్లగొండ జిల్లాను డ్రగ్స్,గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా ఎంతో మంది యువతకు డ్రగ్స్,గంజాయి తీసుకోవడం వలన జరిగే అనర్థాల పై వివరిస్తూ అవగాహన కల్పించడం,డ్రగ్స్ అలవాటు పడిన యువతకు రిహాబిలిటేషన్, వైద్యసహాయం కూడా అందించి వారిని తిరిగి మామూలు వ్యక్తుల్లాగా మార్చడం జరిగింది. చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తును దృష్టి లో ఉంచుకొని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ గంజాయి , డ్రగ్స్ పట్ల సమాచారం ఇవ్వడం చాలా కీలక పరిణామం. కొంతమంది యువత డ్రగ్స్ కి బానిసై, తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపించి నేరాలకు పాల్పడుతున్నారు.ఏప్రిల్ 23 వ తేదీన ఉదయం 11 గంటల సమయంలో మునుగోడు రోడ్ లో నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై సందీప్ రెడ్డి ,అతని సిబ్బంది మునుగోడు రోడ్డులో వాహన తనిఖీ నిర్వహిస్తుండగా, ఒక వ్యక్తి అనుమానాస్పదంగా బైక్ పై బ్యాగుతో ఉండగా, అతన్ని పట్టుబడి చేసి విచారించగా, ఎ -1 మమ్మద్ ఖాజా వసీముద్దీన్(38)అక్కచెల్మ గత కొంతకాలంగా స్పాస్మో టాబ్లెట్స్ సేవిస్తూ వాటికి బానిసై, ఈజీగా డబ్బులు సంపాదించాలని వసీం, అతని స్నేహితులైన ఏ-2 కాజా షోయబ్ , ఏ -3 అమేర్ గ్రామం అక్కచెల్మ( ఇద్దరు పరారీ లో ఉన్నారు) నల్గొండ చుట్టుపక్కల మెడికల్ షాపులలో ఇట్టి టాబ్లెట్స్ అమ్మట్లేదని, పోలీసువారికి ఇక్కడ నిఘా ఉంటుందని, ఆరు నెలల నుండి పిడుగురాళ్ల లోని ఛాయా మెడికల్ షాప్ నిర్వాహకుడైన ఏ -4 మణిదీప్ దగ్గరికి బైక్ పై వెళ్లి ఒక షీటును వంద రూపాయలకు కొని, అట్టి టాబ్లెట్స్



ను వినియోగిస్తూ,అవసరం ఉన్నవారికి 180 రూపాయలకు అమ్ముతూ డబ్బులు సంపాదిస్తూ ఉన్నారు. ఇదే క్రమంలో మమ్మద్ వసీముద్దీన్ 288 టాబ్లెట్స్ షీట్స్ తీసుకుని, అవసరం ఉన్నవారికి అమ్ముదామని వెళుతూ ఉండగా పట్టుబడడం జరిగింది. ఇతడిని తీసుకొని గురజాలలోనే మెడికల్ షాప్ నిర్వాహకుడైన మణి దీపిని పట్టుబడి చేసి, అతని వద్ద నుండి 15 షీట్స్, సెల్ ఫోన్, షాపు డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.అలాగే పట్టుబడిన వసీముద్దీన్,మణిదీప్ లను కోర్టుకు జ్యుడీషియల్ రిమాండ్ కి పంపిస్తూ, సీజ్ చేసిన టాబ్లెట్స్, బైక్, నగదు, సెల్ ఫోన్లను కోర్టుకు సమర్పించడం జరిగింది.మెడికల్ షాప్ నిర్వాహకులు, ఎట్టి పరిస్థితులలో కూడా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి టాబ్లెట్స్ అమ్మరాదని, ఒకవేళ అధిక డబ్బులు సంపాదించాలని లక్ష్యంతో అమ్మినట్లయితే తప్పకుండా జైలుకి వెళ్ళడం ,షాప్ లైసెన్స్ రద్దు చేయడం ఖాయమని హెచ్చరిస్తూ, డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో మెడికల్ షాప్ వాళ్ళందరూ కూడా భాగస్వామ్యం అవుతూ, వారి వంతు బాధ్యతగా ఎవరైనా యువత అనుమానాస్పదంగా ఇట్టి టాబ్లెట్స్ గురించి వచ్చినట్లయితే వెంటనే 100 కి గాని సమీప పోలీస్ స్టేషన్ గాని సమాచారం అందించాలని సూచించారు.ఇట్టి కేసులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో ఎస్సైలు శంకర్, సందీప్ రెడ్డి, కానిస్టేబుల్స్ రబ్బాని వెంకటనారాయణ, కిరణ్, షకీల్, శ్రీకాంత్, సైదుల్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

## కోలమద్ది పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనలో

## పాల్గొన్న కొండూరి రవీందర్ రావు తోట ఆగయ్య



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కోలమద్ది గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన పెద్దమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాఫ్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య హాజరయ్యారు అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి యొక్క ఆశీర్వాదాలు తీసుకున్నారు ముఖ్య అతిథిగా వచ్చిన వీరిని ముదిరాజ్ కుల బాంధవులు శాలువాతో సన్మానించారు అనంతరం రవీందర్ రావు తోట ఆగయ్య మాట్లాడుతూ పెద్దమ్మ అమ్మవారి దయతో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటతో పాటు అందరూ ఆయు ఆరోగ్యాలు బాగుండాలని కోరారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల అధ్యక్షులు చాత్రబోయిన లక్ష్మణ్. బిఆర్ఎస్ మండల ఆధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ కోలమద్ది మాజీ సర్పంచ్ ఏనుగు కేశవరావు బిఆర్ఎస్ నాయకులు లింగన్న గారి దయాకర్ రావు. కొమ్మిరిశెట్టి లక్ష్మణ్. చెవుల మల్లేశం తోపాటు ముదిరాజ్ కుల బాంధవులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్గా నియామకం



తెలంగాణ పత్రిక న్యూస్ వలిగొండ మండలం ఏప్రిల్ 24. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ. రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ గా నియమితులు అయిన.. వర్రే వెంకటేశ్వర్లు యాదవ్ గారిని వారి స్వగృహం లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వేల్పుల యాదమల్లయ్య యాదవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటేరి యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా యాదవ సంఘం నాయకులు ఎలాములా నర్సయ్య యాదవ్.

## శ్రీ రెబ్బ మల్లికార్జున్ రచించిన,చరితార్థుడు అనే పుస్తకం ఆవిష్కరణ..




తెలంగాణ పత్రిక న్యూస్ వలిగొండ ఏప్రిల్ 24 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని ఆత్మీయ భారతి సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో. కవి రచయిత పరిశోధకుడు రెబ్బ మల్లికార్జున్ గారి రచన చరితార్థుడు అనే పుస్తకావిష్కరణ ఘనంగా ఆవిష్కరణ చేసినారు, వచ్చిన వక్తలు రచయితలు కవులు మీడియా ద్వారా మాట్లాడుతూ, పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ కూరేళ్ల విఠలాచార్యులు జీవిత విశేషాలు పుస్తక ఆవిష్కరణ అంకితోత్సవం కార్యక్రమానికి వచ్చిన రచయితలు కవులు పరిశోధకులు ఇంతటి అద్భుతమైన పుస్తకాన్ని రచించిన రెబ్బ మల్లికార్జున్ ను అభినందించి చాలువతో సన్మానం చేసి కళాభివందనాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండలం నుండి కాక జిల్లా స్థాయి నుండి కవులు రచయితలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయోత్సవం చేసినారు.

## పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం:సిపిఎం



హుజురాబాద్ ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక)పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని సిపిఎం పార్టీ ఇల్లంతకుంట మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము ఈ సందర్భంగా మాట్లాడుతూ.జమ్ముకాశ్మీర్ లో అమాయక ప్రజలు పర్యటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరపడం హేయమైన చర్య అని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ మేరకు క్షతగాత్రులు శీఘ్రంగా కోలుకుకోవాలని సిపిఎం పార్టీ ఆకాంక్షించింది. అత్యంత హేయమైన, హింసాత్మకమైన ఈ దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించేలా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పించాలని. బాధిత కుటుంబాలకు 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చి న్యాయం చేయాలని అన్నారు. 'కాశ్మీర్‌లో అంతా బాగుంది..శాంతిభద్రతలను భేషుగ్గా పునరుద్ధరించాం' అంటూ ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేస్తున్న ప్రచారమంటూ పచ్చి బూటకమని ఈ ఉగ్రవాద దాడి తెలియజేస్తోందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సమయాన్ని వృధా చేయకుండా జమ్ముకాశ్మీర్ ప్రజల సమస్యలకు రాజకీయ పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## పహల్ గామ్ మృతులకు నివాళులు అర్పించిన అధికారులు

కామారెడ్డి ,ఏప్రిల్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కాశ్మీర్లో పహల్ గామ్ ఉగ్ర వాదుల కాల్పులలో మరణించిన మృతులకు కామారెడ్డి జిల్లా దోమకొండ మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది గురువారం నివాళులు అర్పించారు. గురువారం భోజన విరామ సమయంలో ఎంపిడివో ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలసి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఉగ్రవాదుల చర్య పాశవికమైనదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ప్రవీణ్ కుమార్, పర్యవేక్షకులు మనోహర్ , సీనియర్ అసిస్టెంట్ మాణిక్ రావు, పంచాయతీ కార్యదర్శి యాదగిరి సిబ్బంది పాల్గొన్నారు.



# భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,ఏప్రిల్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా గురువారం బిర్కూర్, నసురుల్లాబాద్ రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్%ఎ% చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. హక్కుల రికార్డుల్లో ఉన్న వ్యక్తి లైసెన్సు గల సర్వేయర్ తో భూమి సర్వే చేయించుకొని మ్యాప్ తయారు చేయించుకున్నట్లయితే మండల సర్వేయర్ సరి చూసిన తర్వాత తహసీల్దార్ పాసుపుస్తమలో సర్వే మ్యాప్ ను ఉంచడం జరుగుతుందన్నారు. ఏ మైన భూ సమస్య ఉంటే సదరు పార్టీలకు నోటీసులు జారీ చేయాలని ఎవిడెన్స్ రికార్డు చేయాలనీ స్పీకింగ్ ఆర్డర్స్ స్పష్టమైన రీమార్కులతో నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం మీ సేవలో దరఖాస్తు పెడితే భూ భారతి చట్ట ప్రకారం విచారణ చేపట్టి నిర్ణీత సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలపై విచారణ చేసి స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం లింగంపేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుచున్నదని తెలిపారు. అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు. బిర్కూర్ గ్రామస్తుడు రవి మాట్లాడుతూ, తమ గ్రామంలో సర్వే నెంబర్ 228 లోని సమస్యను పరిష్కరించాలని కోరారు. సాయిబాబా మాట్లాడుతూ, పట్టాలు ఉండి భూమి లేదని, భూ భారతి ద్వారా సమస్యలను



పరిష్కరించాలని కోరారు. రైతులకు చట్టాల గురించి ఈ ప్రభుత్వం తెలియజేయడం హర్షణీయం అని కిషోర్ తెలిపారు. నసురుల్లబాద్ గ్రామ రైతు నగేష్ మాట్లాడుతూ ప్రజల వద్దకు అధికారులు రావడం ప్రజాపాలన ప్రభుత్వమని అన్నారు. రైతుల సమస్యలు భూ భారతి తో పరిష్కరించాలని తెలిపారు. గంగారం మాట్లాడుతూ ధరణీ వలన పరిష్కారం.కానీ సమస్యలు భూ భారతి చట్టం తో పరిష్కరించాలని కోరారు. నసురుల్లాబాద్ మండల ప్రత్యేక అధికారి దయానంద్ మాట్లాడుతూ, రైతుకు భూమి యొక్క రికార్డు లు బాగుంటే రైతు ధైర్యంగా ఉంటాడని తెలిపారు. ధరణీ వలన ఎన్నో కేసులు పరిష్కారం కాకుండా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సదస్సులోఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## జీవించడం బతుకడం మధ్య స్పష్టమైన తేడా తెలిసినసూధమూర్తి

### లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,ఏప్రిల్ 24,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) బతకడం వేరు, జీవించడం వేరు.చాలా మంది బతికే స్తుం టారు ,కొందరే జీవిస్తుంటారు. ఈ వాన లో ఎక్కడికెళతారు ? మా ఇంట్లోనే వుండండి,అని ఆ నిరుపేద ఒడిషా కూలీ అన్న పుడు సుధా మూర్తి గారు ఆ గారు.ఆమె పేద పిల్లలకు ఉచి త బడి స్థాపించే పనిమీదఅక్క డికెళ్ళారు.ఆమె మన అతిథి. ఆమె టీ, కాఫీ తాగరట. పాలు ఇవ్వు!" అని ఆ కూలీ అంటే మన పాపకు ఆ ఒక్క గ్లాసు పాలే వున్నాయి. వాన పడు తోంది. ఆ పాలు ఆమెకిస్తే రాత్రంతాపాపఏడుస్తుంటుంది!అంది ఆమె.అయినా పరవా లేదు, సగం పాలకు సగం నీళ్ళుకలిపి,చక్కెరతోఇవ్వు"అన్నాడు ఆయన.ఒరియా తెలి సిన సుధామూర్తి కి అది వినప డింది%ొ% "ఈ రోజు బుధవారం, నేను ఉపవాసం. ఏమీ తీసుకో ను.అందిఆమె.అంద రూసోమ, గురు, శుక్ర, శని వారాలు ఉప వాసం చేస్తారు. మీరు బుధవా రం వుంటున్నారే అని అతనం టేఅవును, నేను గౌతం బుద్ధ డి కోసం వుంటాను.అన్నారు ఆమె.ఆ రాత్రే ఆమె నిర్ణయం తీసుకొన్నారుగుక్కెడు పాలు తాగలేని పసిపిల్లలు లక్షలమం ది నాదేశం లో వుండగా, నేను పాలు తాగడమావద్దుఅని ఆనాటి నుండి ఆమె పాలు తాగడం మానేసారు.టాటా వారి టెల్కో లో భారతదేసపు మొట్టమొదటి మహిళా ఇంజినీర్ గా ఆమె ప్రవేశించి నా, 2,21,501 మంది ఉద్యోగులతో ఏటా 2.48 బిలియన్ యూ.ఎస్ డాలర్ల ఆదాయం కలిగిన ఇన్ఫోసిస్ నడిపే ఫౌండేషన్ కు చెర్ పర్సన్ అయినా,సుధా మూర్తి సాధారణ కి మారుపేరులా వుంటారు.ఆమె దగ్గర వున్నది కేవలం 8 చీరలు మాత్రమే అంటే మనలో చాలా మంది ఆశ్చర్యపోతారు.చివరగా ఆమె చీర కొన్నది 1998 లోనే. ఒక మారు ప్రపంచ ప్రసిద్ధ లండన్ లో



హెత్రో ఎయిర్ పోర్ట్ అక్కడి ఇంగ్లీష్ ఆమె సాధార ణ దుస్తుల్లో వున్న సుధామూర్తి ని చూసి ఇది ధనవంతులు ప్రయాణించే బిజినెస్ నీలాంటి వారు అదిగో అక్కడ మామూ లు ప్రజలు వెళ్ళే ఎకానమీ వుం ది వెళు ళ్ళఅంటే, చిన్నగా నవ్వు తూ వెళ్ళిపోయింది సుధామూ ర్తి.కానీ అదే రోజు 24 దేశాల ప్రతినిధులు పాల్గొన్న ఒక యూ.ఎన్. ఓ సదస్సులో ప్రసిడెంట్ హొదాలో అనర్గ ళంగా ఇంగ్లీష్లోమాట్లాడుతుంటే అవాక్కయింది ఆ ఇంగ్లీష్ వని త.నిజంగా గొప్పవారికి తాము గొప్పవారనే విషయమే గుర్తుం డదు, అదే వారి గొప్పతనం, అంటాడు చైనా కు చెందిన 'లా తజు'అనేఒకఫిలా సఫర్. కేవలం 8 చీరలే కలిగిన సుధా మూర్తి తన ఇంట్లో మాత్రం 20,000పుస్తకాలుకలిగివున్నారు. తన ఆదాయాన్ని పేదల చదువుకు, అనాథలకు, ధార్మి క కార్యక్రమాలకు ఖర్చు చేస్తా రు ఆమె.ఖర్చు పెట్టడం వేరు, సరిగ్గా ఖర్చు పెట్టడం వేరు.

## భూ పోర్టల్ అవగాహన సదస్సులు పాల్గొన్న కలెక్టర్ ఎమ్మెల్యే





మల్యాల, తెలంగాణ పత్రిక ఏప్రిల్ 24:మండలంలోని ముత్యంపేట రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ తో కలిసి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం అవగాహన సదస్సులకు కలెక్టర్ హాజరై మాట్లాడారు. ధరణి పోర్టల్ లో పరిష్కారం కాని అనేక సమస్యలను భూ భారతి చట్టం పరిష్కరిస్తుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే సత్య మాట్లాడుతూ... భూ యాజమాన్య హక్కులు కాపాడేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూసమస్యల పరిష్కారానికే భూభారతి కొత్త చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం ప్రస్తుతం కొత్త చట్టం ద్వారా చిన్నచిన్న భూసమస్యలు తహసీల్దార్ స్థాయిలో పరిష్కారానికి అవకాశం లభించనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, ఎమ్మార్వో మునిందర్, ఆర్ఐ తిరుపతి, ఎంపీడివో స్వాతి, ఎంపీవో ప్రవీణ్, ఏవో చంద్ర దీపక్, సీనియర్ నాయకులు దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్, ముత్యం శంకర్, మ్యాక లక్ష్మణ్, వెల్మ లక్ష్మారెడ్డి, రామలింగారెడ్డి, శనిగారపు తిరుపతి, కటుకం వినయ్, నేరెళ్ల సతీష్ రెడ్డి, కొండబత్తిని అనిల్, బివి రమణ పటేల్, బాలే శ్రీనివాస్, నక్క అనిల్, కనకట్ల జలంధర్ ముద్దం శ్రీనివాస్, సంత ప్రకాష్ రెడ్డి, కోరేపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూనె గింజల సాగు ను ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 24 ఏప్రిల్ (తెలంగాణ పత్రిక) జిల్లాలో నూనె గింజల సాగును ప్రోత్సహించి సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం నూనె గింజల మిషన్ జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 –26 ఆర్థిక సంవత్సరంలో నూనె గింజలు అయినటువంటి వేరుశనగ, సన్ఫ్లవర్, నువ్వులు తదితర సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో నూనె గింజల సాగు విస్తీర్ణం పెంచి అధిక దిగుబడులు సాధించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చందేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నూనె గింజల సాగును పెంచడం ద్వారా రైతుల ఆదాయం కూడా పెరుగుతుందన్నారు.నూనె గింజల సాగును ఇతర పంటల సాగుతో మార్పిడి చేయటం ద్వారా భూమి సారవంతం చేయవచ్చు దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇతర పంటలతో పోలిస్తే నూనె గింజల సాగులో నీరు, ఎరువులు వాడటం తక్కువ మోతాదులో ఉంటుంద ని దీని ద్వారా రైతులు అధిక లాభాలు సాధించవచ్చు అన్నారు. నూనె గింజల సాగు వ్యయం తక్కువ ఉండటంతో పాటు, చీడ పీడల బెడద తక్కువగా ఉంటుందని కాబట్టి నూనె గింజల సాగు అన్నదాతలకు అన్ని విధాలుగా లాభదాయకమని, పంటల మార్పిడి కింద అందరూ ఈ పంటలు సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమాసం వేశంలో




వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్ బాబు, కెవికె శాస్త్రవేత్త నారాయణమ్మ,లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబలకు పరామర్శ



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఏప్రిల్ 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం దుర్గారాం గ్రామానికి చెందిన, జంక సంపత్, ఎల్లయ్య ఇద్దరు సోదరులు, వారి కుమార్తెలైన జంగ మౌనిక, జంగా నవ్యలత బుధవారం రోజు రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం, జరిగిన సంగతి విధితమే.బాధితుల బాధను కన్నీళ్లను చూసిన స్థానిక నాయకులు, రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క కు విషయం చెప్పడం జరిగిందని, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, వారి కోడలు ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుంజ కుసుమాంజలిసూర్య, గురువారం రోజు దుర్గారం గ్రామానికి విచ్చేసి, బాధిత కుటుంబాలను ఓదార్చి కన్నింటి పర్యంతమయ్యారు. ఎంతో భవిష్యత్తు ఉన్న అమ్మాయిలు రోడ్డు ప్రమాదంలో చనిపోవడం చాలా బాధాకరమని, వాటి కుటుంబ సభ్యుల్ని ఓదార్చి ప్రగడ సానుభూతిని తెలియజేసి ప్రభుత్వపరంగా బాధిత కుటుంబాలను ఆదుకుంటామని కుంజ కుసుమాంజలి అన్నారు. ఆమె వెంట మాజీ ఎంపీపీ బానోత్ విజయ రూప్సింగ్, మాజీ జడ్పిటిసి పులుసు పుష్పలత, టీపీసీసీ సభ్యులు చల్ల నారాయణరెడ్డి, మాజీ జెడ్పిటిసి కారోజు రమేష్, డిసిసి సభ్యులు వీరనేని వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, నోముల ప్రశాంతి యాదవ్, ఉపేంద్ర చారి, ముస్క్ వెంకన్న, గొందిరాజు పల్లె రమేష్, గ్రామ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడి చికిత్స కోసం ఖమ్మం వచ్చిన హెచ్ఆర్సిసిఐ మహబూబాద్ మహిళా చైర్మన్ ను పరామర్శించి జిల్లా కమిటి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 24): ఖమ్మం నగరంలి: మానవహక్కుల పరిరక్షణ సంస్థ హెచ్ఆర్సిసిఐ మహబూబాబాద్ మహిళా చైర్మన్ నాగలక్ష్మి కుమారునికి స్థానిక యువకుల మధ్య ఘర్షణ జరగడంతో ఆ ఆకతాయిలు మద్యం మత్తులో వారి బాబు పై విచక్షణ రహితంగా దాడి చేసి బీరు బాటిళ్లతో తీవ్రంగా గాయపరిచారు వారి కుమారుడి పరిస్థితి విషమంగా ఉండడంతో హుటాహుటిన ఖమ్మం లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు, విషయం తెలుసుకొన్న ఖమ్మం జిల్లా చైర్మన్ సంకా గణేష్ వారి కమిటి సభ్యులు ఆసుపత్రి వద్దకు చేరుకొని డాక్టర్ ను సంప్రదించి మాట్లాడి విషయం తెలుసుకొని తల్లి తండ్రులకు ధైర్యం నింపి పరామర్శించారు, హెచ్ఆర్సిసిఐ కుటుంబసభ్యులుగా ఉన్న మీకు మా జిల్లా కమిటి సభ్యులు అన్నివాదలగా అండదండలుగా ఉంటామని తెలిపారు. చైర్మన్ వెంట హెచ్ఆర్సిసిఐ రాష్ట్ర కార్యదర్శి మోతపోతుల బాబురావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతల రవి, రామకృష్ణ వరప్రసాద్, సెక్రటరీ షారుక్ ఇమ్రాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## కందుల రాజన్న పటేల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

కరీంనగర్ తెలంగాణ పత్రిక :కరీంనగర్ పట్టణంహౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ఐతా సంతోష్ ఇటీవల జరిగిన బస్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సంతోష్ కాళ్ళ వేళ్లను తొలగించడానికి సర్జరీ చేయాలని వైద్యులు నిర్ణయించిన నేపథ్యంలో ఆసుపత్రి ఖర్చుల కోసం కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని మానవత్వంతో అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్, ట్రస్ట్ చైర్మన్ కందుల సాగర్, వ్యవస్థాపక సభ్యుడు తోట సాగర్ పాల్గొని చెక్కును సంతోష్ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు కాలనీ నివాసులు రంగనాయకుల శ్రీనివాస్ , ఉష్కమల్ల సంజీవ్ ,బొంగోని రాజు, గాదర్ల మల్లేశం, మాధురి , కాలనీమహిళలు,కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



# మనిషికి ఆధార్ ఉన్నట్టే... భూమికి భూదార్ కార్డు..!

## -భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంలో అనేక మార్పులు.- భూభారతి చట్టం ద్వారా రెవిన్యూ వ్యవస్థ పూర్తి ప్రక్షాళన- ధరణి ద్వారా గ్రామాలలో పంచాయతీలు పెరిగాయి - - రాష్ట్ర రవాణా, బిసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక) మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్టుగానే భూమికి భూధార్ కార్డు ఉంటుందని రాష్ట్ర రవాణా, బిసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం నియోజకవర్గంలోని హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో నూతన ఆర్ఓఆర్ చట్టం - భూ భారతిపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మీ భూములకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వంలో రక్షణగా ఎలాంటి వివాదాలకు లేకుండా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని... రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో భూ భారతి పై అవగాహన సదస్సు నిర్వహిస్తుందని చెప్పారు.

భూమి అంటే అదొక గౌరవమని... గతంలో భూముల వివరాలు గ్రామాల వారిగా ఉండేవి హద్దులతో సహా చెప్పే పెద్దనుషులు ఉండేవారు.. అప్పట్లో మాటకు అంత విలువ ఉండేదని ఆయన తెలిపారు సాదా కాగితాల మీద రాసుకొని అదే పత్రంగా ఉండేది తరువాత రిజిస్ట్రేషన్ ల ద్వారా జరిగిందని భూముల విలువ పెరిగిన తర్వాత ఒక్కో భూమి ఇద్దరు రిజిస్ట్రేషన్ చేసుకోవడం అన్నదమ్ముల పంచాయితీ భూముల మధ్య వివాదం గా మారిందని ,ధరణి వచ్చిన తరువాత భూముల పంచాయితీ పెరిగింది భూ భారతి చట్టం ద్వారా భూమి ఎవరిదో సమగ్ర వివరాలతో భూ భారతి చట్టం తెచ్చాం.. భూమి అమ్ముకోవాలన్న కొనాలన్నా పూర్తిగా




వివరాలు ఉంటాయి. వారసత్వ భూముల్లో కూడా పంచాయతి ఉ ంది.న్యాయబద్ధంగా విచారణ జరిగిన తర్వాత భూమి సమస్యలు పరిష్కారం అవుతాయి. కోర్టుల వరకు పోవాల్సిన అవసరం లేదు.ఎమ్మార్వో ,ఆర్డీవో ,కలెక్టర్ ల ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందని రైతులకు అవగాహన కల్పించారు భూ భారతి ద్వారానే ప్రతి భూమికి సమస్య పరిష్కారం అవుతుంది ప్రభుత్వ భూములు ఎవరు కబ్జా చేసిన కలెక్టర్ దృష్టికి తీసుకురండి..ఎవరు కబ్జా రాజకీయాలకు అతీతంగా వాటిని కాపాడుతాం.. వాటిని అభివృద్ధి కొరకు వాడతాం. .ఎక్కడైనా పేదలకు భూములు దానం చేసి ఉండి... దానం చేసిన వారు మళ్ళీ గుంజుకున్న అన్నిటికీ రికార్డులు ఉంటాయి. భవిష్యత్ లో భూ పంచాయితీలు ఉండవు.. ప్రభుత్వం అనేక రకాలుగా ఆలోచన చేసి భూ భారతి తీసుకొచ్చిందని మీకు ఏ సమస్య ఉ న్న అప్లికేషన్ పెట్టుకోవాలని జూన్ 2 నుండి క్షేత్ర స్థాయిలో అమలు అవుతుందని మంత్రి తెలిపారుఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, తహసిల్దార్ రవీందర్ రెడ్డి ,జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి ,సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి రెవెన్యూ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకం

## -మొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,24 (తెలంగాణ పత్రిక):దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం విప్లవాత్మకమని మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న అన్నారు. గురువారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శ్రీమంతులు తినే సన్న బియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా బడుగు, బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని ప్రజలంతా ఈ సన్నబియాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఒక పక్క రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులుఎదుర్కొంటూ కూడా పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మీ అందరి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని కోరారు.

# సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం



కుకునూరుపల్లి, ఏప్రిల్ 24,(తెలంగాణ పత్రిక):సిఎం సహాయ నిధి పేదలకు వరమని ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యురాలు కోల సద్గుణ అన్నారు. గురువారం కుకునూరుపల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఆమె సిఎం సహాయనిది ద్వారా మంజూరు అయిన చెక్కులను పంపిణి చేశారు. కుకునూరుపల్లి గ్రామానికి చెందిన ముక్కని పోచవ్వ, గంగాధరి జగన్ లు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందే క్రమంలో చాలా డబ్బులు ఖర్చు కాగా ఆర్థికంగా చాలా ఇబ్బంది పడ్డారన్న విషయం తమ దృష్టికి రాగా సిఎం సహాయ నిధి ద్వారా సహాయం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. దీనికి సహకరించిన ముఖ్య మంత్రి, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు , ఎమ్మెల్సీ యాదవ రెడ్డిలకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజలు ఏ ఇబ్బందుల్లో ఉన్న పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆమె అన్నారు.

# వ్యవసాయ కార్మికుల సమగ్ర చట్టాన్ని అమలు చేయలి

## - జీవనాభృతి సంవత్సరానికి 12 వేల రూ అమలు చేయాలి
## - అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

కామారెడ్డి ,ఏప్రిల్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) దేశం బంధు వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టాన్ని అమలు చేయాలి సంవత్సరానికి 12,000 జీవనభృతి అందించాలి పెండింగ్లో ఉన్న ఉపాధి కార్మికుల డబ్బులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లాల సంయుక్త ఉపాధ్యక్షులు డి కిషోర్ డిమాండ్ చేశారు ఈ మేరకు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 60% మంది వ్యవసాయంపైన ఆధారపడి బ్రతుకుతున్నారు. ఇందులో85% మంది చిన్న సన్నకారు రైతులు. మొత్తం రైతుల్లో50%కి పైగా వ్యవసాయ కూలీలు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో55% పైగా వ్యవసాయ కూలీలు ఉన్నారు. వీరికి ఏడాది పొడవునా పని దొరకడం లేదు. పని దొరికిన కూలితో కుటుంబం నడవక. పొట్ట చేత పట్టుకొని పట్టణాలకు వలస వెళ్లి. అక్కడ మున్సిపాలిటీ కార్మికులుగా డ్రైనేజీల్లో పనిచేస్తున్న పరిస్థితి వ్యవసాయ కార్మికులకు నెలకొంది అని ఆయన అన్నారు. గ్రామాల్లో ఉపాధి పనికి వెళ్తే సరైన కూలీ చెల్లించకపోగా. కూలి డబ్బులు సకాలంలో రావడం లేదు అని ఆయన అన్నారు రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల్లో భాగంగా వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12 వేలు జీవనాభృతి ఇస్తానని హామీని తుంగలోతొక్కి. వ్యవసాయ కార్మికులను మోసం చేసే ప్రయత్నం చేస్తుంది అంబానీ అదానీ లాంటి బడా పారిశ్రామిక వేత్తలకు వేలకోట్ల రుణాలు మాఫీ చేస్తున్నాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. కానీ వ్యవసాయ కూలీలను పట్టించుకున్న నాధుడే లేడు అని ఆయన అన్నారు. సమగ్ర కార్మిక చట్టాన్ని రూపొందించి. 3 ఎకరాల లోపు భూమి కలిగిన వారిని వ్యవసాయ కార్మికులుగా గుర్తించాలని.గీత, చేనేత, బీడీ కార్మికులకు ఇస్తున్న నెల పెన్షన్ రూ "2000/- ప్రకారంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం కూలీలకు నెలకు రూ "2000/- ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 3 నెలలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల డబ్బులను వెంటనే విడుదల చేయాలని ఆయన అన్నారు లేనిపక్షంలో తాసిల్దార్ మండల పరిషత్ కార్యాలయం. కలెక్టర్ ఆఫీస్ ఉపాధి కార్మికులతో ముట్టడిస్తామని. ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రకాష్, కిషోర్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు జి సురేష్ పాల్గొన్నారు

# ఇంటర్లో ఫెయిల్ అయినా విద్యార్థిని ఆత్మహత్య



కామారెడ్డి ,ఏప్రిల్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఇంటర్ ఫస్టియర్లో ఫెయిల్ అయ్యానని మనస్థాపన గురై రెడ్డి పూజ అనే విద్యార్థిని నిప్పంటించు కుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండల కేంద్రంలో బుధవారం తెల్లవారుజాము న చోటుచేసుకుంది తల్లిదండ్రులు ఇంట్లో లేకపోవడంతో నాన్నమ్మతో పాటు పూజ ఉంటుంది పూజ కామారెడ్డి లోని ఆర్యభట్ట జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదివింది మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో పూజ ఫెయిల్ అయింది అదే రోజు నానమ్మ ఇంటిలో లేకపోవడంతో దగ్గర ఉన్న పెద్దమ్మ దగ్గరికి వెళ్లి తాను ఫీలయ్యానని తీవ్ర మానసిక వేదనను వ్యక్తం చేయగా పర్వాలేదు అమ్మాయి మళ్లీ పరీక్ష రాస్తే నువ్వు పాస్ అవుతావు ధైర్యంగా ఉండు అని వాళ్ళ పెద్దమ్మ నచ్చచెప్పిగా రాత్రి అక్కడే పూజ నిద్రపోయింది బుధవారం ఉదయం నిద్ర లేచిన పూజ తాను ఇంటికి వెళ్లి ఇల్లు ఊడ్చి మళ్లీ వస్తానని చెప్పి ఎంతకీ రాకపోవడంతో పూజ పెద్దమ్మ ఆ ఇంటికి వెళ్లి చూడగా పూజ ఆత్మహత్య చేసుకుని కనిపించడంతో ఆమె బోరున విలపించింది పూజ డిప్పండించుకోవడంతో పక్కనే ఉన్న ఆమె పుస్తకాలు సైతం పూర్తిగా దగ్ధమయ్యాయి నాన్న చనిపోగా తల్లి వదిలేసి వెళ్లడంతో పూజ తన నానమ్మ వద్ద ఉంటుంది మనమరాలు తనను ఒంటరిని చేసి వెళ్లిపోయిందని పూజ నానమ్మ తీవ్రంగా రోదించడంతో అక్కడ ఉన్నవారు కళ్ళల్లో నీళ్లు కి వచ్చాయి భిక్కనూర్ ఎస్సై ఆంజనేయులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# పహాల్గామ్ ఉగ్రదాడిపై తీవ్రంగా ఖండించిన యువజన కాంగ్రెస్



కొడిమ్యాల ఏప్రిల్ 24.తెలంగాణ పత్రిక. .జమ్ము కాశ్మీర్ లోని పహాల్గామ్ ప్రాంతంలో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర ఆవేదన కలిగిస్తుందని ఈ దాడిలో 26 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన ఇంకా కొద్దిమంది హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఈ విషాదకర ఘటనపై యువజన కాంగ్రెస్ తీవ్రంగా స్పందించిందని పేర్కొన్నారు.కొడిమ్యాల మండల యువజన కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ లింగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ, ఈ దాడి మానవత్వాన్ని మంట కలిపిందని కుటుంబ సమేతంగా విహార యాత్రకు వెళ్లిన పర్యటకులపై జరిగిన ఈ కిరాతక చర్య మానవత విలువలపై దాడిగా చూడాలని అని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వ నిఘా వ్యవస్త వైఫల్యానికి జీవంత సాక్ష్యం అని కేంద్ర ప్రభుత్వం భద్రత విభాగాన్ని సమిక్షించి, మరింత బలోపేతం చేయాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబ సభ్యులకు తక్షణమే న్యాయం చేయాలని. తగినంత వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేశీయ ప్రకటించి, మృతుల కుటుంబంలో ఒక్కరికి ఉ ద్యోగం ఇచ్చి వారిని ఆదుకోవాలని.ప్రజల భద్రతపై ప్రభుత్వం నమ్మకాన్ని పునరుద్ధరించాలని సూచించారు. కొడిమ్యాల మండల యువజన కాంగ్రెస్ తరుపున,బాధితులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు.

# పాల్వంచలో మద్యం షాపుల యజమానులు. సిండికేటుగా ఏర్పడి, పెద ప్రజల రక్తం పిలుస్తున్న మద్యం షాపు యాజమానులు

## - గుటుకేడు మంచి నీళ్ళు దొరకని పచ్చి పల్లెటురూ బెల్టు షాపుల్లో యదేచ్చగా మద్యం అమ్మకం.- యువతరం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీర్ సురేష్ నాయక్

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా. అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రమాదేవి మేడం కి,పాల్వంచ డిఎస్పి కి వినతి పత్రం ఇచ్చిన జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్. అన్ని రకాల బ్రాండ్ల మద్యాన్ని వైన్ షాపుల్లో లేకుండా సిండికేట్ దళారులు చేస్తున్నారన్నారు. ఈ రోజు యువతరం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీర్ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రమాదేవి కి,పాల్వంచ పట్టణ డిఎస్పి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లాలో మరి ముఖ్యంగా పాల్వంచలో కొందరు వైన్ షాపులు యాజమానులు అందరూ కలిసి సిండికేట్ గా ఏర్పడి మద్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కాకుండా ఒక్కొక్క బ్రాండ్లపై 50-100 రూపాయల వరకు అధిక ధరలకు అమ్ముతున్నారనీ కొన్ని బ్రాండ్ల మద్యాన్ని వైన్ షాప్ లోనే లేకుండా చేస్తున్నారని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యాన్ని విక్రయించాలని.తక్షణమే సిండికేటును ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని గత నెల తేదీ:08-04-2025 నాడు అబ్కారీ శాఖ ఎస్సై.కి వినతి పత్రం ఇచ్చిన ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని కాబట్టి తమరు ఇట్టి విషయంపై వెంటనే చర్యలు తీసుకునేలా చూడాలని అధికారులకు విన్నపించారు లేనియెడల భవిష్యత్తులో యువతరం పార్టీ ఆధ్వర్యంలో ఎక్స్చేంజ్ ఆఫీసును ముట్టడించి నిరసన




కార్యక్రమం చేపడతామని అందుకు గాను ముందస్తుగా డిఎస్పి కి తెలియజేస్తున్నామని వారన్నారు, ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువతం పార్టీ నాయకులు రమేష్,సాయి, రాణిక్ పాల్గొన్నారు

# చెక్ బౌన్స్ కేసులను రాజీ పద్ధతుల్లో పరిష్కరించుకోవాలి:

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి



నిర్మల్ జిల్లా - ప్రతినిధి (సాయన్న )ఏప్రిల్ 24- తెలంగాణ పత్రికగురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బ్యాంకు అధికారులతో చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని బ్యాంకులు, చిట్ ఫండ్స్ లలో నమోదై, పెండింగ్ లో ఉన్న చెక్ బౌన్స్ కేసులను పరస్పర రాజీ మార్గాన పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 24 ( తెలంగాణ పత్రిక) ఉర్దూఘర్ లో ఈరోజు ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో కోర్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఉ మర్ యాజ్దని అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. పహాల్గమ్ ఉగ్రదాడిపై ఆల్ ఇండియా ముస్లిం లా బోర్డు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఇలాంటి విషాద సమయంలో వక్ఫ్ బిల్లుపై దేశవ్యాప్తంగా చేస్తున్న నిరసనలను కొద్దిరోజులు ఆపాలని ముస్లిం సమాజానికి తెలియజేశారు పరిస్థితిని బట్టి ఆలిండియా ముస్లిం లా బోర్డు తేదీని ప్రకటిస్తుందని తెలిపారు. ఈ సమావేశం కార్యక్రమంలో జేఏసీ కోర్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఉమర్ యజ్దని, రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి, జేఏసీ కో కన్వీనర్లు సయ్యద్ అన్వర్ అలీ, ఏడబ్ల్యూఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, మహమ్మద్ అయుబ్, మహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్,అబ్దుల్ రబ్, ఆబిద్ హుస్సేన్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు కరీం పాషా, మహమ్మద్ జావేద్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం ఆకస్మికంగా తనిఖీ

## - నకిలీ డాక్టర్ల బాగోతం గుట్టురట్టు - ఫోర్జరీల సంతకాలతో మరో డాక్టర్ బాగోతం- పేద ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం




సూర్యాపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 24 (తెలంగాణ పత్రిక): సూర్యాపేట జిల్లాలో యదేచ్ఛగా ఎలాంటి పర్మిషన్లు లేకుండా ధనార్జనే ధ్యేయంగా 100 శాతం గ్యారెంటీ వైద్యం అంటూ నకిలీ డాక్టర్లు వైద్యం చేస్తుంటే జిల్లా స్థాయి అధికారి ప్రతి మండలంలో మండల వైద్యాధికారి చేత విచారణ జరిపించి నకిలీ వైద్యులను నియంత్రించేలా చర్యలు తీసుకోవచ్చు. కానీ సూర్యపేట జిల్లాలో నకిలీ వైద్యులు పక్కన పెట్టు ప్రథమ చికిత్సల పేరుతో నర్సింగ్ హోమ్ లో పెట్టి స్వయంగా ఆర్ఎంపీలు , పీఎంపీలు సెలన్ బాటిల్స్ పెట్టి మరియు వైద్యం చేస్తుంటే చర్యలు తీసుకున్న దాఖలాలే లేవు వారి వైద్యానికి నిండు ప్రాణాలు బలైపోయిన వారిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో మళ్లీ ఎలాంటి క్లినిక్లు పెట్టకుండా చూసిన చరిత్ర సూర్యపేట జిల్లాలోనే లేదు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేయడంతో అర్హత లేకుండానే 15 ఏళ్లుగా రేడియాలజిస్టుగా చలామణి అవుతున్న వారికి సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయకుండానే స్కానింగ్ సెంటర్ల పర్మిషన్లను స్వయంగా డీఎంహెచ్ ఓ రెన్యువల్ చేయడం చర్చనీయాంశమైంది ఫోర్జరీల సంతకాలతో మరో డాక్టర్ బాగోతం కూడా బయటపడ్డట్టు సమాచారం. ఈ విధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రాలలో అధిక సంఖ్యలో నకిలీ డాక్టర్లు వైద్యం చేస్తూ పేషంట్ల ప్రాణాలతో చెలగాటం ఆడటంతో పాటు వారిని ఉన్న కాడికి దోచుకోవడం పరిపాటిగా మారింది. మేనేజ్మెంట్ వ్యవస్థ పేరుతో డాక్టర్లను పిలిపించి క్లినిక్ లో పెట్టి అట్టి డాక్టర్లు ఉన్నా లేకున్నా స్వయంగా మేనేజ్మెంట్ వారే వైద్యం అందిస్తూ కనీసం బీఎస్సీ నర్సింగ్, జిఎన్ఎమ్ , ఏఎన్ఎం లాంటి కోర్సులను కూడా పూర్తి చేయని వారిని హాస్పటల్లో నియమించుకొని డాక్టర్ కంటే ముందే వీరే వైద్యం అందించి వైద్యం చేస్తున్న ఘటనలు చాలా జరుగుతున్నాయి. ఇప్పటికైనా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సూర్యాపేట జిల్లాలోని అన్ని మండలాలలో సమగ్ర విచారణ జరిపి నకిలీ డాక్టర్లను నిర్మూలించి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా కృషి చేయాలని ప్రజల కోరుతున్నారు.

# కామారెడ్డి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించిన అంగన్వాడీ టీచర్లు

కామారెడ్డి ,ఏప్రిల్ 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అందరికీ మే నెల అంతా ఒకేసారి సెలవు ఇవ్వాలని కోరుతూ అంగన్వాడి కార్యకర్తలు కామారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సురేష్ అన్న పాల్గొని మాట్లాడుతూ మన పక్కనే ఉన్న కర్ణాటక ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ హెల్పర్లకు ఎండలు ఉష్ణోగ్రత ఎక్కువ పెరగడం వలన ఒక నెల సెలవు ప్రకటించింది. మన తెలంగాణ ప్రభుత్వం కూడా అంగన్వాడీ టీచర్ హెల్పర్ లందరికీ మే నెల అంతా అందరికీ సెలవు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ. ఎండలు పెరగడం వలన. గర్భిణీ స్త్రీలు బాలింతలు. చిన్నపిల్లలు. ఎండలు తట్టుకోలేక సెంటర్స్ లో కూడా హాజరు శాతం తగ్గిపోతుందని. చాలా ఈ కార్యక్రమంలో. జిల్లా గౌరవ అధ్యక్షులు. సురేష్ అన్న. జిల్లా అధ్యక్షురాలు. వి. కల్పన. జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎస్. బాబాయ్. అక్క. జిల్లా ఉపాధ్యక్షులు. బి. లక్ష్మి. ఆర్. అనసూయ. యాదమ్మ. సాయ కార్యదర్శులు. నందా. సిద్ధ లక్ష్మి. సురేఖ రాణి. యాదమ్మ. దేవకర్ణ. సునీత. కవిత. సెక్టార్ లీడర్స్. రాజశ్రీ. సుజాత. శ్వేత. అశ్విని. వెంకటలక్ష్మి. సుజాత. కామారెడ్డి జిల్లాలోని. ఐదు ప్రాజెక్ట్ పరిధిలోని. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ 300 టీచర్స్ పాల్గొన్నారు.

